స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక కొత్త తయారీ

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA- Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment - హైదరాబాదు - బుధవారం - 10-10-1984 - సంపుటం 71 - సంచిక 187 - పుటలు 8 - వెల 70 పైసలు ★ HYDERABAD EDITION

For superb silverware crafted with traditional care, Rely on Bapalal. A guaranteed name for over 70 years
బాపాలాల్ & కం.

స్వర్ణదేవాలయంనుంచి పూర్తిగా సైన్యం ఉపసంహరణ

అమృత్‌సర్, అక్టోబరు 9: స్వర్ణదేవాలయ భవనాలన్నిటి నుండి నేడు సైన్యం ఉపసంహరించబడింది. నిన్న ఇక్కడ సిక్కు మతాధికారులకు, ఉన్నత స్థాయి ప్రభుత్వ బృందానికిమధ్య జరిగిన ఒప్పందం మేరకు శిరోమణిగురుద్వారా ప్రబంధక కమిటీకి స్వర్ణ దేవాలయ సముదాయంలోని మిగిలా మూడు భవనాల అప్పగింత పాక్షికంగా జరిగినప్పటికీ సైన్యం పూర్తిగా ఉపసంహరింపబడింది.

సైనికుల చివరిదళం పాయింట్ 4 గంటలకు స్వర్ణదేవాలయ సముదాయం నుండి నిష్క్రమించడం ప్రారంభించింది. 15 నిమిషాలలో వారి వాహనాలన్నీ బైటికి వెళ్ళిపోయాయి.

స్వర్ణదేవాలయానికి, శేఖాసింగ్ సముదాయ హాలు, గురునానక్ నివాస్, గురు రాందాస్ సరాయీలకు మధ్య ఉన్న రోడ్డుకిరువైపుల పెద్ద సంఖ్యలో జనం గుమికూడారు. వారు బైటికి వస్తున్నసైన్యాన్ని చూసి సంతోషంతో చేతులు ఊపారు.

ఆకాలీ కార్యకర్తలు, భక్తులు, సైన్యం నిష్క్రమించిన వెంటనే ఆనందంతో స్వర్ణదేవాలయ భవనాలలో ప్రవేశించారు.

గవర్నరు పీఏఐర్ సలహాదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం, నిన్న ఈ భవనాల అప్పగింతనని ప్రారంభమైందనీ తెల్పుతూ, దేవ్పూటీ కమీషనరు శ్రీ రమేష్ ఇందర్ సింగ్ ఒక ప్రకటన చేశారు.

గురు రాందాస్ సరాయీలో 90 లాకర్లు ఉన్న రెండు రీతులపాటు ఉన్నాయనీ, వాటిలో సరాయీలో నివసిస్తున్న వారికి చెందిన విలువైన వస్తువులు ఉన్నట్టు చెప్పబడుతున్నదని ఆయన చెప్పారు.

ఎస్. జి. పి. సి. అధికారుల వద్ద ఈ లాకర్ల అంశాలు లేకపోవడం వల్ల వాటిని లోపలికి స్వాధీన పరచుకుని భద్రత కోసం గ్రౌండ్‌కి తరలించారు.

ఎస్. జి. పి. సి. ప్రతినిధులు, లాకర్లలో వస్తువులు పెట్టుకున్న వ్యక్తుల పేర్లతో ఈ లాకర్లను తెరుస్తారు. లాకర్లను తెరిచే రోజున, ఆ సమయానికి సంబంధిత వ్యక్తులు హాజరు కావడానికి వీలుగా ముందుగా నోటీసు ఎంపబడుతుంది. లాకర్లలో అభ్యంతరకరమైన వస్తువేదైనా దొరికితే ఆ వస్తువు యజమానులపై చట్టప్రకారం తగు చర్య తీసుకొనబడుతుందని శ్రీ రమేష్ ఇందర్ సింగ్ తెల్పారు.

ఖాసింగు సముందరి హాల్లో ఎస్. జి. పి. సి. ప్రతినిధుల సమక్షంలో తెరవబడిన మరికొన్ని బీరువాలలో రూ. 1040 లు మేరకు పాకిస్తానీ కరెన్సీ నోట్లు, కొన్ని పాకిస్తానీ నాణాలు దొరికాయని 57 ఎం. ఎం. రైఫిల్‌లో వాడే 69 గ్రాముల 4.98 గ్రాముల బరువుకల సందీ తీసుకురావడం జరిగిందనీ, ఆడిట్ నివేదికలలో కూడా వీటి ప్రస్తావన ఉన్నదనీ అయన చెప్పారు.

అయితే పట్టుకున్నదీ, విదేశీకరెన్సీ నిబంధనల ఉల్లంఘనం అల్లుకుపోయిన నేరం క్రింద కేసు నమోదుచేయబడినట్లు అయన తెల్పారు.

ఎస్. జి. పి. సి కార్యదర్శి శ్రీభాన్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ లాకర్లలోని పాకిస్తానీ కరెన్సీ నోట్లు తూటాలకు తమ వస్తుకాలలో లెక్కలు ఉన్నాయని చెప్పారు.

బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ఈ పాకిస్తానీ కరెన్సీనోట్లు వచ్చాయనీ, ఈ తూటాలను జెకోస్లేవాకియా, ఇంగ్లాండులో తయారుచేసారనీ, ఇవి ఇప్పటికీ వాడుకలో ఉన్నాయనీ అయన చెప్పారు.

ఇదిలా ఉండగా, ఇప్పటికీ ఈ తూటాలు లాకర్లలో కనిపించడం ఆశ్చర్యకరమని, ఆడిట్ నివేదికలలో కూడా వీటి ప్రస్తావన ఉన్నదనీ అయన తెల్పారు.

ప్రేలిపోయిన తూటాలు లాకర్లలో ఎలా వచ్చాయని ప్రశ్నించగా, సైనికులు జరిపిన కాల్పుల వల్ల వేడివల్ల కొన్ని తూటాలు ప్రేలిపోయి ఉండవచ్చునని జవాబిచ్చారు.

ఎస్. జి. పి. సి. అధికారులు శేఖాసింగు సముందరి హాలు పోర్టికోలో కూర్చున్నారు. భవనం అప్పగింత శాంతిగా జరిగినందుకు వారు సంతోషంగా ఉన్నట్టు కనిపించింది. భవనాలు బాగా దెబ్బతిన్నాయనీ, వాటిని బాగు చేయడానికి ఎన్నో నెలలు పడుతుందనీ వారు చెప్పారు.

గురునానక్ నివాస్, గురు రాందాస్ సరాయ్ ఎస్. జి. పి. సి. కార్యాలయం ఉన్న శేఖాసింగ్ సముందరి హాల్‌ల మరమ్మతు పనిని గురించి పర్యవేక్షించడానికి ఎస్. జి. పి. సి. సభ్యుల సమావేశం అక్టోబరు 15 న ఇక్కడ జరుగుతుందని శ్రీ భాన్ సింగ్ విలేకరులకు తెల్పారు.

ఈ భవనాల పునాదులు గట్టిగా ఉన్నాయా, లేదా, వాటిని మరమ్మత్తు చేయడంవల్ల ప్రయోజనం ఉంటుందా అనే విషయాలపై నివుణుల అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతుందని అయన చెప్పారు.

సమావేశాన తరం ఎస్. జి. పి. సి. అధీనులను లాంఛనంగా మార్చడం జరుగుతుందని కూడా అయన తెల్పారు. సైన్యం ఉపసంహరణానంతర పరిస్థితిని కూడా సమావేశం చర్చిస్తుంది.

ఒకేకుటుంబంలో 7 గురు ఏటిపాలు

బెంగుళూరు, అక్టోబరు 9: కర్నాటక వెళ్ళబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి శ్రీ టి. వెంకట స్వామి కుటుంబానికి చెందిన ఏడుగురు కన్నడ లోకి ఆంధ్ర ప్రదేశ్‌లోని బాలం గ్రామం సమీపంలో ఒక వాగులో కొట్టుకు పోయినట్లు ఇక్కడికి వార్తలు అందాయి.

శ్రీ వెంకటస్వామి కుటుంబంలోని కొందరు గురువు కారులో వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. కారు పొర్లి పారుతున్న వాగును దాటుతూ ఉండగా కారుతో పాటు ఈ ఏడుగురు కొట్టుకు పోయారు.

వీరు వెంకటస్వామి సోదరుడు శ్రీ కుమారుడు శ్రీ టి. జె. రమేష్ పెళ్ళి విషయం సంబంధం కాయం చేసుకోవడానికి బెంగుళూరునుండి ఒక గ్రామానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. శ్రీ రమేష్, మరో వ్యక్తి ఈ ప్రమాదం నుండి తప్పించుకున్నారు.

మరణించిన వారు శ్రీ వెంకటస్వామి సోదరుడు శ్రీ టి. జయరాం (59), వదిన శ్రీమతి జయమ్మజయరాం (46), వారి ఇద్దరు కుమార్తెలు శ్రీమతి టి. జయసుధ (30), శ్రీమతి టి. ఇందిర (26), మనమలు ప్రదీప్ (9), టి. నందిని (8), శ్రీ వెంకటస్వామి మరో సోదరుడు శ్రీ పద్మనాభ శవం దొరకలేదు.

శవాలను అంత్యక్రియల నిమిత్తం బెంగుళూరు తీసుకుని వస్తున్నారు.

ఎన్టీఆర్ సంతాపం

ఈ విషాద సంఘటనవల్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఈ కుటుంబానికి కావలసిన సహాయం అందజేసి ఆందించాలని అయన జిల్లా అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబానికి పానిపూతి సంతాపాలను తెలియజేశారు.

ఉద్యోగులకు హాని చేయను: ఎన్.టి.ఆర్.

హైదరాబాదు, అక్టోబరు 9: ప్రభుత్వోద్యోగులకు ఎలాంటి హాని కలుగబోదని, ఉద్యోగ పరంబంధమైన విషయాలలో విర్ణయాలు చేసేటప్పుడు వారిని సంప్రతిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హామీ ఇచ్చారు.

ఉద్యోగుల, కార్మికుల కార్యదర్శుల సంఘ నాయకులు శ్రీయుతులు వి. పూర్ణచంద్రరావు, కాశీవిశ్వనాథరావు, పోమినాథం ప్రేమదాసు ముఖ్యమంత్రిని మంగళవారం ఉదయం అయన నివాసంవద్ద కలుసుకుని, వారుగల విషయాలు కొన్నవత్తెం చెల్లించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. బకాయిలు గత జనవరి 1నుండి లెక్కగట్టి ఇవ్వాలని కోరారు.

కేంద్ర సిబ్బందికి మంజూరు చేసినట్టే రాష్ట్రప్రభుత్వ సిబ్బందికికూడా బోనసు మంజూరు చేయాలని ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది. యు.సి. గుప్తా, నీహారు, శేఖ ఈ విధంగా అప్పుడే మంజూరు చేశారని తెలిపారు. ఎన్.జి.వో.ల వేతన స్కేళ్ళు తిరిగి వర్గీకరించాలని, వేతన సంఘం నియమించాలని కోరారు.

వారి కోర్కెలు పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

నగరంలో 3 చోట్ల రాత్రి కర్ఫ్యూ తొలగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 9:

హైదరాబాదు నగరంలో పరిస్థితి మెరుగుపడినందున బాంద్రాయణగుట్ట, తప్పాచబుత్రా, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ల పరిధి మంగళవారం నుండి రాత్రిపూట కర్ఫ్యూను గూడా ఎత్తివేశారు.

అయితే హైదరాబాదు దక్షిణ మండలంలోని 12 పోలీస్ స్టేషను పరిధులు, హుస్సేనీ ఆలం, కామాటిపూరా, మీర్‌చౌక్ పోలీసుండ, రెయిన్‌బజార్, చత్రినాకా, దబీర్‌పురా, పంపేరిగంజ్, మొగల్‌పురా, భవానీనగర్ మాదన్నపేట పరిధిలో మాత్రం తిరిగి ఉత్తర్వులు జారీ అయ్యేంతవరకు రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

నవంబరు 15 నుంచి రెవెన్యూ మండలాలు?

కర్నూలు, అక్టోబరు 9

రాష్ట్రంలో రెవెన్యూమండలాలు నవంబరు 10 నాటికి ఏర్పాటు కావచ్చునని రెవెన్యూమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితిని అంచనా వేయడానికి ఇక్కడకు వచ్చిన మంత్రి విలేకరులతో మాట్లాడుతూ, మండలాల వ్యవస్థపై అక్టోబరు 15 వరకు అభ్యంతరాలను సలహాలను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు.

కర్నూలుజిల్లాలో దుర్భిక్ష సహాయ కార్యక్రమాలకుగాను కోటి రూపాయల విడుదల చేయడం జరుగుతుందని అయన చెప్పారు.

కలైడోస్కోప్

నా మనసు వేరు-చేతలు వేరు!

నా ఒక్కడిలోనే ఇంత తేడా వున్నప్పుడు, ఇంత మందితో నమైక్యత ఎట్లా సాధ్యం?

వ్యవసాయ కూలీలకు 'ఇది' వరమా? శాపమా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 9:

[0సంవత్సరాలుగాటిన వ్యవసాయ కార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న పింఛను పథకం అకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ ఇది వారి పాలిట శాపగ్రస్తంగాకూడా పరిణమించే అవకాశాలు ఉన్నాయి.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలతో సహా అన్నివర్గాలకు చెందిన వారికి వర్తించే విధంగా అమలులో ఉన్న వృద్ధాప్యపు పింఛను పథకంవల్ల కుటుంబంలో భార్యభర్తలిద్దరికి పింఛను వచ్చే అవకాశం ఉండగా కొత్తగా ప్రవేశపెడుతున్న పథకంవల్ల కుటుంబంలో ఒకరికే పింఛనువచ్చే అవకాశం మాత్రమే ఉంటుంది.

ఇందువల్ల వ్యవసాయకూలీల ప్రయోజనాలకంటగం వారిల్లాగానికి ఆస్కారం ఏర్పడింది పోనీ వృద్ధాప్య పింఛను పథకం క్రింద వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన కార్యాచరణలో ఎవరో ఒకరికి పింఛను లభిస్తున్న పక్షంలో మిగిలిపోయిన మరొకరికి ఇప్పుడు ప్రకటించిన కొత్త పథకం క్రింద పింఛను ఇస్తారా అంటే ఆ అవకాశం ఉన్నట్టు కనిపించడంలేదు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి ఈ విషయంపై విలేకరులు నేడు అడిగితే అమె సంతృప్తికరమైన సమాధానాలు లేవు. ఒక కుటుంబానికి రెండురకాల పింఛన్ పథకాలను వర్తింపజేసే అవకాశం లేదని అమె సూచనప్రాయంగా మాత్రం చెప్పారు అయితే కొత్త పథకంవల్ల వ్యవసాయకూలీలు అన్యాయం జరిగినట్టు కాదాఅని విలేకరులు అన్నప్పుడు అర్థంలేకుండా ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తామని, అధికారులు పంపించిన వివరాలను రూపొందిస్తున్నారని, తన మొదటి ప్రకటనను పద్దుకుంటూ మంత్రి చెప్పారు.

రాష్ట్ర మంత్రులూ అనులేస్తున్న వృద్ధాప్యం పింఛను పథకం కింద వ్యవసాయ కూలీ కుటుంబాలన్నీ పింఛను పొందడం లేదనేది యదార్థం. అన్నివర్గాలవారితోపాటు వారికి కూడా పరిమితమైన ప్రయోజనం మాత్రమే లభిస్తున్నది ఈ పథకం కింద కిరాదాడులైన కార్యాచరణలిద్దరికీ పింఛను పొందే అవకాశం ఉన్నప్పటికి ఈ ఇద్దరికి ప్రభుత్వం నుంచి తప్పనిసరి గా పింఛను రావడంలేదు. కార్యాచరణల్లో ఎవరో ఒకరికే పింఛను లభిస్తున్న పందర్భాలు ఎక్కువగా కనిపిస్తాయి.

అందుచ్చ వ్యవసాయ కూలీలకు కొత్త పనికాన్ని వర్తింపజేస్తే కుటుంబంలో ఒక్కడికే తప్ప పరొక్కరికి పింఛను ఇవ్వాలని కోరే అవకాశం కూడా ఉంటుంది. వృద్ధాప్యం పింఛను పథకం క్రింద ఈ కుటుంబాల్లో ఎవరైన పింఛను పొందుతూఉంటే అర్హత ఉన్నప్పటికి కొత్త పథకం క్రింద పింఛనువస్తుందన్న గ్యారంటీ లేదు. విలేకరులగోష్ఠిలో వ్యక్తమయిన అభిప్రాయాల నుంటికి మంత్రి సమాధానమిస్తూ అధికారులంపరాలు రూపొందిస్తున్నారని చెబుతూ అన్నవస్తున్న రీతిలో సమాధానాలు చెప్పారు. వ్యవసాయ కూలీలకు పింఛను పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టడం ద్వారా సుమారు పక్షాల కుటుంబానికి ప్రయోజనం కేవలం పాలకవేది ప్రభుత్వ అశయమని తెలిపారు.

బి. జె. పి. ఆర్. ఎస్. ఎస్. పర్వణ లేదు

బొంబాయి అక్టోబర్ 9

బి. జె. పి. తో ఆర్. యస్. యస్. తెగతెంపులు చేసుకుందనే వార్తలను బి. జె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వాని ఈ రోజు గట్టిగా ఖండించాడు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ విజయదశమి రోజున ఆర్. ఎస్. ఎస్. అధిపతి తమ ప్రసంగంలో ఆర్.ఎస్.ఎస్. బి. జె. పి. తో సంబంధాలు తెగతెంపులు చేసుకుని ఇందిరా కాంగ్రెసుతో సంబంధం పెట్టుకుంటుందంటూ వత్తి కల్పితమైన సమాచారాల్లో వాస్తవంలేదనీ అయన ఉపన్యాసాన్ని పూర్తిగా వక్రీకరించి కొన్ని పత్రికలు వ్రాశాయని శ్రీ అద్వానీ అన్నారు.

లోక్‌సభకు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న ఎన్నికల కమీషన్ సిఫారసును ప్రభుత్వం త్రోసిపుచ్చడంపట్ల అయన విచారం వ్యక్తం చేశారు.

రాష్ట్రీ ఇందిరా కాంగ్రెసు విభాగాల్లో తమ్ముళ్ళాటలవల్ల లోక్‌సభ ఎన్నికలో కూడా దెబ్బతింటాయనే అనుమానంతో ఈ విధంగా చేశారు అయన అన్నారు. 1967 వరకు రెండు ఎన్నికలూ ఒకేసారి జరిగేవని, 11 రాష్ట్రాల ప్రతిసంవత్సరం ఏదో ఒక ఎన్నికలు ఉంటున్నాయనీ, దీనివలన పరిపాలన స్థిరత్వం దెబ్బతినడమేగాక, ప్రజాస్వామ్యం వొత్తిడికి గురవుతుందని కూడా అయన అన్నారు.

పార్టీ ఎన్నిక హ్యూహం 12 వ తేదీ నుంచి పూనేలో జరిగే జాతీయసమితి సమావేశంలో రూపొందించ బడుతుందని శ్రీ అద్వాని చెప్పారు.

ఇది ఇలా ఉండగా, బుధవారం నుండి జరిగే బి. జె. పి. జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయి పూనా వెళ్ళారు. అజంపూర్ కాలనీలోని కొత్త ఇండ్లపై దాడిచేసి. ఇళ్ళలోని సామాన్లు చించి వందర వేసి, ఇండ్లు వారిని కొట్టారు.

పట్టణంలో 144 వ సెక్షన్ ఉన్నప్పటికీ శాంతిని ఊరేగింపుగా తీసుకు వెళ్ళడాన్ని అనుమతించిన కారణంగానే కోపంతో ఉన్న ఆ మతంవారు విధ్వంసకాండకు పూనుకొన్నారని ఒక వర్గం చేరుకున్నప్పుడు అయనకు మనస్తాపం కలిగించింది. భారీవర్షం కురుస్తున్నప్పటికీ వేలాది కార్యకర్తలు స్వాగతం చెప్పగా ఆ వర్షంలోనే జాపెలేని జీపులో నగర రోడ్లమీదుగా ఊరేగుతూ శ్రీ వాజ్‌పేయి అంబేద్కర్ విగ్రహం వేడుకున్నారు. వర్షపు నీరు వరదలై పారుతున్న రోడ్లపై స్త్రీలు, పిల్లలు కూడా నిలిచి అయనకు స్వాగతం చెప్పారు.

శ్రీ వాజ్‌పేయి రాకతో వర్షం కురవడం దాదాపు దుర్భిక్ష పరిస్థితిలో ఉన్న మహారాష్ట్రకు శుభసూచకమని బి. జె. పి. ప్రధాన విధి ఒకరన్నారు.

ఈ వర్షంతో పూనేలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

బుధవారం నుండి జరిగే సమావేశాలలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అనుసరించవలసిన వ్యూహాన్ని చర్చిస్తారు.

'మతోన్మాదులతో సంబంధం లేదు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 9

మతోన్మాద పార్టీలు, శక్తులతో తనకు ఎన్నడూ ఎటువంటి సంబంధం లేదని మాజీ మంత్రి, తెలుగుదేశం (నాదెండ్ల) శాసనసభ్యుడు శ్రీ పి. రామస్వామిస్పష్టం చేశారు.

పెక్కులర్ వ్యవస్థలో ప్రగాఢ విశ్వాసం గల తనను మతతత్వవాదుగా చిత్రిస్తూ ఒకతెలుగు(దినపత్రికఆంధ్రపత్రికకాదు) ప్రచురించినవార్తమంత్రిరామస్వామిను గత శాసనసభ్యుల సమావేశంలో ఖండించారు.

గత ఆదివారం ఎప్పుడూ నగరంలో మతకల్లోలాలు ఎన్నోసార్లు జరిగినా ఎవరూ తనను వేలెత్తి చూపకపోవడమే తన నిజాయితీకి నిదర్శనమని అయన అన్నారు.

ఇలాంటి తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే పనిగట్టుకొని శ్రీ ఎన్. టి. ఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం, ఆ దినపత్రిక యీ మాన్యం తనపై బురదజల్లుతూ తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు.

ఆ పత్రిక యజమాన్యం తన కు దేవరకొండ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ పరువునష్టం దావా వేస్తానని శ్రీ రామస్వామి హెచ్చరించారు.

హోంశాఖ మంత్రి శ్రీ వెంకటరామయ్య, తెలుగుదేశం (ఎన్. టి. ఆర్) పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర గూడా తనపై చేసిన విమర్శలకు దేవరకొండ తమ క్షమాపణ చెప్పకపోతే వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకోనుంటామని అయన హెచ్చరిక చేశారు.

కేంద్రనాయకులతో సుబ్రహ్మణ్యంచర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9:

పంజాబ్ గవర్నర్, సీనియర్ సలహాదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం కేంద్రనాయకులను కలుసుకుని అమృత్‌సర్‌లోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో గల కాలా పరిస్థితిని వారికి వివరించారు స్వర్ణదేవాలయంలోని సివిల్ భవనాల అప్పగింతలకు దారితీసిన సమస్యల గురించి కూడా వారికి అయన వివరించారు

నిజామాబాద్‌లో తిరిగి కత్తిపోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు అక్టోబరు 9:

నిజామాబాద్ పట్టణంలో సోమవారం సాయంత్రం అరు కత్తిపోటు సంఘటనలు జరిగినట్లు ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

ఈ పట్టణంలో జరిగినవి మరకలహాలకు సంబంధించినవిగావనీ, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నదనీ పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ మహేందర్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్ రేంజి డి. ఐ. జి. శ్రీ కె. వి. శ్రీరాజకుమార్ హుటాహుటిన ఇక్కడ నుండి నిజామాబాదు వెళ్ళారు ఈ పట్టణంలో పరిస్థితిని ఉద్రేకం చేశారు.

అమ్మాయిలను వేధించిన సయ్యద్ ఖదీర్, సలీం అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విడిచిపెట్టారు. అదివారంరాత్రి కత్తిపోట్లకు గురియై చనిపోయిన ఖదీర్ మృతదేహాన్ని ఊరేగింపుగా తీసుకువెడుతుండగా ఈ కత్తిపోటు సంఘటనలు జరిగినట్లు తెలిసింది. చనిపోయిన వ్యక్తి రౌడీ అని పోలీసులు చెల్లడించారు.

గత రాత్రి 8 గంటల తర్వాత ఎటువంటి సంఘటనలు జరిగలేదనీ, పరిస్థితి అదుపులో ఉన్నదని శ్రీ మహేందర్ రెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

నిజామాబాదు నుండి ఆంధ్రపత్రిక విలేకరి ఇలా తెలియజేస్తున్నారు.

మొన్నరాత్రి కత్తిపోట్లకు గురైన ఒక వ్యక్తికి చెందిన యువకుడు మార జేంబి సందర్భంగా ఊరేగింపు లైన ఉడి నర్తనం నిజామాబాదు పట్టణంలో ఇంకా కొనసాగుతూనే ఉంది. నిన్నరాత్రి వివిధ ప్రాంతాలలో అరు కత్తిపోటు సంఘటనలు జరగ్గా ఒక వ్యక్తి తల ద్రవ్యలు కొట్టడం జరిగింది.

గోల హనుమాన్ చౌక్ ప్రాంతంలో సుమారు 10.30 గంటలకు తన మేకానిక్ షాపును మూసి సైకిల్‌పై వెళ్ళే ఒక యువకుణ్ణి వీపుపైన, తలపులో కత్తులతో పొడిచి కొందరు పారిపోయారు టోడన్ ఐస్‌స్టాండ్ ప్రాంతంలో కత్తాలో వెళ్ళే ఒక యువకుడు, కత్తా కార్మికుడు కత్తిపోట్లకు గురయ్యారు.

కత్తిపోట్లకు గురై మరణించిన యువకుడి శవాన్ని ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు అజంపూర్ కాలనీలోని కొన్ని ఇండ్లపై దాడిచేసి. ఇళ్ళలోని సామాన్లు చించి వందర వేసి, ఇండ్లు వారిని కొట్టారు.

పట్టణంలో 144 వ సెక్షన్ ఉన్నప్పటికీ శవాన్ని ఊరేగింపుగా తీసుకు వెళ్ళడాన్ని అనుమతించిన కారణంగానే కోపంతో ఉన్న ఆ మతంవారు విధ్వంసకాండకు పూనుకొన్నారని ఒక వర్గం వారి ఆరోపణ. తమపై దాడులు తీవ్రతరమవుతాయనే భావంతో అజంపూర్ కాలనీలోని ఒక మతంవారు మూటాముల్లె సర్దుకుని ఇతర ప్రాంతాలకు తరలివెడుతున్నారు.

ఇప్పటికే హైదరాబాదు నుండి నిజామాబాదుకు రెండు ప్లాటూన్ల పోలీసులు వచ్చారు. ఈ సాయంత్రానికి ఒక కంపెనీ కేంద్ర రిజర్వు పోలీసులు, నాలుగు ప్లాటూన్ల పోలీసులు నిజామాబాదు చేరుకోగలరని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. ప్రసాదరావు చెప్పారు.

కత్తిపోట్లకు గురై మరణించినవ్యక్తికోసం ఉండిన మరో వ్యక్తి దొరికితే ఈ సంఘటనలకు మూల కారణంలభించవచ్చని పోలీసులు చెబుతున్నారు.

సంఘటన ఒకవైపే దానికి రంగు పులుముతున్నారని పోలీసుల వ్యాఖ్యానం.

టోడన్ ఐస్‌స్టాండ్ ప్రాంతంలో ఎర్ర జండాపై వస్తున్న ఒక కుటుంబసభ్యులపై కూడా సంఘ విద్రోహశక్తులు దాడిచేసి కత్తులతో పొడిచినట్లు సమాచారం అందింది. కత్తిపోట్లకు గురైనవారందరినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఇంతవరకు ఇరువర్గాలకు చెందిన సుమారు 200మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు శ్రీ ప్రసాదరావు చెప్పారు.

మిత్రపక్షాలకు ఎన్టీఆర్ దూరం అవుతున్నారా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 9

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తమ మిత్రపక్షాలకు దూరం అవుతున్నారనే భావం చాలా మంది ఏర్పడినట్లు రాజకీయ వర్గాలలో ఊహాగానాలు బయలుదేరాయి. ఇటీవల రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడడం, శ్రీ రామారావు ముఖ్యమంత్రి పదవి నుండి బర్తరఫ్ అయి తిరిగి ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం జరిగిన పోరాటంలో జాతీయస్థాయి కాంగ్రెసేతర ప్రతిపక్ష నాయకులతో పాటు రాష్ట్రస్థాయిలో ఉభయ కమ్యూనిస్టు, బి. జె. పి. జనతా పార్టీల, నాయకులు చెప్పిన్నట్లుగా అయనకు అండగా నిలిచారు.

శ్రీ రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టడానికి నెల రోజుల పాటు ఢిల్లీలో, కర్నాటకలో, మహారాష్ట్రలో జరిగిన ఆందోళన కార్యక్రమాలు, బహిరంగ సభల్లో సైతం మిత్రపక్షాలు అయనకు దాసుడుగా కనిపించాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఏర్పాటయ్యే ప్రతిపక్షాల ఐక్య ఉద్యమానికి శ్రీ రామారావు సారథ్యం వహించగలరని కొందరిలో ఆశలు బయలు దేరాయి.

శ్రీ రామారావు ఆగస్టు 16వ తేదీనుండి సెప్టెంబరు 14 వరకు. చేసిన ప్రసంగాలలో పరిశీలించినట్లుగా అయన కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు సమాయత్తమయ్యారనే భావం కలిగింది. శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని ప్రతిఘటించడానికి ఉమ్మడి నాయకుని కోసం కాంగ్రెసేతర ప్రతిపక్షాలు జరుపుతున్న అన్వేషణకు తగ్గట్లు శ్రీ రామారావువల్ల తమ ధ్యేయం నెరవేరగలదనే అభిప్రాయం కొందరిలో కలిగింది.

అయితే సెప్టెంబరు 15వ తేదీన శ్రీ రామారావు ముఖ్యమంత్రిగా తిరిగి పదవీ ప్రమాణస్వీకారం చేసిన దగ్గిలా జరిగిన సంఘటనలకు రాజకీయ వర్గాలవారు పలు విధాలైన విశ్లేషణలు చేస్తున్నారు. శ్రీ రామారావు పదవి స్వీకారం చేసిన మర్నాడే కాంగ్రెసేతర ప్రతిపక్షాలమధ్య ఐక్యత సాధనకు, తెలుగుదేశం పార్టీ తన స్వతంత్ర ప్రతిపత్తి నిలుపుకుంటూనే, ప్రయత్నాలు చేస్తుందని చెప్పడంవల్ల అయన ధోరణిలో మార్పు వచ్చిందని పలువురు వ్యాఖ్యానించారు.

అన్నిటికన్నా ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఢిల్లీ వెళ్ళడమే, అయన మిత్రపక్షాల వారికి ఎక్కువ ఆశ్చర్యం కలిగించినట్లు చెబుతున్నారు. శ్రీ రామారావు మంత్రివర్గంలో చేరమని, సుహృద్భావ పూర్వకంగా మిత్రపక్షాలను అహ్వానించినప్పటికీ, వారు అందుకు అంగీకరించలేదు. అయినది మిశ్రమ మంత్రివర్గమూకాదు. అందువల్ల ప్రతి విషయం మిత్ర పక్షాలతో సంప్రతించవలసిన అవసరం కూడా శ్రీ రామారావుకు లేదు. మ్యాచ్ కోసమే అయన ఇప్పటికీ మిత్రపక్షాలతో ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతున్నారు.

అయితే ఈనెల 8వ తేదీన శ్రీ రామారావు జరిపిన ఢిల్లీ పర్యటనకు అయన మిత్రపక్షాలేగాక, రాజకీయ వర్గాల వారు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ విషయంలో అనేక వదంతులు కూడా ఇప్పటికి వ్యాప్తిలో ఉన్నాయి

శ్రీ రామారావు ఢిల్లీ పర్యటన లోతు పాతులోకి వెళ్ళకుండా ఉభయ కమ్యూనిస్టు, జనతా వారి నాయకులకు మాత్రం సంక్షిప్తంగా వివరాలు చెప్పినట్లు తెలిసింది. బి.జె.పి. నాయకులు రాజధానిలో లేనందున ఈ విషయమై సమగ్ర చర్చ జరగలేదని అంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో ఒక అవగాహన ఏర్పడినట్లు చెబుతున్నారు. ఈ ఒప్పందం బాహాటహస్యంగా వుండబడిందని, ఎవరూ ద

హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సు

హైదరాబాద్

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం,
డబ్ల్యు. ఎస్. కన్‌స్ట్రక్షన్ సర్కిల్,
3-6-16, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029,
(ఆం. ప్ర).

చిట్ టెండరు నోటీసు

No: 1/DIS/DI/SE/WSCD/84-85 Dt. 26-9-84

1. ఈ క్రింద తెలియజేసిన పనులకై 30-11-1984 వాడు మ. 3 గం.ల వరకు సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారునికి వారి కార్యాలయ సందు అందుకోబడి, అదేరోజు మ. 3-30 గం.లకు తెరువబడును.

Sl No.	Name of work	Amount of EMD to be paid at time of submission of tender.	Cost of Tender Schedules (Non Refundable).	Period of contract.	Nature of contract
1	2	3	4	5	6
1.	Supply, erection and commissioning of pumping units, electric motors and allied equipments, in plant pipings, valves, motor control centres and cabling as specified at Peddapur within the battery limits for a discharge of about 140 Million litres of filtered water pumping against a head of about 150 metres due to all causes, to balancing reservoir at Singapur in a single stage pumping.	Rs. 1.00 Lakh.	Rs. 150 10 Extra for sending the tender by post.	24 Months	L.S.

The following are certain pertinent information as regards the supply and erection of pumps and motor at Peddapur.

1. Design and construction of pumps. — The pumps shall be designed and the construction of the pump should be heavy duty suitable for indoor installations and shall be suitable for being directly coupled to the drive motor.
2. Type of pump. — Horizontal split casing centrifugal type, (double volute construction.)
3. Impeller design. — Double suction (closed type.)
4. Speed. — 1500 rpm. The pumps and motors shall be identical in all respects and shall be suitable for parralel operations.

కాంట్రాక్టుకు చెందిన బ్యాటరీ ఎరిథుల లోపల వంపింగ్ యూనిట్లు మరియు ఎలక్ట్రికల్ మోటార్లు డిజైన్, డ్రాయింగ్, నిర్మాణం మరియు సరఫరా, బిగింపు మరియు పని చేయించుట. మరియు బిగింపులు మరియు పరికరముల నిర్వహణను పరీక్షించుటకు క్రయిల్ రన్‌తోసహా టెండరుదారుడు చేర్చబడింది.

2. టెండరు పెట్టుటకు అర్హత.

(i) ఇటువంటి బిగింపులను సరఫరాచేసి విజయవంతంగా పని చేయించి నన్న పేరుగల సంస్థలు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.

(ii) టెండరుదారుని సంక్షిప్త పూర్వావరాలు మరియు యీ రంగాలలో తమ నిర్వహణ విషయం తెలుపవలెను.

(iii) డిజైనుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అత్యం.

(iv) అనుభవంతోపాటుగా గత 10 యేండ్ల కాలంలో చేసిన పనులకు & సరఫరాల వివరమైన జాబితా, తమ ఆర్థిక బిలువలతోపాటు. సామర్థ్యం. ఖరీదు. మరియు పూర్తి చేయుటకు సమయం. ఏ సంస్థకు సరఫరాలు మరియు బిగింపు పనులు చేసినన్నది తెలియజేస్తూ ఆయా అధికారులచే జారీ చేయబడిన సర్టిఫికేట్లు యొక్క కాపీలు జతపర్చి సంపవలెను.

(v) తయారు చేయటానికి లభించగల వసతులు.

(vi) లభించగల నిర్మాణపు మరియు బిగింపులు చేయుటకై వసతులు.

(vii) ప్రస్తుతం నిర్వహణలో గల కాంట్రాక్టులు.

3. పైన అడిగిన సమాచారంతోపాటు, టెండరు షెడ్యూలు ఖరీదుతోను, టెండరు డాక్యుమెంట్ సరఫరా కోసం దరఖాస్తులు అందుకోబడు అఖరు తేదీ: 29-10-84.

టెండరు డాక్యుమెంట్ ఖరీదుతోపాటు పై సమాచారం లేకున్నవి, మరియు 29-10-84 తర్వాత అందుకోబడిన దరఖాస్తులు వెంటనే తిరస్కరించబడును

4. టెండరు డాక్యుమెంట్లను యీ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి 8-11-84 న మ 12-11-84 (రెండు రోజులు చేరి) వరకు అన్ని పని రోజులయందును ఆఫీసు వేళల పొందవచ్చును.

5. టెండరు డాక్యుమెంట్ ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాటర్ సప్లయ్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నం. 1, హిమాయత్‌నగర్, హైదరాబాద్ గన్ పౌండ్రి వద్దనుండి, హైదరాబాద్ పైన కాపు చేసిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో జతపర్చి దాని దరఖాస్తునకు జత పర్చవలెను

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి యివ్వబడదు. తపాలా ఆలస్యానకు యీ డిపార్టుమెంటు బాధ్యత వహించదు

6. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా యథాతథంగా గాని, లేదా పాక్షికంగా గాని అంగీకరించుటకు లేదా ఏదేనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు టెండరు అంగీకరించు అధికారి అధికారం కల్గియున్నాడు.

7. దరఖాస్తులోపాటు టెండరుదారులు సరియైన ఇన్‌కంటాక్సు అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చి సంపవలెను.

ఎస్. టి. సింహాచలం,
సూపరింటెండింగ్ ఇంజనీర్.
డబ్ల్యు ఎస్. కన్‌స్ట్రక్షన్ సర్కిల్.
హైదరాబాద్, ఏ. పి.

DIPR No. 1946/Ad.I/C2/84

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

రాష్ట్రస్థాయి ప్రెస్ కౌన్సిల్ పునరుద్ధరణ

పూనే, అక్టోబరు 9:

ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 44 సభ్యులను నియమించి తీర్పులు ఇచ్చింది వీటిలో జమ్మూ-కాశ్మీరు ఎన్నికల గురించిన సమాచారం వివేదన కూడా ఒకటి.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ ప్రెస్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ చోళాస్వామిపై ఒక అరోపణ చేశారు. ఒక బొంబాయి పత్రికలో ప్రచురించబడిన రామస్వామి ప్రసంగాలు చాలా అభ్యంతరకరమయినవిగా పున్నాయని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకో పత్రికలో రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ గురించిన వ్యాఖ్యలు ప్రచురించబడ్డాయి.

కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఎ. ఎ. గ్రోవర్ ఈ వివరాలు విలేఖరులకు తెలుపుతూ ఈ కేసులో తీర్పులు త్వరలో న్యూఢిల్లీలో పత్రికలకు విడుదల చేయబడగలవన్నారు.

కౌన్సిల్ సభ్యులు 23 మందిలో చైర్మన్ సహా 15మంది ఫిర్యాదులను విచారించారు. ఇది మహారాష్ట్రలో జరిగిన తొలి విచారణ. ఈ కార్యక్రమానికి పరిశీలన ఎర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ఆయన దన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ప్రెస్ కౌన్సిల్స్ ఎర్పాటును ఆయన వ్యతిరేకించారు. ఇది అస్తవ్యస్త పరిస్థితికి దారితీస్తుందని ప్రాంతీయ తత్వాలను రేకెత్తిస్తుందని హెచ్చరించారు. పూనే పత్రికా రచయితల స్వీకార సభలో మాట్లాడుతూ వివిధ హైకోర్టులు ఎలాపరస్పరం విస్నమయిన తీర్పులిస్తున్నాయో అదేవిధంగా రాష్ట్ర స్థాయి ప్రెస్ కౌన్సిళ్లూ ఇవ్వే తీర్పులు ఎర్పడుతుందని నూచించారు, కేవలం ఆస్ట్రేలియాలను ఉదాహరణంగా పేర్కొంటూ రాష్ట్ర స్థాయి కౌన్సిళ్ళ రద్దుకు అనుకూలంగా అక్కడి పత్రికా అధికారులతోందన్నారు. ఈ రాష్ట్రస్థాయి కౌన్సిళ్ళవలన ప్రమాణాలు కూడా పడిపోవచ్చునన్నారు.

కరువు ప్రాంతాల్లో తీసుకోవలసిన తక్షణ చర్యలు -పి. వెంకట్ రెడ్డి సూచన

హైదరాబాదు, అక్టోబరు 9

ముఖ్యంగా వర్షాభావ జిల్లాలో అరా వృష్టి వలన చెరువులకి నీరుచాల పరి నాట్లు కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరిగి దాదాపు కొద్ది మోతాదులో పెట్టడం జరిగిన అలా నాట్లు పెట్టినటువంటి రైతులకు కావల్సిన పెట్టుబడులు అనగా ఎరువులు, క్రిమి సంహారక మందులు వ్యవసాయ కూలీల చేరవాలి చల్లించిన తరువాత దాదాపు గత రెండు మాసాల నుండి వర్షాలులేక ఇటీవల అప్పుడప్పుడు స్వల్ప వర్షములు వచ్చినప్పటికి పెద్దగా ప్రయోజనము చేకూరే అవకాశం లేకపోయిందని పెట్టిన పరినాట్లు కూడ ఎండి పోతుంటే రైతులు హృదయవిదారకస్థితిలో క్రుంగుతున్నారని నేషనల్ డెమోక్రటిక్ పార్టీ సభ్యులు, మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ వి. వెంకటరెడ్డి నేడొక ప్రకటనలో విచారం వెలిబుచ్చారు.

ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంవలన గత నెల రోజులుగా అధికారులుకూడ రైతులను,గ్రామీణ ప్రజలను అనుకొని యాదార్థ పరిస్థితులను అంచనా వేసి సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశ లేదని అయిన అన్నారు.

పైన ఉదాహరించిన వాస్తవాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం వరంగల్ జిల్లా జిల్లాను వెంటనే కరువు ప్రాంతముగా ప్రకటించాలని, వాటు కెంటనే అయా జిల్లాల కలెక్టర్లకి వర్షాభావంవలన ఏర్పడిన క్లిష్టపరిస్థితినిజిల్లాలో పశ్చాల ప్రజల బాగోగా ఎంటల పరిస్థితులపై సమగ్రమైన వివేదికను తెప్పించుకొనవలసిందిగా ఆదేశాలు జారీ చేయవలసిందిగా ముఖ్యమంత్రి నుండి అదికారులను కోరారు. పెట్టిన పెట్టుబడులు నష్టపరిహారం చెల్లిస్తూ పిడ్యుత్సక్తి సరఫరాలో లోపాలు సరిదిద్ది ఈ విషయంలో సరిస్థితి నుండి రైతులను ఆదుకోవలసిని అయిన కోరారు.

ప్రభుత్వంవారు సగటు లో విధిలోయి నటువంటి మధ్యతరహా, చిన్నతరహా నీటి ప్రాజెక్టులకు కెనాల్ పనులకు ప్రాధాన్యం కల్పించి పూర్తి చేసి, రైతులను ఆదుకోవాలని గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ ఇతర కూలీలకు ఉపాధి కల్పించి, అకలి బాధతో వలసపోకుండా ఆరికట్టవలెనని. గ్రామీణ ప్రాంతాలలో రక్షిత నీటి పథకాలు వెంటనే అమలు పరచాలని అయిన కోరారు.

భూమిని కాజేయడానికి హరిజనులను సంఘ బహిష్కారం చేసిన భూస్వాములు

హైదరాబాద్, అక్టోబరు 9:

మూడు చింతలపల్లి రంగారెడ్డి జిల్లా మేడ్చల్ తాలూకాలో ఉన్నది ఈ గ్రామంలో హరిజనులకు చెందవలసిన అర ఎకరం బిరాన భూమి సర్వే నెం. 269 లో కలదు. ఆ గ్రామ భూస్వాములైన వంగ మల్లారెడ్డి, వంగ శివారెడ్డి అన్నదమ్ములు కొని అందులో భూమిని కూడ ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు. ఇటీవలే ఈ మోసాన్ని వినగట్టిన హరిజనులు సర్వే యరుద్వారా తమ బిరాభూమి పరిహార్దులను కొలిపించుకున్నారు. అప్పుడు పై వారుగుల రెడ్డి అక్కడి నుండి తదిలి వ్వలేదు. ఇక ఎటూ దిక్కుతోచని హరిజనులు అతనిని అరాత్రి 17.మీ. దూరంలో నున్న శామీర్ పేట పోలీసు స్టేషనుకు మంత్రం మీద మోసుకు వెళ్లారు. పోలీసులు గాయాలతోనున్న ఆ వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు చికిత్స కోసం పంపారు. హరిజనుల దూస్తను పురస్కరించుకొని తర్వాత డిప్యూటీ నాయిబ్ తహశీల్దారు ఆ గ్రామానికివచ్చినాడు. హరిజనుల భూమిలో నరికినట్లు విషయం వంపనామా చేసుకొని వెళ్లినాడు,

దీనితో మరింత రెచ్చిపోయిన భూస్వాములు హరిజనులను గ్రామం నుండి సంఘ బహిష్కరణ చేశారు. కాని ఈ భూస్వాములు కట్టుబాట్లను కాతరు చేయకుండా శ్రీ కోపరి వెంకటేశం హరిజనులకు నిత్యావసర సరుకులను సరఫరా చేశారు భూస్వాముల మనుష్యులు ఇతనిని దుర్భాషలాడి దాడిచేసి సరుకులన్నవంటిని రోడ్డుపై విసిరి ఆ ఇంటికి తాళం వేశారు. వెంటనే అతడు ఈ విషయాన్ని మేజర్ లోని సి, ఐ, కి ఫిర్యాదు చేశాడు సి, ఐ. గ్రామానికి వచ్చి సంపనామా చేసుకొని వెళ్లినాడు, కాని ఇంతవరకు చర్యలు తీసుకోలేదు.

సెప్టెంబరు 25 న భువనగిరి తాలూకా అంబేద్కర్ సంఘ న్యాయ సలహా కమిటి ఈమూడు చిన్న గ్రామానికి వెళ్లి విచారణ జరిపింది.

మనూరు మూడు మహాసంవత్సరాల నుండి మదుపటి రోజున భూస్వామి ఆ తరం పని మేలంపేర అమ్మినాడు తరు అగ్రాన్ని పోలీసులకు రిపోర్టు చేసినందుకు రెచ్చిపోయిన భూస్వాములు జూలై 14న హరిజనులైన భూర్గ నర్సింహ్మను పట్టుకొని భావనాదిపాడు, గాయాలు తగిలి ప్రాణాపాయంలో ఉన్న నర్సింహ్మను హాస్పిటల్‌కు తరలించడానికి మిగతా హరిజనులు ఒక ప్రైవేట్ వర్సీనును కిరాయికి మాట్లాడుకున్నారు. కాని భూస్వాముల గుండాలు డ్రైవర్‌పై దౌర్జన్యం చేసి ఆ బస్సును అక్కడి నుండి తరలివ్వలేదు. ఇక ఎటూ దిక్కుతోచని హరిజనులు అతనిని అరాత్రి 17కి.మీ. దూరంలో నున్న శామీర్ పేట పోలీసు స్టేషనుకు మోసుకు వెళ్లారు. పోలీసులు గాయాలతోనున్న ఆ వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు చికిత్స కోసం పంపారు. హరిజనుల దూస్తను పురస్కరించుకొని తర్వాత డిప్యూటీ నాయిబ్ తహశీల్దారు ఆ గ్రామానికివచ్చినాడు. హరిజనుల భూమిలో నరికినట్లు విషయం వంపనామా చేసుకొని వెళ్లినాడు,

దీనితో మరింత రెచ్చిపోయిన భూస్వాములు హరిజనులను గ్రామం నుండి సంఘ బహిష్కరణ చేశారు. కాని ఈ భూస్వాములు కట్టుబాట్లను కాతరు చేయకుండా శ్రీ కోపరి వెంకటేశం హరిజనులకు నిత్యావసర సరుకులను సరఫరా చేశారు భూస్వాముల మనుష్యులు ఇతనిని దుర్భాషలాడి దాడిచేసి సరుకులన్నవంటిని రోడ్డుపై విసిరి ఆ ఇంటికి తాళం వేశారు. వెంటనే అతడు ఈ విషయాన్ని మేజర్ లోని సి, ఐ, కి ఫిర్యాదు చేశాడు సి, ఐ. గ్రామానికి వచ్చి సంపనామా చేసుకొని వెళ్లినాడు, కాని ఇంతవరకు చర్యలు తీసుకోలేదు.

సెప్టెంబరు 25 న భువనగిరి తాలూకా అంబేద్కర్ సంఘ న్యాయ సలహా కమిటి ఈమూడు చిన్న గ్రామానికి వెళ్లి విచారణ జరిపింది.

మనూరు మూడు మహాసంవత్సరాల నుండి మదుపటి రోజున భూస్వామి ఆ తరం పని మేలంపేర అమ్మినాడు తరు అగ్రాన్ని పోలీసులకు రిపోర్టు చేసినందుకు రెచ్చిపోయిన భూస్వాములు జూలై 14న హరిజనులైన భూర్గ నర్సింహ్మను పట్టుకొని భావనాదిపాడు, గాయాలు తగిలి ప్రాణాపాయంలో ఉన్న నర్సింహ్మను హాస్పిటల్‌కు తరలించడానికి మిగతా హరిజనులు ఒక ప్రైవేట్ వర్సీనును కిరాయికి మాట్లాడుకున్నారు. కాని భూస్వాముల గుండాలు డ్రైవర్‌పై దౌర్జన్యం చేసి ఆ బస్సును అక్కడి నుండి తరలివ్వలేదు. ఇక ఎటూ దిక్కుతోచని హరిజనులు అతనిని అరాత్రి 17కి.మీ. దూరంలో నున్న శామీర్ పేట పోలీసు స్టేషనుకు మోసుకు వెళ్లారు. పోలీసులు గాయాలతోనున్న ఆ వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు చికిత్స కోసం పంపారు. హరిజనుల దూస్తను పురస్కరించుకొని తర్వాత డిప్యూటీ నాయిబ్ తహశీల్దారు ఆ గ్రామానికివచ్చినాడు. హరిజనుల భూమిలో నరికినట్లు విషయం వంపనామా చేసుకొని వెళ్లినాడు,

దీనితో మరింత రెచ్చిపోయిన భూస్వాములు హరిజనులను గ్రామం నుండి సంఘ బహిష్కరణ చేశారు. కాని ఈ భూస్వాములు కట్టుబాట్లను కాతరు చేయకుండా శ్రీ కోపరి వెంకటేశం హరిజనులకు నిత్యావసర సరుకులను సరఫరా చేశారు భూస్వాముల మనుష్యులు ఇతనిని దుర్భాషలాడి దాడిచేసి సరుకులన్నవంటిని రోడ్డుపై విసిరి ఆ ఇంటికి తాళం వేశారు. వెంటనే అతడు ఈ విషయాన్ని మేజర్ లోని సి, ఐ, కి ఫిర్యాదు చేశాడు సి, ఐ. గ్రామానికి వచ్చి సంపనామా చేసుకొని వెళ్లినాడు, కాని ఇంతవరకు చర్యలు తీసుకోలేదు.

సెప్టెంబరు 25 న భువనగిరి తాలూకా అంబేద్కర్ సంఘ న్యాయ సలహా కమిటి ఈమూడు చిన్న గ్రామానికి వెళ్లి విచారణ జరిపింది.

మనూరు మూడు మహాసంవత్సరాల నుండి

రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పదవులు ఖాళీ: శ్రీ కొల్లూరు

చీరాల, అక్టోబరు 9: రాష్ట్రంలో చాలా కాలంగా వేలాది ఉపాధ్యాయ పదవులను భర్తీ చేయకపోవడం విద్యా రంగంలో అవ్యవస్థ పరిస్థితులకు కారణమని, ఎం.ఎల్.సి.శ్రీకొల్లూరు కోటేశ్వరరావు తెలియజేశారు.

ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున లెక్కకడితే సెకండరీ స్థాయిలో 12 వేల ఖాళీలు వున్నాయనీ, ఎలిమెంటరీ స్థాయిలో వున్న 24 వేల ఖాళీలకుగాను 14 వేలమందిని మాత్రమే స్వల్పకాలపై నియమించినప్పటికీ ఇంకా 10 వేల పదవులు ఖాళీగానేవున్నాయి. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతవల్ల విద్యా బోధనకుంటుపడుతున్నదని, ఇంతేకాక రాష్ట్రంలోని 300 జూనియర్ కాలేజీలలోను 140 కాలేజీలో ప్రిన్సిపాల్స్ లేరని, డిగ్రీ జూనియర్‌కాలేజీలలో 300 పదవులకుపైగా వివిధ శాఖలలో లెక్చరర్ల కొరత ఉన్నదన్నారు.

అయిదు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యా సంస్థలన్నింటిని గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రిందికి వెంటనే తీసుకువచ్చి ఉపాధ్యాయులకు పదవులలో పూర్తి జీతాలు అందేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికుందని ప్రైవేటు విద్యా సంస్థల ఉపాధ్యాయుల పదవ్యవస్థలు అవిద్యా తంగానే ఉండి పోయాయని చెబుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇవ్వటానికి ప్రత్యేక పరీక్షి పెట్టకుండా సర్వీస్ రూలియంలేసన్ కోరకు నిర్వహిస్తే సరిపోతుందనే అభిప్రాయాన్ని అయన వెలిబుచ్చారు.

(శ)

విద్యార్థుల ఆధ్వర్యంలో కొత్త సాంస్కృతిక సంస్థ

హైదరాబాదు, అక్టోబరు 9:

హైదరాబాదులోని వివిధ కాలేజీల విద్యార్థుల ఆధ్వర్యంలో కొత్త సాంస్కృతిక సంస్థ చైతన్య అర్ట్ థియేటర్స్ ఆవిర్భవించింది. ఈ సంస్థకు ఈ నెల 10 న తేదీ పొద్దుకాలం 6-30 కి ప్రముఖ సినీ నటి శ్రీమతి జమున ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఈ సభ కార్యనాయకత్వం సభ ఆడిటోరియంలో జరగుతుంది. చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు మాదకొండారెడ్డి ఈ సంస్థకు అధ్యక్షులు. ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి శ్రీ కె.కె. రాజా కార్యదర్శి: రేపు జరిగే సభలో ఆస్థాన కవి డాక్టర్ దాశరథి, ప్రముఖ రచయిత శ్రీ రావూరి భరద్వాజ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యులు శ్రీ ముదిగొండ శివప్రసాద్ ప్రసంగిస్తారు

హక్కుకోసం పోరితే బుక్కనే లాగేసిన అధికారులు

మహబూబ్‌నగర్, అక్టోబరు 9:

శ్రీ బుర్రయ్య ఏనుగుణాబివృద్ధి కాలో క్యాజువల్ లేబరుగా పని చేస్తున్నాడు. అతడు ప్రభుత్వ నియమ ప్రకారం కూలీ ఇవ్వమని కోరాడు. వెట్టి చాకిరీ చేయనన్నాడు.

అధికారులు ఈ విషయం మనసులో పెట్టుకొని, అంధ్ర పత్రిక అతడు వెట్టి చాకిరీ గురించి వ్రాయించాడనే పాత అధికారులు అతనిని పని నుండి తీసివేశారు. అతడు తనకు న్యాయం జరుగాలని ప్రజా సంఘాలను మొర పెట్టుకొన్నాడు. (శం)

ప్రధాని పాతబస్తీలో పర్యటించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 9:

ప్రధాని శ్రీమతి గాంధి హైదరాబాద్ వచ్చినప్పుడు పాతబస్తీలో అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పర్యటించాలని యువజన కాంగ్రెసు (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ జి. నిరంజన్ ప్రధానికి తంతిద్వారా విజ్ఞప్తి చేశారు, ఆ ప్రాంతాలలో ప్రజలలో విశ్వాసం అలుముకొందని. కొందరు సుందరీ ప్రాంతాలకు తరలిపోతున్నారనియన పేర్కొన్నారు.

కడపజిల్లా తె. దే. (నాదెండ్ల) వర్గం సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 9:

కడపజిల్లా తెలుగుదేశం (నాదెండ్ల) కార్యకర్తల సమావేశం ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు కడపలో ఎర్పాటుచేసినట్లు మాజీమంత్రి. శాసన సభ్యుడు శ్రీ ఎం. రాంచుబిరెడ్డిఇక్కడ ప్రకటించారు. పార్టీ పునర్వ్యవస్థీకరణం అది తర అంశాలపై చర్చ జరుగుతుందనీ కార్యకర్తల సమావేశానికి హాజరు కావాలని అయన కోరినట్లు చేశారు. శ్రీ రామచుబిరెడ్డి శివతేది ఇక్కడనుండి బయలుదేరి కడపవెళుతున్నారు.

గ్రామాధికార్ల తొలగింపుతో కుంటుపడిన జమాబంది

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, అక్టోబరు 9 రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గ్రామాధికార్లనుతొలగించి నిర్మాత్మకరించి,మొత్తం వారందర్నీ ఒక్క కలంపోటుతో తొలగించిన తర్వాత, గ్రామ పరిస్థితులను అధికార్లు తెలుసుకునే అవకాశం పూర్తిగా పోయింది. భూమి శిస్తు వసూళ్ళు సంబంధించి గందరగోళం ఏర్పడింది. అధికార్లు అయా గ్రామాలకు వెళ్ళవద్దు పూర్తి గ్రామాధికార్లు వారికాకు గ్రామస్థులకు తెలిపే ఏర్పాట్లు చేసేవారు. ఇప్పుడు అధికార్లను పలకరించే దిక్కులేదని, ఒక అధికారి వాపోయారు ఇప్పటికైనా రద్దుకున్న గ్రామోద్యోగ వ్యవస్థను పునః నియమించడమో లేదా కొత్తగా గ్రామాధికార్లను పంపడమో ప్రభుత్వం ఆలోచిస్తోంది. కరువుపరిస్థితుల నుకరుంగా పలువురు ప్రత్యేకించి రాష్ట్రంలోని గ్రామాధికార్లను రద్దుచేయడం నిరసనం అర్థంచేసుకోవలసిన పరిస్థితి నిర్మాణమైంది. చివరకు లెక్కలు తయారు చేసి, కంప్యూటరుకు పంపాల్సిన శిస్తు వసూలు చేయగలిగారు. తొలగింపు జరిగిన గ్రామాధికార్లు రైతుల బాగోగు పట్టి కలు ఇవ్వకపోవడంతో ఆ వివరాలు తెలియక వసూలు చేయలేకపోయారు,

కుంటుపడిన జమాబంది

ఈసారి వసూలయిన భూమి శిస్తుకు జమాబంది సెప్టెంబరు 30లోగా జరుగవలసి వుంది. గ్రామాలవారీగా జరుగవలసిన ఈ జమాబందీకూడా కుంటుపడింది. ఉదాహరణకు ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో 269 గ్రామాలు వుండగా, ఇంత వరకు 120 గ్రామాలకు మాత్రమే జమాబందీ పూర్తి అయింది. భూమిశిస్తు 95శాతం వసూలైంది. వింతగా పూడి తాలూకాలో సెస్సులు మినహా శిస్తులేక పోవడంతో 110 గ్రామాలకు 70 గ్రామాలకు పైగా జమాబందీ జరిగింది. కాగా ఏలూరు తాలూకాలో 64 గ్రామాలకుగాను 20 గ్రామాలకు జమాబందీ జరిగిందితాడేపల్లిగూడెంతాలూకాలో 50 శాతం, తీపడోలు తాలూకాలో 60 శాతం గ్రామాలకు ఇంత వరకూ జమాబందీ పూర్తి అయింది.

ఈ డివిజన్‌లో 90లక్షల పాత బకాయిలు ఈ ఏడాది రూ. 80 లక్షల శిస్తుకు గాను మొత్తం 80 లక్షల వసూలు అయింది.

అనావృష్టి కారణంగా గ్రామాలలో పాడైపోయిన పంటల వివరాలను పరిగ్గా సేకరించి, జిల్లా అధికార్లకు తెలిపే నాథుడే లేనిపరిస్థితి ఏర్పడింది. అధికార్లు అయా గ్రామాలకు వెళ్ళవద్దు పూర్వ గ్రామాధికార్లు వారికాకు గ్రామస్థులకు తెలిపే ఏర్పాట్లు చేసేవారు. ఇప్పుడు అధికార్లను పలకరించే దిక్కులేదని, ఒక అధికారి వాపోయారు ఇప్పటికైనా రద్దుకున్న గ్రామోద్యోగ వ్యవస్థను పునః నియమించడమో లేదా కొత్తగా గ్రామాధికార్లను పంపడమో ప్రభుత్వం ఆలోచిస్తోంది. కరువుపరిస్థితుల నుకరుంగా పలువురు ప్రత్యేకించి రాష్ట్రంలోని గ్రామాధికార్లను రద్దుచేయడం నిరసనం అర్థంచేసుకోవలసిన పరిస్థితి నిర్మాణమైంది. చివరకు లెక్కలు తయారు చేసి, కంప్యూటరుకు పంపాల్సిన శిస్తు వసూలు చేయగలిగారు. తొలగింపు జరిగిన గ్రామాధికార్లు రైతుల బాగోగు పట్టి కలు ఇవ్వకపోవడంతో ఆ వివరాలు తెలియక వసూలు చేయలేకపోయారు,

కుంటుపడిన జమాబంది

ఈసారి వసూలయిన భూమి శిస్తుకు జమాబంది సెప్టెంబరు 30లోగా జరుగవలసి వుంది. గ్రామాలవారీగా జరుగవలసిన ఈ జమాబందీకూడా కుంటుపడింది. ఉదాహరణకు ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో 269 గ్రామాలు వుండగా, ఇంత వరకు 120 గ్రామాలకు మాత్రమే జమాబందీ పూర్తి అయింది. భూమిశిస్తు 95శాతం వసూలైంది. వింతగా పూడి తాలూకాలో సెస్సులు మినహా శిస్తులేక పోవడంతో 110 గ్రామాలకు 70 గ్రామాలకు పైగా జమాబందీ జరిగింది. కాగా ఏలూరు తాలూకాలో 64 గ్రామాలకుగాను 20 గ్రామాలకు జమాబందీ జరిగిందితాడేపల్లిగూడెంతాలూకాలో 50 శాతం, తీపడోలు తాలూకాలో 60 శాతం గ్రామాలకు ఇంత వరకూ జమాబందీ పూర్తి అయింది.

ఈ డివిజన్‌లో 90లక్షల పాత బకాయిలు ఈ ఏడాది రూ. 80 లక్షల శిస్తుకు గాను మొత్తం 80 లక్షల వసూలు అయింది.

అనావృష్టి కారణంగా గ్రామాలలో పాడైపోయిన పంటల వివరాలను పరిగ్గా సేకరించి, జిల్లా అధికార్లకు తెలిపే నాథుడే లేనిపరిస్థితి ఏర్పడింది. అధికార్లు అయా గ్రామాలకు

భారత విమానదళానికి కొత్త హెలికాప్టర్ గన్‌షిప్

న్యూఢిల్లీ, అక్టోబరు 9: భారత వైమానిక దళాలు సోవియెట్ ఆధునిక హెలికాప్టర్ గన్‌షిప్ (హింద్-డి) సంపాదించాయి. ఈ హెలికాప్టర్ గన్‌షిప్ పాలం విమానాశ్రయం లోని టెక్నికల్ విభాగంలో భారత వైమానిక దళ 52వ వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శనంగా విన్యాసాలు జరిపింది.

ఈ గన్‌షిప్‌లో ఎనిమిది మంది సైనికులు వుంటారు. 1275 బాంబులను దీనిలో వుంచవచ్చు. దీని వెనుకభాగంలో ఒక పెద్ద ఫిరంగి వుంటుంది. ఒక ప్రక్క వాలుగా టాంకు విధ్వంసక రాకెట్లు వుంటాయి.మరొక ప్రక్క ప్రత్యేక బాంబుల ప్రయోగానికి ఏర్పాట్లు వుంటాయి.

భారత వైమానిక దళానికి డిపెంబరులోగా మిగిలిన విమానాలు లభించగలవని ఆశిస్తున్నామని ఎయిర్ చీఫ్‌మార్షల్ ఎల్.ఎం. కత్రా చెప్పారు.

ఎం. బి.—25 రకం హెలికాప్టర్ గన్‌షిప్ అత్యాధునికమైనదని 'హాట్' కూడా భావించింది. భారత విమానదళ విన్యాసాలలో ఇతర యుద్ధ విమానాలమధ్య ఈ గన్‌షిప్ కూడా విన్యాసాలు జరిపింది. ఈహెలికాప్టర్లని సోవియెట్ దళాలు అవ విస్తృతంగా యుద్ధ చర్యలకు వినియోగించాయి. ఏ వైపువంటి ఎలాంటి ప్రమాదం వచ్చినా వైమానిక దళాలు ఎదుర్కోడానికి సిద్ధంగా వుండాలని ఎయిర్ చీఫ్ మార్షల్ కోరారు. ఆధునిక యుద్ధ సామగ్రి కోసం కృషి కొనసాగుతూనే వున్నదన్నారు.

ఈ సందర్భంలో విమానదళ సిబ్బందికి 14 రాయి సేవ పతకాలను, 24 విశిష్ట సేవా పతకాలను బహూకరించారు.

కావలెను

ఉపాధ్యాయులు కావలెను

ప్రతిభా నికేతన్, వసతి విద్యాలయము, మూడాపురం, విజయవాడ-520004.

10వ తరగతి వరకు గణితశాస్త్రము, ఫిజికల్ సైన్స్ మరియు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ బోధించుటకు బి.ఇడి. ట్రైనింగ్ పొందిన వారు కావలెను.

మాచవలు: 1) హాస్టల్‌లో ఉండి పనిచేయాలి. 2) ఉచిత భోజనవసతిసౌకర్యము ఇచ్చి నెలకు జీతము రు.350ఇవ్వబడును. 3) పురుషులు మాత్రమే దరఖాస్తుచేయాలి. 4) పోస్టు గ్రాడ్యుయేట్స్ బి.ఇడి. కాని వారు కూడా అప్లై చేయవచ్చు. 5) అక్టోబరు 20వతేదీలోగా స్వంతదస్తూరితో దరఖాస్తుచేయాలి.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

బెంగళూరు వద్ద ఆర్ & డి ఎస్టాబ్లిష్‌మెంట్లకుగాను వివాహ వసతి (దళ-II) పైవు-III, IV మరియు V లను నిర్మించుటకుగాను తగిన అర్హతగలిగి చెందిన అమోదిత కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులను చీఫ్ ఇంజనీర్ (పాలెట్స్) ఆర్ & డి వెస్ట్, సికింద్రాబాదు-500003 వారికి చేర

పత్రికా స్వాతంత్ర్యం వాక్ స్వాతంత్ర్యం ముప్పు తెచ్చేవిగా ఉండకూడదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 9: "సిక్కిం పై భారతదేశం దురాక్రమణ చేసింది కొన్ని పత్రికలు, కొందరు వ్యక్తులు ప్రచారం చేయడం దురదృష్టకరం, ఇటువంటి ప్రచారం విదేశీయులు, విదేశ పత్రికలే చేస్తే మనం అర్థం చేసుకోవచ్చు. కాని ఇటువంటి భారత వ్యతిరేక ప్రచారం భారత పత్రికలూ, భారతీయ వ్యక్తులే చేయడం దురదృష్టకరం" అని సిక్కిం గవర్నర్ శ్రీ కోవ ప్రభాకరరావు విమర్శించారు. గవర్నర్ శ్రీ ప్రభాకరరావు విశాఖపట్నం విచ్చేసినందుకుగాను విశాఖవ్యూనివర్సిటీ కాంగ్రెస్ మేయర్ శ్రీ ఎస్. ఎస్. ఎన్. రెడ్డి గవర్నర్ దంపతుల గౌరవార్థం అక్టోబర్ 3న ఒక సత్కార సభ ఏర్పాటు చేశారు.

సిక్కిం గవర్నర్ శ్రీ ప్రభాకరరావు ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "సిక్కిం రాష్ట్రం దాని సార్వభౌమత్వం కలిగిన స్వతంత్ర దేశం. భారతదేశం దేశ రక్షణకై ఇది చాలా కీలకమయిన ప్రదేశం. ఈ ప్రదేశం మన పొరుగు దేశాల ఆధీనత్వంలోకి వెళ్లితే ఒకదేశానికి ముప్పు వాటిల్లుతుంది. సిక్కిం మనదనుకుంటే భారతదేశంలో భాగం. బ్రిటిషువారు భారత దేశంలోనికి వచ్చి రోజులలో భారత దేశంలో స్వదేశ సంస్థానాల "వరంజర్ లవ్ ప్రిన్సెస్"లో సిక్కిం రాజుకూడా సభ్యుడుగా వుండేవారు. బ్రిటిషువారు తయారు చేసిన ప్రతిపాదనలోనూ సిక్కింని భారతదేశంలో భాగంగా చూపించడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక స్వదేశ సంస్థానాలే అనేక మార్పులు వచ్చాయి. సిక్కిం లో కూడ ప్రజా ఉద్యమం ప్రారంభం అయింది. ఒక మార్పు సిక్కిం రాజు "చోగ్యాల్" నేపాల్ వెళ్లిన సందర్భంలో అక్కడ పత్రికా విలేకరులకు కలిసి "భారతదేశం సిక్కింపై దురాక్రమణ సాగించింది" అని ప్రకటించారు. తరువాత రాజు చోగ్యాల్ తిరిగి సిక్కిం రాగానే ప్రజలు ఆయన వెంటపడి చెప్పులు వర్షం కురిపించారు. ప్రజల నిర్ణయం ప్రకారం ఈ సంస్థానం భారతదేశంలో విలీనం చేయబడింది" అని శ్రీ ప్రభాకరరావు అన్నారు.

విశాఖపట్నం అభివృద్ధిని ప్రస్తావించి శ్రీ ప్రభాకరరావుఇలా అన్నారు: "విశాఖపట్నం మహానగరంగా విస్తరిస్తోంది. ఈ శతాబ్దాంతానికి అటు అనకాపల్లి ఇటు విజయనగరం విశాఖపట్నంలో విలీనం అయ్యే అంతగా విస్తరించవచ్చు. అక్టోబరు 2 నుంచి 9 వరకూ సిక్కింలో శలవలు, కనక సింహాచలం, ఆరసవిల్లి, శ్రీ కూర్మం క్షేత్రాలు దర్శిద్దామని ఇక్కడికి వచ్చాను" అని ఆయన అన్నారు. సభలో ప్రభాకరరావుని, వారి సతీమణి శ్రీమతి పద్మావతి దేవిని మాతృ వస్త్రాలు బహూకరించి సన్మానించారు. విశిష్ట సేవలు చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. కె. ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీవి. రామచంద్రయ్యలని గవర్నరు శ్రీ ప్రభాకరరావు "బాలాజీ" పతకాన్ని అలంకరించి గౌరవించారు.

విశాఖ మేయర్ శ్రీ ఎస్. ఎస్. ఎన్. రెడ్డి గవర్నరు శ్రీ కోవ ప్రభాకరరావుకి అభినందన పత్రం సమర్పించారు. శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ ప్రభాకరరావు రాజకీయవేత్త, మాత్రమే కాదు, ఉత్తమ రంగస్థల నిపుణుడు కూడా. సినిమాలు మంచి విరమించుకుంటే వుండే వుంటే ఈపరికి పెద్దవాడుగా అయి వుండేవారు! (సభలో కరతాళ ధ్వనులు) అసెంబ్లీ స్పీకర్‌గా గవర్నరుగా కూడా మంచి పేరు తెచ్చుకున్నారు" అని ప్రశంసించారు. స్థానిక ప్రేమ సమాజం చేస్తున్న విశిష్ట సేవలని మెచ్చుకుంటూ, కార్పొరేషన్ యు.సి.డి. ప్రాజెక్టు తరపున రు. 10116లు వీరార్పాటు మేయర్ శ్రీ రెడ్డి సభలో ప్రకటించారు.

సమావేశ ప్రారంభంలో గవర్నరుని, పట్టణాని శ్రీ జి. అచ్యుతరావు, రాజ్ పరిచయం చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. అప్పాస్వామి, మాజీమంత్రి శ్రీ ఎస్. అల్వాదాస్, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ శ్రీ ద్రోణం రాజు సత్యనారాయణ, రాష్ట్ర బి. జె. పి. అధ్యక్షులు శ్రీ పి. వి. రమణరావు, శ్రీ జి. యెల్లాప్రగడరావు సిక్కిం గవర్నరు శ్రీ ప్రభాకరరావుని అభినందిస్తూ ప్రసంగించారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయరు శ్రీ వల్లా సూర్యనారాయణ వందన సమర్పణ గావించారు.

కాంగ్రెసు - బి. జె. పి. మిత్రబృందం

ఒకనాటి కాంగ్రెసునాయకుడు, ప్రస్తుతం సిక్కిం గవర్నరు అయిన శ్రీ కోవ ప్రభాకరరావు విశాఖ విచ్చేసిన సందర్భంగా, స్థానిక బి. జె. పి. — కాంగ్రెసు నాయకులు మిత్రబృందంగా ఏర్పడి సభని ఏర్పాటు చేసారు. హైదరాబాదులో బి.జె. పి. మిత్ర కూటమి భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎవరూ ఈ సభలో పాల్గొనలేదు. హైదరాబాద్‌లో శ్రీఎన్.టి.రామారావు వివరణలో, ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకు పోసుకున్న బి. జె. పి. — కాంగ్రెసు పార్టీవారూ విశాఖ సభలోఎంతో మైత్రీపూర్వకంగా పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని పరికించిన ప్రేక్షకులు చాలా మంది "మన ప్రజలు ఎంత అమాయకులు!" అనుకున్నారు.

రావ్. లీలా ఊరేగింపుపై కాల్పులు

లక్నో, అక్టోబర్ 9:

అమరోహ జిల్లా మనాధ్‌పుర్ పట్టణంలో రామ్ లీలా ఊరేగింపుపై రాళ్లు విసరడం, కాల్పులు జరపడంవల్ల ఆ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

బస్తీ జిల్లా తేరిబజార్‌లో దర్గాపూజ ఊరేగింపుపై బాంబు విసరడంవల్ల ఒక్కడుకూడా ఉద్రిక్తత నెలకొన్నది.

ఈ రెండు సంఘటనల్లో ఒక వ్యక్తి మరణించాడు. ఎనిమిదిమంది గాయపడ్డారు.

మనాధ్‌పుర్ లో రాళ్ళు విసిరినందున పలువురు పోలీసులు కూడా గాయపడ్డారు.

"ఇందిరా గాంధీ వ్యతిరేకిని కాదు"

రాయపూర్, అక్టోబర్ 9:

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గాంధేయ విలువలకు వ్యతిరేకి అని భావించడం తప్పని మహాత్మా గాంధీ మనుమడు, నిర్మాణ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ కానూ గాంధీ అన్నాడు.

విశాఖకి గాంధేయ పంథా అనుసరించడానికి ఆమె కాయకల్పులా ప్రయత్నిస్తూ వున్నారని ఆయన రాయపూర్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ చెప్పాడు.

గ్రామాలలో స్వావలంబన తత్వం పెంపొందించడంలో గాంధేయ కార్యక్రమాలు విజయం సాధించాయని శ్రీ కానూ గాంధీ అన్నాడు.

స్కాలర్‌షిప్‌ల కోసం కోటి రూపాయలు మంజూరు

హైదరాబాద్, అక్టోబర్ 9:

మెట్రిక్యులేషన్‌కు పైబడిన తరగతులు చదివిన పేద బడిన తరగతుల విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లక్రింద 84.86 సంవత్సరానికి ఒక కోటి రూపాయల అదనపు గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

పేద తరగతులకు చెందిన హాస్టళ్ళలోని 10 నుంచి 200 మందికిపైగా విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుతుందని పత్రికా ప్రకటనలో తెలిపింది.

శాసనసభల ఎన్నికలుండవు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9:

జూన్‌తో గడువు ముగిసే తొమ్మిది శాసనసభలకు వచ్చే డిసెంబరు, లేదా జనవరిలో లోక్‌సభతోపాటు ఎన్నికలు జరిపే ప్రసక్తి లేదని ఎన్నికల కమీషన్ కార్యదర్శి శ్రీ కె. గణేశన్ స్పష్టం చేశారు.

ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్ర శాసనసభల పదేళ్ళ గడువు వచ్చే జూన్‌తో పూర్తవుతుంది.

తేయాకులో కేన్సర్ నిరోధక పదార్థం

న్యూఢిల్లీ (యుపిఐ) అక్టోబర్ 9: పచ్చి తేయాకులోని ఎపిగాలోకేట్ అనే విటమిన్ రసాయనం రసాయనం టి. టి. ఎం. అని పిలిచే అక్షరాలలో అంటారు. పదార్థం పుట్టుకురావు వ్యాధి నిరోధించటంలో ఉపయోగకరం కాగలదని సెంట్రల్ కేన్సర్ సంస్థకు చెందిన ఒక అధ్యయన బృందం తెలియజేసింది.

ఇండియన్ కేన్సర్ అసోసియేషన్ వారి 43వ సమావేశంలో ఈ బృందం ఆ విషయం తెలియజేసింది.

భారత్‌లో తయారైన పచ్చి తేయాకు మార్కం ఒక 100 గ్రాములు తీసుకుని దానినుంచి 28.9 గ్రాములు టి.టి.ఎం. తీశారు. దానిని పుట్టుకురావు వ్యాధి గల ఎలుకలకు వాడి ప్రయోగం చేసి చూశారు. ఆ ప్రయోగాల ఫలితంగా పుట్టుకురావు వ్యాధి సంబంధమయిన కణాల పెరుగుదలను కూడా టి. టి. ఎం. అనే పైన పేర్కొన్న పదార్థం నిరోధించగలదని అభ్యుదయంలోని ఒక పరిశోధకుడు చెప్పారు.

ప్రతిరాష్ట్రంలో వైద్యవిశ్వవిద్యాలయం

కొచ్చిన్, అక్టోబరు 9: ప్రతి రాష్ట్రంలోను ఒక వైద్య విశ్వవిద్యాలయం నెలకొల్పాలని మహారాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ లతీఫారావు నేడు విజ్ఞప్తి చేశారు.

'వైద్య విద్యపై' శేరన్ స్టడీస్ సంస్థ ఏర్పాటుచేసిన ఒక సదస్సుకు ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. అనేక వైద్య కళాశాలలను కలిగివున్న విశ్వవిద్యాలయాలు వైద్య విద్యను ఒకే కాలంలో నిర్వహించటం, క్రమబద్ధం చేయటం, పర్యవేక్షించటం కష్టతరమని ఆయన అన్నారు.

మొత్తం బడ్జెట్‌లో 2 శాతం మాత్రమే వైద్య విద్యకు కేటాయింపు ఉన్నందున బడ్జెట్ కేటాయింపులో దాని పెంపుదల విషయమై పరిశీలించేందుకు, భారత వైద్య సంఘం (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) అధ్యక్షుడుగా కూడా ఎన్నికయిన డాక్టర్ రావు భక్కడుకు ఎన్నికైనారు.

కేరళ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వి. కరీం ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. దేశంలో వైద్య విద్య అసంతృప్తికరంగా ఉందని, దానిని బాగుపరచవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. ఈ శతాబ్దాంతంలోపు ఆరోగ్య విషయమై మనదేశం లక్ష్యాన్ని సాధించాలంటే ఇది అవసరమని ఆయన అన్నారు.

అంతరిక్ష రక్షణ వ్యవస్థపట్ల ఐరోపా దేశాల అనాసక్తి

లండన్, అక్టోబర్ 9

అమెరికా తాను రూపొందించిన అంతరిక్ష రక్షణ వ్యవస్థను (స్టార్ వార్స్ డిఫెన్స్ సిస్టమ్) అంగీకరించవలసిందిగా పశ్చిమ ఐరోపాలోని తన మిత్ర దేశాలను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నది. అయితే ఈ మిత్ర దేశాలు మాత్రం ఆ వ్యవస్థను అంగీకరించటానికి సుముఖంగా లేనట్లు కనిపించడంలేదు.

స్టార్ వార్ వ్యవస్థలో అంతరిక్షంలోని ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రాలనుండి రష్యా బోదిలాస్త్రాలు కేంద్రంపై అనుకున్న క్షణాన అత్యంత శక్తివంతమైన కిరణాలను ప్రసరింపచేసి ధ్వంసం చేయవచ్చు. దీనికితోడు భూమిపైకి మిసైలు విధ్వంసక వ్యవస్థ కూడా ఏర్పాటు చేయబడుతుంది.

ఈ వ్యవస్థను అధ్యక్షుడు రీగన్ గత మార్చిలో పూనుకోవడమే కాకుండా ఆధ్యక్షుడే దీనికి మద్దతు ఇచ్చి ఒక సంఘం ఈ వ్యవస్థను మొదట పశ్చిమ ఐరోపాలో ఏర్పాటు చేయాలని సూచించింది. ఆ తర్వాత ఈ వ్యవహారంపై అమెరికా పశ్చిమ ఐరోపా దేశాలతో సరస్వర చర్చలు ప్రారంభించింది.

ఈ వారం ఇటలీలో జరుగనున్న నాటో అణు ప్రణాళిక బృందం సమావేశంలో ఈ విషయం చర్చకు రానున్నది.

అయితే అంతరిక్షంలో ఆయుధాల పోటీవల్ల ఎదురయ్యే ప్రమాదాలను గురించి పశ్చిమ ఐరోపా దేశాలు వివరీతంగా భయపడుకున్నాయి. అంతరిక్ష ఆయుధీకరణ ప్రతిపాదనవలే విరమించుకోవాలని అగ్రరాజ్యాలను వత్తిడి చేస్తున్నాయి.

ఉపగ్రహవిధ్వంసక ఆయుధాలను వదిలివేయడం యుద్ధానికి ఒప్పందం జరగాలని తొడ ఈ దేశాలు కోరుతున్నాయి.

ఇనుము తెర కివతలివాడు స్టార్ వార్ వ్యవస్థను నెలకొల్పితే అవతలి వాడు కూడ అంత ఏదీ చేయటానికి పూనుకోగలడనీ, వారి వీరి పరోక్షదేశంతో అంతరిక్షం ఒక భయానకమైన యుద్ధరంగంగా మారిపోగలదనీ బ్రిటిష్ ప్రధాని థాచర్ హెచ్చరించారు.

అంతరిక్ష ఆయుధాల పోటీ నాటో అస్తిత్వాన్నే దెబ్బతీయగలదని నాటో దేశాలు భయపడుతున్నాయి. అగ్ర రాజ్యాలు రెండూ అణుయుద్ధ ఆయుధాలను పెంపొందించుకుంటుంటే ఐరోపా యావత్తు అణుయుద్ధ రంగంగా పరిణమిస్తుందని ఆందోళన చెందుతున్నాయి.

అంతరిక్ష సైనిక వ్యవస్థలను తీవ్రంగా పరిమితం చేయాలన్న ప్రెంచి ప్రతిపాదనతో ఈ ఆందోళన వ్యక్తమౌతున్నది.

అమెరికా తన ప్రతిపాదనను అంగీకరించకపోవడం వలనే ఐరోపాదేశాలను వత్తిడి చేస్తున్న స్టార్ వార్ ఆయుధాల పాలిటికి రిహార్సాలను మాత్రం ఆదేశాలకు చెప్పటానికి యివ్వగలిగింపటం లేదు. అణుయుద్ధ ఆయుధాల పాలిటికి రిహార్సాలు తెలుసుకోవాలని మిత్ర దేశాలు కోరుతున్నాడు.

మహబూబ్‌నగర్ జిల్లాలో మిగులు భూమి ఇంకా పంపిణీ కాలేదెందుకు?

మహబూబ్‌నగర్, అక్టోబర్ 9:

ఇప్పటికీ మహబూబ్‌నగర్ జిల్లాలో కలిపి మరుగు 1400 ఎకరాల భూమిని సీలింగ్ క్రింద స్వాధీనం చేసుకున్నా ఈనాటివరకు 547 ఎకరాల 73 సెంట్ల భూమిని 449 కుటుంబాలకుగాను 194 మంది హరిజనులకు, 67 మంది గిరిజనులకు, 168 మంది బి.సి.లకు 20 మంది అధికంగా వెనుకబడిన వారికి పంపిణీ జరిగినట్లు తెలుస్తున్నది. కోర్టు కేసు ఉండడము మూలాన 270 ఎకరాల సర్టిఫికెట్లు గల వారికి ఇవ్వడం జరుగలేదని 852.73 ఎకరాల భూమిలో సుమారు 100 ఎకరాల భూమి సేద్యానికి పనికి యోగ్యమైనదిగా ఉందని సీలింగ్ కార్యాలయంలోని లెక్కలు తెలియ చేస్తున్నాయి.

అయినప్పటికి ఇక్కడి భూములు వంట విలువలను బట్టి ఎంటు ఎంటుకు ఎంటెరు అన్నమాన్నట్లుగా ఒక్కో కుటుంబానికి 5 ఎకరాల ఇవ్వడంలో రైతు కుటుంబానికి అగిన పని కాస్త అందుకోలేదు. కనీసం కుటుంబానికి పదెకరాల వరకు భూమిని లేని రైతులకు భూమిని ఇవ్వనే అందులో ఒక రకం ఎంట గార్ రోజా కొంత ఆదాయం చేకూరుతుంది వంటలను పండించి పిల్లలను కలిగిస్తే అదిస్తే భూమి పచ్చిన పలం రైతు జీవితాన్ని అదుకొన్నట్లుగా ఉంటుందని పరిశీలకులు అంటున్నారు. ప్రభుత్వం ఇది పరిశీలించాలని వారంతరూ కోరుతున్నారు. (కం)

హరిజనుల ఇండ్లపై భూస్వామ్యవర్గాల దాడి

హైదరాబాదు, అక్టోబరు 9:

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం తాలూకా, కొత్తపల్లి గ్రామంలో భూస్వాములు ఒక చిన్న సంఘటనను సాకుగా తీసుకొని, రాజకీయాలలో తమకు సహకరించడంలేదన్న కోపంతో పగసాధింపు తర్యగా ఈ నెల 4వ తేదీన ఇక్కడి హరిజన, వెనుకబడిన తరగతుల వారి ఇండ్లపై దాడి చేసి, దౌర్జన్య కాండ జరిపారని పౌర స్వేచ్ఛా సంఘం హైదరాబాదునగర కార్యవర్గ సభ్యుడు శ్రీ పుట్టగుంట నుంచి రట్యా ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ సంఘటనల్లో ఎన్నో ఇండ్లు తగులబడి పోయాయి ఒక వ్యక్తి మరణించాడు. శ్రీ సుందరయ్య ఈ గ్రామంలో పర్యటించి వచ్చారు.

తొలుత ఒక టీ దుకాణంపై భూస్వాములు దాడి చేసి, దానిని తగులబెట్టారని, ఒక పేద హరిజనుడు అర్థరాత్రి అతనిని మంటల్లోకి నెట్టి వేశారని, అతడు మరణించాడని గ్రామ ప్రజలు తమకు చెప్పినట్లు ఆయన పేర్కొన్నాడు.

దొర్జన్య కాండలు అనేక మంది పేద ప్రజల ఇండ్లపై దాడిచేసి, వాటికి నిప్పంటించారని, ఇంట్లో ఉన్న సామాగ్రిని బయటకు విసిరేశారని, భయాందోళనలు సృష్టించారని ఆయన అన్నాడు

ఈ గూండాల దౌర్జన్యం కారణంగా రెండు, మూడు గంటలపాటు గ్రామ ప్రజలు భయకంపితులయ్యారు. భయంతో కొన్ని కుటుంబాలు ఆ గ్రామం వదిలి వెళ్లిపోయాయి.

భూస్వాముల అరాచకాలను అరికట్టేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని, ఈ దౌర్జన్యాలకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించి, నిజాన్ని బయట పెట్టడానికి సత్యాన్వేషణ సంఘాన్ని నియమించాలని శ్రీ సుందరయ్య కోరారు.

రాపంలో సూడియో నిర్మాణానికి ఈ ఏడాది 40 కోట్ల కేటాయింపు

అదోని, అక్టోబరు 9:

రాష్ట్రంలో ఒక స్టూడియో, రెండు రికార్డింగు రూములు నాలుగు ఎడిటింగు రూములు, ఒక డబ్బింగు రూము, ఒక ఫిల్మ్ లాబరేటరీ నిర్మాణానికి 40 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించినట్లు పౌర సంబంధ, సాంస్కృతికశాఖ కమీషనరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఇక్కడ తెలిపారు.

వీటి నిర్మాణం నైజీరియా వారి సహకారంతో చేపట్టడం జరుగుతుంది. రు. 40 లక్షలు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్. ప్రజలనేటు వారి ఒక కోటి రూపాయల పెట్టుబడి ఉండాలదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో సినిమాహాల్లు కట్టుకోడానికి నాలుగు లక్షల రూపాయల రుణ సౌకర్యము కలుగ చేయడం జరుగుతుంది. ఫిలిం డెవలప్‌మెంటు కార్పొరేషన్ విభాగాలు, టి.డి.డి. సహకారంతో అడిటోరియంలు నిర్మించాలన్న ప్రతిపాదనలు పున్నా ఈ పథకం మధ్యలో ఆగిపోయిందని, దానిని పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నాడు.

ప్రతి జిల్లా కేంద్రంలోను ఒక కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, అందుకు 28 నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు కాగలదని. ప్రజలు స్థలమూ, పిల్లాలు ఇస్తే అమా ప్రాంతాలలో ఈ కాంప్లెక్సుల ఏర్పాటుకు ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుందని, వీటిలో పిలిం సొసైటీ, సంగీత తరగతులు, తదితరాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం విజయవాడ, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఈ కాంప్లెక్సుల నిర్మాణం జరుగుతున్నదని. కొత్తగా చిత్తూరు, మచిలీపట్నం, కాకినాడ, అమ్మంలలో చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, వీటికి ఆంధ్ర భారతి పథకం వ్యవస్థీకరించి వీటిలో యువక కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వం తరపున సాంస్కృతిక కార్యక్రమాలు, ఫిలిం లైబ్రరీ లాంటి ఏర్పాటు చేస్తారని, తిరుపతి, విశాఖపట్నాలలో రీజనల్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్లు ఈ నెల అక్టోబరులోగా ప్రారంభం అవుతాయని ఆయన అన్నాడు. ప్రతి జిల్లాకు ఒక పబ్లిసిటీ వ్యాన్ ఏర్పాటుకు ఒక కోటి రూపాయలు మంజూరు చేశామని, తద్వారా 23 పబ్లిసిటీ వ్యానులు, 16 మోటార్లు కొనుగోలు చేయడం జరుగుతుందని అందుకుగాను బడ్జెటులో ఎక్కువ మొత్తం కేటాయించట్లు, తద్వారా కార్యక్రమాలు విస్తృతం చేయడం జరుగుతుందన్నాడు.

జిల్లాలలోని విశేషాలను ఆ జిల్లాలలోనే పర్యటనకు ఏర్పాటు చేస్తూ, ఆ జిల్లాకు సంబంధించిన సమాచారాలు తెలుసుకొనేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

కమీషనర్ వెంట కర్నూలు జిల్లా పౌర సంబంధాధికారి శ్రీ సుభాష్, డిప్యూటీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఉన్నారు. (కం)

మంత్రి పదవులకు ఎదురుచూడటంకన్న పార్టీ పటిష్టతకు పాటుపడటం మేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 9:

తెలుగుదేశం పార్టీ (ఎన్.టి.ఆర్) ఉపాధ్యక్షుడు పెద్ద సిద్ధాంతాన్ని ఎదుర్కొని ఎంతోకాలం కాలేదనే, అందులవల్ల ఇటు నాయకత్వాన్ని, పార్టీని దృష్టిలో పెట్టుకొని, ఎం.ఎల్.ఎలు అందరూ మంత్రి పదవుల కోసం ఎదురు చూడటం కంటే, పార్టీ పటిష్టత కోసం పాటు పడాలని, కడప జిల్లాకు చెందిన నలుగురు తె. దే. ప్రముఖులు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ ఎం.వి. రమణారెడ్డి (ఎం.ఎల్.ఎ) శ్రీ ఎస్. పాలకొండ రాయుడు, కోడూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. నారాయణయ్య, జిల్లా తె.దే. (ఎన్.టి.ఆర్) పార్టీ కార్యదర్శి శ్రీ సి. రామచంద్రయ్య ఆ ప్రకటనపై సంతకాలు చేశారు. మంత్రివర్గ విస్తరణ గురించి జరుగుతున్న ప్రచారాలను వారు ప్రస్తావించి, ఇటీవల శ్రీ ఎన్.టి. రామారావు కడప జిల్లాకు వచ్చినప్పుడు వారు ఇచ్చిన హామీ అన్ని కష్టాలను దూరం కొని, నిజాయితీ అన్ని కష్టాలను దూరం కొని, నిజాయితీనందువల్ల, 147 మంది ఎం.ఎల్.ఎలలో ప్రతి ఒక్కరూ పదవికి అర్హులే ని భావించడంలో తప్పు లేదని పేర్కొన్నారు.

అయితే పదవికోసం పార్టీని బలహీనపరచడంగానీ, ముఖ్యమంత్రికి మనసికి కలిగించడంగానీ జరుగుతుందని, అక్కడ కోసం ప్రత్యేకవర్గం ఇంకా కాపు కొనే వుందనీ కాపున ప్రతిఒక్కరు పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ వారు కోరారు.

7వ అఖిల భారత వంశీ నాటిక పోటీ

వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత స్థాయి నాటిక పోటీలు నవంబరు 28,29 తేదీలలో రవీంద్ర భారతిలో జరుగుతాయని వంశీ రామరాజు తెలియ చేశారు.

పాల్గొన దలచిన నాటికలు అక్టోబరు 20వ తేదీ లోగా చేయవలసి ఉంటుంది. ఉత్తమ నాటికకు రూ. 1,116 నగదు బహుమతి దక్కి అక్కినేని రోలింగ్ షీల్డు ద్వితీయ నాటికకు రూ. 840 నగదుబహుమతి అంబటిదేవి రోలింగ్ షీల్డు, ఉత్తమ దర్శకులకు రూ. 116 మాదిరెడ్డి సులోచన రోలింగ్ షీల్డు ఉత్తమ నటుడికి రూ. 116 కె. విశ్వనాథ్ రోలింగ్ షీల్డు, ఉత్తమ నటుడికి కొకా రామారావు రోలింగ్ షీల్డు ఎన్నికైన ప్రతి నాటికకు రూ. 600 నగదు బహుమతి ఇస్తారు.

పూర్తి వివరాలకు వంశీ ఆర్ట్స్ థియేటర్స్, వంశీ మోడల్ స్కూల్ కర్నూల్ అబ్బయ్య గారి నలకుంట, హైదరాబాద్ వారిని సంప్రదించవలసిని శ్రీ రామరాజు తెలిపారు.

అల్సర్ మరియు క్యాన్సర్‌ను

విజయవంతంగా నివారించేది — కార్సినాం

కన్‌సల్టేషన్ ఫీజు రు. 15/-. మాత్ర ఒకటికి రు. 15/- డయాగ్నసిస్ మరియు మామూలు స్థితిలో గల పేద క్యాన్సరు రోగులకు మందులు ఉచితముగా ఇవ్వబడును.

డా॥ అబ్దుల్ హకీం ఖాన్, L.M.H., అల్వార్ & క్యాన్సర్ క్లినిక్,

కాక్ ఐస్ క్రీం దగ్గర్లోని పెట్రోల్ పంపుకు ఎదురుగావున్న లేన్, నాంపల్లి, హైదరాబాదు — పి. సి.

KHAN & SONS

"గాంధీ జయంతి సందర్భమున ప్రత్యేక రిబేటు"

ఆధునికమైనవి
మరియు
అధునాతనమైనవి

* ఖాదీ రిబేటు 25%
(20-9-84 నుండి 30-10-84 వరకు)
* సిల్కు రిబేటు 10%
(26-9-84 నుండి 23-10-84 వరకు)
* ఉన్ని వస్త్రములపైన కలదు

ఖాదీ

* అందమునకు
* ఆకర్షణకు
* సౌఖ్యమునకు

హాయికి పేరెన్నిక గన్నది

ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ వారిచే ధృవీకరణ పొందిన
'ఖాదీ భవన్' లేదా 'ఖాదీ భండారులను' సందర్శించండి.

సరసమైన ధరలకు అన్ని రకముల ఖాదీ వస్త్రములు లభించును. మేలైన ఖాదీ వస్త్రములను ఎన్నుకోండి.

ఎ.జి. ఆఫీసు రంజని కుందుర్తి అవార్డు

హైదరాబాదు, అక్టోబరు 9:

ఎ. జి. ఆఫీసు సాహితీ సమితి — రంజని సంస్థ రంజని కుందుర్తి అవార్డు సామాజిక స్పృహ కల వచన కవితా వివరణకు రు. 116/- నగదు ఇస్తారు. ఒకరు ఎన్ని కవిత లయినా పంపవచ్చు. అయితే కవిత 30 పంక్తులకు మించరాదు. కవిత మీద రచయిత(త్రి) పేరు రాయకూడదు. విధిగా హామీపత్రం చేర్చాలి.

హైదరాబాద్ బజార్

కార్పొరేషన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 42714
తయారు GANESH & CO.
అబిడ్స్ రోడ్, హైదరాబాద్.
ఫోన్: 32861
సుల్తాన్ బజార్
ఫోన్: 41587

అధునికమైన డిజైన్లలో గాంగ్రేటింగ్ కార్డులకు దర్శించండి &
హోల్ సేల్ రేట్లపైన ఎగుమతి చేసుకోండి.
పి. వెంకటస్వామి & సన్స్
నైపుణ్యం & పేపర్ మర్చంట్స్
అబిడ్స్ రోడ్, హైదరాబాదు.
ఫోన్ 34564

Beautiful FURNISHING fabrics
and Household linens
For good home keepers
S.U. BULCHAND & Co
124, Mahatma Gandhi Road.
Secunderabad. P.P. Phone: 76386
BAM/SU 28/84.

SALE
గరికొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది
మొదటి వార్షికోత్సవ
అమ్మకం
1984 అక్టోబరు 13 వరకు
30% అసలైన డిస్కౌంటు
ఈ క్రింది వాటిపై
ప్రత్యేకమైన చందేరి
సిల్క్ & కలకత్తా
ప్రింటెడ్ చీరలు
SAREE PLAZA
టెలిఫోన్ భవన్ ఎదుట, సైఫాబాదు, హైదరాబాదు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షనామ సం. ఆశ్వయుజ బ. పాడ్యమి : బుధవారం

1984వ సం. అక్టోబరు 10 : బుధవారం, బ. పాడ్యమి : భార్గవి, రేవతి : సా. 7.09, శేషవర్జ్యం: 7.28 వరకు.

1984వ సం. అక్టోబరు 11 : గురువారం, బ. పాడ్యమి : ఉ. 7.52, అశ్విని : ఉ. 9.58, వర్జ్యం: సా. 5.30 మొదలు 7.17 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. ఆశ్వయుజ బ. పాడ్యమి : బుధవారం

ప్రతిపక్షాల ఐకమత్యం

ప్రతిపక్షాలమధ్య ఐకమత్యం పరతులతో సాధించటం సరి కాదని మాజీ ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు. ఐకమత్యం నిజంగా రావాలి కాని అతుకుల బొంత పనికిరాదని ఆయన పత్రికా విలేఖరులతో అన్నారు. వివిధ రాజకీయ పక్షాల మధ్య ఒప్పందాలు సిద్ధాంతాలకి విరుద్ధంగా జరుగరాదని ఆయన అభిప్రాయం. లోకదళం నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ ప్రతిపక్షాలన్నీ ఒకే జెండాతో, ఒకే చిహ్నంతో కలిసి ఎన్నికలలో పోటీ చెయ్యాలని అన్నారు. శ్రీ దేశాయ్ ఇదంతా అనవసరం అనుకుంటున్నారు. భారతదేశంలో అన్నిరకాల వైవిధ్యాలతోబాటు రాజకీయ పక్షాల విషయంలో సైతం కావలసినంత వైవిధ్యం ఉంది. ఈ వైవిధ్యానికి ఎక్కువగా వ్యక్తిగత విభేదాలే కారణం అంటే సత్యదూరం కాదు. ఈ రకం వ్యక్తులతో విసిగిపోయినవారికి కొత్తగా ఉద్భవిస్తున్న రాజకీయవాదుల ధోరణి ఆశాజనకంగా ఉన్నదా అంటే అదీ లేదు. శ్రీమతి గాంధీ నాయకత్వాన్ని స్వీకరించిన రాజకీయపక్షంలో తిరుగుబాటులు కనిపించవు కాని, అందులో పోట్లాటులకి ఏమాత్రం కొదవ లేదనవచ్చు. కాంగ్రెసు (ఐ), అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం, తెలుగుదేశం, లోక్‌దళ్ పార్టీలు వ్యక్తులమీద ఆధారపడే రాజకీయ పక్షాలు. వాటికి ఆధారాలుగా ఉన్న వ్యక్తులు లేకపోతే అవి నిలవలేవు. ఇది ఒక రకంగా లక్షణం కానేకాదు. ఎవరు ఉన్నా లేకపోయినా పెద్ద రాజకీయపక్షాలు కొనసాగగలగాలి. శ్రీ చరణ్ సింగ్ వంటి రాజకీయవాదులు భారతదేశంలో రాజకీయపక్షాల అభివృద్ధికి తోడుపడలేరు. శ్రీ మొరార్జీదేశాయి మరీ వయసు మళ్ళినవారు. ఆయన మొహమాటాలు లేకుండా మాట్లాడుతారు కాని దాని వలన ప్రయోజనం ఏదీ కలగటంలేదు. భారతదేశంలో క్రమంగా "రాజకీయ నాయకుల స్థాయి" క్షీణిస్తూ వస్తోందనుకునే వారే ఎక్కువ మంది ఉన్నారు.

అకాలీదళ్ వైఖరి

అమృతసర్‌లో జరిగిన అకాలీదళం సమావేశంలో వివిధ సభ్యులు కీచులాడుకున్నట్లు తెలుస్తోంది. అకాలీదళంయొక్క తాత్కాలిక సంఘాన్ని సమావేశపరచిన శ్రీ ప్రకాశ్‌సింగ్ మజీతాతో కొందరు సభ్యులు సంజాయిషీ చెప్పుకోమన్న ధోరణిలో మాట్లాడారుట. బంగారుగుడిని ఎటువంటి పరిస్థితులలో, ఎటువంటి షరతులతో కేంద్ర ప్రభుత్వంవారి వద్దనుంచి తీసుకున్నారో చెప్పమని వారు ఈయనని అడిగారుట. అసలు ప్రభుత్వంతో ఒప్పందం వివరాలు ఏమిటో బయటపెట్టమని వారు ఈయనని వత్తిడిచేసినట్లు చెప్పబడుతోంది. రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌ని ముందు "వెలి" చేసి, ఆ తరువాత ఆయనని క్షమించటం కొందరికి తప్పుగా తోస్తోందిట. చివరికి అకాలీదళం సంఘంవారు అక్టోబరు ఒకటవ తేదీన సైనికులు తిరిగి ఆలయంలో ప్రవేశించటం సరికాదని ఒక తీర్మానం చేశారు. ఇకముందు అలాగ సైనికులు ప్రవేశించటానికి ప్రయత్నిస్తే తాము సహించమని వారు అన్నారు. స్వర్ణాలయం లోపల దౌర్జన్యాలు జరగటం దురదృష్టకరం అనికూడా వారు ఈ తీర్మానంలో అనటం గమనించతగిన విషయం. మొత్తంమీద అకాలీలలో ఏ విషయాన్ని గురించీ స్థిరమైన అభిప్రాయం లేదని తెలుస్తోంది. దౌర్జన్యాలు జరిపేవారు ప్రతీకార చర్యలకి సిద్ధంగా ఉండాలి. ఎంతసేపూ అవతలవారిని దూషించటం గొప్పగాతోచదు. అకాలీ ప్రముఖులు ప్రభుత్వంవారు చేసే పనులనిగురించి మాట్లాడుతారే కాని, తమ పక్షంవారు చేసే దౌర్జన్యాలనిగురించి చెప్పరు. కొందరు అకాలీ నాయకులు నిర్బంధంలో ఉన్నారు. వారు ఎప్పుడో అప్పుడు బయటికి రాక తప్పదు. పరస్పర దూషణని వదులుకుని, పరస్పర సహకారాన్ని సాధించటానికి అన్ని వర్గాల వారూ ప్రయత్నించాలి. అకాలీ నాయకులు కొందరు సామాన్య ప్రజలమీద చూపించే శౌర్యాన్ని సైనికులమీద చూపకపోవచ్చు.

చిలకలూరిపేట రోటరీ కార్యవర్గం

చిలకలూరిపేట, అక్టోబర్ 9 : పట్టణ రోటరీ కార్యవర్గ అధ్యక్షుడుగా శ్రీవి. రాజశేఖర్, కార్యదర్శిగా జి. శంకర శ్రీనివాస్ ఉపాధ్యక్షుడుగా శ్రీజె.వామనంతరావు,కోశాధికారిగా శ్రీపి. హెచ్. వి. వి. ఆర్. ప్రసాద్ పరోక్షస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జోనల్ రిప్రెజెంటేటివ్ శ్రీ సురేష్ విచ్చేశారు. (క)

అనంతపురంజిల్లా స్త్రీ శిశు సంక్షేమ కృషి

అనంతపురం జిల్లాలో 25 స్త్రీ శిశు సంక్షేమకార్యక్రమాలు నడిచేస్తున్నాయి. అంతేకాక జిల్లాలో 16 పంచాయతీ సమితులయందు 16 మంది విస్తరణాధికారులు, గ్రామీణాభివృద్ధి అధికారులు పని చేస్తున్నారు. సమితి సాధారణనిధులు (6%) నుండి వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమములు నిర్వహింపబడుతున్నాయి.

అనంతపురంలో ఒక వృత్తి శిక్షణా కేంద్రము నడిచేస్తున్నది. ఈ కేంద్రములో 10వ తరగతియందు ఉత్తీర్ణులైన 30 మంది బాలికలకు టైపు షార్టు హ్యాండు నందు శిక్షణ యిస్తున్నారు. దీనిలో 20 మంది బాలికలకు ఉచిత భోజనవసతులు, హాస్టలు కూడా ఏర్పాటు చేయబడినవి.

జిల్లాలో 3 బాలసదనములున్నాయి. ధర్మవరము, హిందూపురం, అనంతపురం. అనంతపురం బాలసదనము ప్రత్యేకించి హరిజన బాలికలకు కేటాయింపబడినది. హిందూపురం, ధర్మవరం బాలసదనములయందు అన్నికులముల వీద వారికి ప్రవేశము లభించును. ఒక్కొక్క సదనమునందు 60 మంది పిల్లలున్నారు. భోజనము, దుస్తులు, పుస్తకములు, స్కూలు ఫీజులు మొదలగు ఖర్చులు ప్రభుత్వమే భరించుచున్నది. పై సదనములయందు 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలకు తిరుపతి కాలేజియేట్ హోము నందు ఉన్నత విద్య చదువుటకు ప్రవేశము కల్గించబడుతున్నది.

ఏడుగురు స్త్రీ జనాభ్యుదయ కేంద్రములు నడిచేస్తున్నవి. అనంతపురం, రాయదుర్గం, తిమ్మసముద్రం, లేపాక్షి. ఈ కేంద్రములందు ఉదయము పిల్లలకు ప్రీ బేసిక్ తరగతులు, మధ్యాహ్నము స్త్రీలకు అమ్మి పదములైన చేతి పనులు కుట్టు తరిఫింపులు మొదలగునవి శిక్షణ యివ్వడం జరుగుచున్నది.

జిల్లాలో రెండు బాలవిహారులు అనంతపురం, గుంతకల్లు నందు ఏర్పాటుచేయబడినవి. 3 సంవత్సరముల నుండి 5 సంవత్సరముల వరకూ బాలబాలికలకు సర్వరీ తరగతులు జరుగుచున్నవి.

జిల్లాలో 7 శిశువిహారులు జరుపబడుచున్నవి. అనంతపురం, కదిరి, గోరంట్ల, పెనుగొండ, కుందుర్పి, కల్లూరు, గూగూడు, కొప్పలకొండ. ప్రతి యొక్క శిశువిహారునందు 30 మంది బాలికలకు భోజన వసతి పాయములు కల్పించి, మంచి అలవాట్లను అలవాటులు చెప్పించుచున్నారు. 3-6 సంవత్సరపు పిల్లలు. కార్మికులు, వ్యవసాయకూలీల పిల్లలు యిందు చేర్చబడుదురు.

జిల్లాలో 8 బాలవాడీలు నడిచేస్తున్నవి. అవి గుత్తి, పేర్లంపల్లి, కూడేరు, పరపురం, గుంతకల్లు, నాగిరెడ్డిపల్లి, వెంకటాంపల్లి తాండా. కొగిరగ్రామములలో ఒక్కొక్క బాలవాడియందు 6 సంవత్సరముల లోపు పిల్లలకు అల్పాహారము, మధ్యాహ్నము భోజన వసతులు కల్పించబడమైనది. యిందుకుకూడా 3-6 సంవత్సరపు పిల్లలకు చేర్చుకొని వారికి మంచి అలవాట్లు, ఆటలు, పాటలు నేర్పుదురు.

జిల్లాలో 16 పంచాయతి సమితిలయందు సుమారు 1010 రిజిస్టరు కాబడిన మహిళామండలులు వున్నవి. ఈ సంస్థలద్వారా స్త్రీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమములు జరుపబడుచున్నవి. సమితులయందు 20 కుట్టు కేంద్రములు నడిచేయుచున్నవి. 60 మహిళా కోఆపరేటివ్ సంస్థలు ప్రారంభింపబడినవి.

మహిళా ఆర్థిక సహకారసంఘ ముఖ్య ఉద్దేశము ఆర్థికముగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన స్త్రీలు ముఖ్యముగా హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి జీవనోపాధి కల్పించుట. కార్యక్రమములు చేపట్టి బ్యాంకులద్వారా ఆర్థికసహాయము అందించుటకు గాను ఈ సంస్థ మార్జిన్ మనీ రూపమున ఆర్థికసహాయము చేయును. యాంతరపరకు ఈ సంస్థ రు. 9,48,720-00 మార్జిన్ రూపమున హరిజన మహిళలు 270, గిరిజన మహిళలు 190, యితరులు 2252 మందికి ఆర్థికసహాయము అందించినది. ఈ సంస్థ తరపున విద్యావంతులైన నిరుద్యోగ మహిళలకుగాను స్క్రీన్ ప్రింటింగ్ శిక్షణా సంస్థ నడుపబడుచున్నది. యిందులో 20 మంది మహిళలు శిక్షణ పొందుచున్నారు. 1982-83 సంవత్సరం కూడ స్క్రీన్ ప్రింటింగు శిక్షణయందు 20 మంది బాలికలకు శిక్షణ యివ్వబడెను.

సెవల్ సెంట్రల్ సహకారముతో పెద్యాలు కలయుల వారికి వివిధ వృత్తులయందు శిక్షణ యివ్వుటకు 10 ఆర్టిజాన్ కలిస్టర్లు నందు శిక్షణ యివ్వడము జరిగినది. వివిధ ప్రదేశములలో ఈ క్రింది పథకములు చేపట్టబడినవి.

అగరుబత్తీలు తయారీ చేయుట, కాటను స్పిన్నింగు చరకాలు, కలఖందనారతో దోర్ మ్యాట్సు తయారీ, అద్దాలు కుట్టుట, ఎంబ్రాయిడరీ, కొరబర్కాలతో దారము తీయుట, బానలు అల్లుట, వట్టి పుడుగుల రీలింగు, కుట్టుపెంటరు, ప్రస్తుపేకింగు జిల్లా స్త్రీ శిశుసంక్షేమాధికారి యన్. శరుంతలగారు శ్రద్ధగా కార్యక్రమములు జరుపుచున్నారు.

అనంతపురంజిల్లాలో కంబదూరు, రాయదుర్గం, ధర్మవరం లందు కేంద్ర ప్రభుత్వము వారివిదుల నుండి సమగ్ర శిశుఖలివృద్ధి పథకములు అమలు జరుగుచున్నది. రాయదుర్గం, ధర్మవరము లందు 76 మంది, కంబదూరు నందు 109 మంది అంగన్‌వాడీ కేంద్రములు ఏర్పాటు చేయబడినవి.

చేనాపదనమునందు 150 మంది అభాధలు, వితంతువులు చేర్చుకొందురు. వీరికి ప్రభుత్వము ఉచిత భోజనము, విద్య, సాంకేతిక పరిజ్ఞానము కల్గించుచున్నది. వివిధ వృత్తులయందు వీరికి 3 సంవత్సరములపాటు శిక్షణ యివ్వబడును. నైక్కలొమ్మల తయారీ. దూదిబొమ్మల తయారీ. బనియన్సు, పాక్సు తయారీ చేయు యూనిట్‌లలో పవర్‌లూమ్‌లలో దుస్సట్లు, కోరాగుడ్డ, తువాట్లతయారీ యూనిట్ నందు కుట్టు, ఎంబ్రాయిడరీ మొదలగు వివిధరకములయందు శిక్షణ పొందుచున్నారు. ఈ సంస్థ నుండి 10 మంది అధ్యర్థులకు సమగ్ర శిశు అభివృద్ధి పథకములో అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమింపబడిరి. ప్రైసమ్ స్కీమునందు హరిజన స్త్రీలకు ప్రతి పంచాయతి సమితియందు స్త్రీలకు ఋణ సహాయము కల్పింపబడెను.

—యన్. రామారావు

తేనెటీగ

కర్నూలు జిల్లా రచయిత(త్రు)లకు విజ్ఞప్తి

అర్యా, కర్నూలు జిల్లాలో వున్న అనేకమంది రచయిత(త్రు)ల వివరములను పూర్తిగా సేకరించి ఒక పుస్తక రూపంలో వెలువరించాలని చాలాకాలం క్రిందట కలిగిన ఆలోచనకు ప్రతిరూపమే యిలా పత్రికద్వారా మీకందరికి తెలియజేయుచున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది.

వచ్చే సంక్రాంతి నాటికల్లా "కర్నూలు జిల్లా రచయిత(త్రు)లు" అనే పుస్తకమును ప్రచురణ చేయించి పాఠక లోకానికి అందివ్వాలని కాంక్షయవడ్తున్నాను. కావున కర్నూలు జిల్లా సరిహద్దులోని ఏ మారుమూల గ్రామమందు నివసించుచున్న మీరు ఈ క్రింది విషయాంశ తగిన సమాచారము లభించిన నా ప్రభుత్వమును జయప్రదం చేయగలరని కోరాను.

పూర్తిపేరు, తల్లిదండ్రుల పేర్లు వయస్సు, విద్యార్హతలు, ఉద్యోగము, ప్రచురితములు. అముద్రితములు, అభిమాన రచయితలు, జీవితాశయము. ప్రచురితము మంచి ఒక ముఖ్య సన్నివేశ ఘటము. ప్రస్తుత చిరునామా.

పై విషయములను సాధ్యమైనంత త్వరలో ఈ క్రింది చిరునామాకు పంపవలసినదిగా ప్రార్థన.

అమంచి విశ్వేశ్వరశర్మ, యింటి నెంబరు 42/95, కొత్తపేట, కర్నూలు-1.

మహానగరంలో సిటీబస్సులు

అర్యా, విజయవాడ సిటీబస్సుల పరిస్థితి మళ్ళీ పాత ధోరణిగా మారింది. ఇటీవల విజయవాడ అర్బన్ జిల్లా పోలీసు అధికారులు జారీ చేసిన ఆదేశాలను కొన్ని రోజులు మాత్రమే పాటించిన తరువాత ఎవ్వరూ పాటించటం లేదు. ఓవర్‌లోడ్ చేయటం, బస్సులో పొగ త్రాగటం, స్త్రీలకు కేటాయించిన సీట్లలో పురుషులు కూర్చోవటం, ఛార్జి అన్యాయము, ఈ దేశము ఏ ఒక్కరి స్వంత ఆస్తిగాదు. రాజ్యాంగ ధర్మమును నిర్లక్ష్యము చేయతగదు. లోపములు దిద్దు విధానముతో పదరు కార్పొరేషనును పునరుద్ధరించాలి. లేదా పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో ఒక విభాగముగ చేయవచ్చును.

పొరబాట్లను పట్టుకొంటావన్న యన్. టి. రామారావుగారు కార్మికుల ఎడ దయయుంచి వారి ఉద్యోగ భద్రత కలిగింపగోరుచున్నాను.

నల్లగొండ వెంకట్రావయ్య, పుమలూరు (పోస్టు), (వయా) కాకుమాను, గుంటూరుజిల్లా.

పోస్టుబార్సులేని ఊరు

అర్యా, ఎలకుట్టు గ్రామము చివర మల్లేశ్వరం అను హరిజనవాడ కలదు. ఇక్కడి ప్రజలు ఉత్తరములు వేయడానికి రెండు వర్లాంగులు దూరమయిన ఎలకుట్టు గ్రామమునకు వెళ్ళవలెను. ఇది మల్లేశ్వరం గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున మా యందు దయయుంచి మల్లేశ్వర గ్రామమునకు పోస్టుబాక్సు నెలకొల్ప వలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతున్నాము.

జంపాన శ్రీనివాసరావు, మల్లేశ్వరం, ఎలకుట్టు.

పండుగలు బంద్

అర్యా, దాగలమర్రి గ్రామములో మతపరమైన పర్వం క్రింద మొహరం పండుగను రద్దు చేయడంవల్ల అన్ని వర్గాల ప్రజలు తమ విచారాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇంతకు ముందు జరిగిన రెండు సంవత్సరాలలో మొహరం, దసరా పండుగల ఒకే రోజు జరిగినా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. కాని ఈ సంవత్సరము రెండు పండుగలకు మధ్యన కాలవ్యవధి వున్నా ప్రభుత్వము ఈ గ్రామంలో పండుగలు రద్దు చేయడంవల్ల గ్రామ ప్రజలు నిరుత్సాహముగా వున్నారు. సంవత్సరానికి ఒక సారి జరుపుకొను పండుగలు ప్రభుత్వం నిషేధిస్తే విచారించవలసిందే! అసలు ఇక్కడ ఇరు వర్గాల మధ్య వైరము ఏ మాత్రము లేదు. ఇరు వర్గాలు (హిందువులు, ముస్లింలు) తమ పండుగలు కార్యక్రమ కాల పట్టికను ప్రభుత్వం వారికి అందజేయడము జరిగింది. ఇరువర్గాల మధ్య కాల వ్యవధినిబట్టి గట్టి పోలీసు బందోబస్తుతో జరుపవలసిన బాధ్యత ప్రభుత్వమునకున్నది. అంతేకాని ప్రజాస్వామ్యంలో పండుగలు వైభవముగా చేయకూడదంటే అది ప్రజల దురదృష్టము.

షేఖ్. ఎస్. మాహబూబ్ భాష, చిన్నమకానం వీధి, భాగలపుత్రి, (కర్నూలు).

అదుపు చేయాలి

అర్యా, హైద్రాబాద్‌లోని పాత నగరమునందు గణేశుని నిమజ్జనోత్సవము మంది నేటి వరకు జరుగుతున్న వీభత్సమును వెంటనే అదుపు చేయాలి. ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి. ఎంతో ప్రాణ నష్టము జరిగింది. ఎందరో అమయాకులు బలి అవుతున్నారు. కర్ఫ్యూ వల్ల సామాన్యులకు జీవనోపాధి కరువై అలమటించుచున్నారు. ఇటువంటి చర్యలకు అంతం లేకుండా పోవుచున్నది. ఖానిని రూపుమాపుటకు ఆ ప్రాంతాలలో గల పోలీసు సిబ్బందిని మార్చాలి. పాత బస్తీలోని చిన్న చిన్న గల్లీలను తొలగించి పెద్ద పెద్ద రోడ్లు నిర్మించాలి. వీటివల్ల ఇళ్ళు కోల్పోయిన వారికి మరియు నమ్మతి తెలిపినవారికి హైద్రాబాద్ నగరమందలి వివిధ ప్రాంతాలలో కొన్ని క్వార్టర్స్ కేటాయించి నివాసము ఏర్పరచాలి. వాటిని రూపుమాపుటకు కొందరు ఉన్నత అధికారులతో కమిషన్ వేసి వారి సంహాలను పాటించాలి.

అంచ శ్రీనివాస్ 3-7-84, కుమార్ పల్లి హనుమకొండ.506001.

జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతాంగం పాట్లు

జనగామ, అక్టోబరు 9 : జనగామ వ్యవసాయ మార్కెట్లో విశ్రమించడం కోసం వివిధ గ్రామాలనుండి ఎడ్లబళ్ళపై దినుసులను తెచ్చే రైతులను పట్టణ శివార్లలోనే చిల్లర కొటాల వాళ్ళు పట్టుకుని వారి నుండి దినుసుల్ని ఖరీదు చేయడం వలన వ్యవసాయ మార్కెటుకు రావలసిన ఆదాయం రాకుండా పోవడం, రైతులు నష్టపోవడం జరుగుతున్నది.

కొంతకాలంనుంచగామ వ్యవసాయమార్కెటు కమిటీవారు ఈచిల్లరకొటాలవారికి రైతులను లమ ఇవ్వకుండా విలిపి వేశారు.

అప్పట్లో ఈ చిల్లర కొటాల వాళ్ళు తమకు ముడుపు చెల్లింపబడానికి ముందుకు వచ్చినా తాము వారికి రైతుల్ని లివ్వడానికి నిరాకరించామని మార్కెట్టు కమిటీ అధికారి ఒకరు తెలిపారు.

కాలక్రమంగా ఎలాగోలా చిల్లర కొటాల వారు రైతులను సంపాదించుకుని వ్యాపారంలోకి దిగారు.

చిల్లరకొటాలవారు మాత్రం తాము రైతులకు ఎంతో సేలు చేస్తున్నామని తాము కొన్న దినుసులకు వెంటనే డబ్బు చెల్లిస్తామని మార్కెట్టువెళ్ళినరుకునిక్రయిస్తే రైతులకు, డబ్బుకోసం చెప్పులరిగేలా తిరగాలనిచారంటున్నారు.

వ్యవసాయ మార్కెటు కమిటి నుండి రైతులను పొందిన పెద్ద పెద్దకుటుంబాలలో చాలా మంది రైతుల నుండి సరుకులను కొని వాటిని అమ్మి ఎప్పుటో చరుపాత, రైతులకు డబ్బు చెల్లిస్తారు.

ఇది నిబంధనలకు వ్యతిరేకం అంటూ వ్యాపారులు సాధారణంగా చిన్న కాయితం పైన వారి నుండి ఖరీదు చేసిన దినుసుల తూకం, వాటివిలువనేసి ఇస్తారని ఈచిటీలపై షిపుపేరు, అది ఏదీ ఉండదనిఅదీకాక రైతులు ఎవరూ ఫిర్యాదు చేయడానికి ముందుకు రారని అందు వలన తాము ఏమి చ్యు తీసుకోలేక పోతున్నామని మార్కెట్టుకమిటీ అధికారులంటున్నారు. ఏది ఏమైనా కరువు ప్రాంతం అయిన ఈ జనగామతాలూకాలో అష్టకష్టాలు పడి పండించిన పంటకు తగిన ధర సకాలంలో డబ్బు రాకపోవడం వలన తమ గోడు పట్టించుకునే వారు లేకుండా పోయారని రైతాంగం వాపోతున్నారు.

వ్యవసాయ మార్కెటు కమిటీకి రైతుల నుండి వ్యాపారులనుండి ప్రతినిధులను నియమించిన తమ ఇక్కట్లు మాత్రం తీరలేదని తమ విషయంలోఅధికారులు రైతులకున్యాయం చేకూరేలా చూడాలని తాలూకా రైతులు విజ్ఞప్తి చేసారు. (క)

నరసాపురం పురపాలక సంఘ స్థాయీ సంఘాల ఎన్నిక

నరసాపురం, అక్టోబరు 9 : నరసాపురం పురపాలకసంఘ స్థాయీ సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. పేపర్ కమిటీ శ్రీయుతులు సేనాపతి వెంకన్న, బళ్ల బాబూరావు మావూరి సత్యనారాయణ, అధికారి అవంత రామారావు, టి. కృపానందం, శ్రీమతులు పేరిగోల్డ్, కడలి కనకమహాలక్ష్మి, అప్రూవింట్‌మెంట్ కమిటీకి శ్రీయుతులు ఆర్. వి. సుబ్బారావు (రత్నుడు) డా. ఎస్. నాగభూషణం, ఎం. సత్యనారాయణ, కె. వి. శ్రీరామమూర్తి, బి. సత్యనారాయణ, ఆర్. విశ్వనాథమయూజులు, జి. భానుమూర్తి, కాంట్రాక్టు కమిటీకి ఎస్. నారాయణరావు, పెంటుసాహెబ్, వి. అవంతిరామారావు, టి. విశ్వనాథప్రసాద్, పిదాహుస్సేన్, ఎం. బాలసుందరం, టి.కృపానందంగారలు ఎన్నికయారు.

చిలకలూరిపేట రోటరీ కార్యవర్గం

చిలకలూరిపేట, అక్టోబర్ 9 : పట్టణ రోటరీ కార్యవర్గ అధ్యక్షుడుగా శ్రీవి. రాజశేఖర్, కార్యదర్శిగా జి. శంకర శ్రీనివాస్ ఉపాధ్యక్షుడుగా శ్రీజె.వామనంతరావు,కోశాధికారిగా శ్రీపి. హెచ్. వి. వి. ఆర్. ప్రసాద్ పరోక్షస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జోనల్ రిప్రెజెంటేటివ్ శ్రీ సురేష్ విచ్చేశారు. (క)

దినఫలం

10-10-1984 బుధవారం శక సం. 1906-ఆశ్వయుజం-18

* మేషం : కొన్ని వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కానున్నవి. ఇటీవల వానిని గూర్చి మనోవేదన పడిన ఘట్టాలు వ్యాపారం బాగా సాగిపోయే సమయమే. వ్యయం అత్యధికం.
* వృషభం : ఒక పనిచేయబోయి, ఒకటి చేయటం. చేజారిన కొన్నిటి చేయకపోవటం గమనిస్తారు. మీ వ్యవహారజ్ఞానం, కళా ప్రావీణ్యతలు మాత్రం దాసిస్తాయి.
* మిథునం : మిత్రుల మూలంగా మేలు, బంధువర్గీయుల మూలంగా అనుకూలత, కార్యాలోచన తత్పరత. ప్రయాణ మూలంగా అంతోయింతో లబ్ధిచేకూరుట నిశ్చయం.
* కర్కాటకం : శత్రువర్గీయుల మూలంగా చికాకు కలదు, అండ పలసిన దనం అందకపోవటం, రాజకీయంగా ఆందోళనలు చెప్పదగిన అంశాలు. వృత్తియందు మేలున్నది.
* సింహం : ఎంతగా శ్రమిస్తే అంత లాభిస్తుంది. అధ్యాయానికి ఎలాటి యిబ్బందిలేదు. సంఘంలో గౌరవం ఏమాత్రం పడలదని గ్రహించాలి. ప్రయాణాలున్నా అవటం సంతోషమే.
* కన్య : మాటకు విలువ పెరగటం, అదాయమందు, ఆరోగ్యమందు, అయినవారితో సంభాషించుటందు అనుకూలతగల దినం. అధిక వ్యయాన్ని తగ్గించటం అలవరచుకోవాలి.
* తుల : పనిలేనివారో, మిమ్ముబడిగాడి, ఏదో మీపుండి గదిం చాలని యత్నించేవారు వెంటబడుతారు. గమనించి మెలగటం శ్రేయం.
* వృశ్చికం : ఎప్పుడో యింటికి వస్తామన్నవారు, హటాత్తుగా ఈ దినం తటస్థపడగలరు. వైజ్ఞానికంగా అనుకూలత చెప్పదగిన దినం. తాపత్రయం అవసరం.
* ధనుస్సు : విలాసాలకనో, దానధర్మాలకనో, వారీవ్యాపార నిమిత్తమో ధనం విచ్చలవిడిగా వ్యయం చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది. దైవ కార్యాదరణమునకు అవకాశంగలదు.
* మకరం : గతకొన్ని దినాలకన్నా మిన్నగా ధనాన్ని ఆర్జింపగల అవకాశాలు ఏర్పడుతాయి. కళారంగాన మీకు ప్రత్యేకస్థానం లభిస్తుంది. కొందరికి సభాగౌరవం.
* కుంభం : అదాయమున్నది. శ్రమకరమైన దినమైనా అవసరాలు తీరటం గమనించగలరు. ప్రభుత్వం నుండి అశించిన శుభవార్త అందుకొంటారు.
* మీనం : ముఖ్యులయిన బంధువులనో, మిత్రులనో కలిసికోగలుగుతారు. విలువగల గృహోపకరణములను సమకూర్చికొంటారు. 'సినీ' రంగాన కొందరికు మేలు చేకూరుతుంది. గ్రహించి శ్రమించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

87వ సర్గ

తమ ప్రవిష్టస్య గ్రోధం బలినం రావణాత్మజం
విత్వంసయ శరైర్దీప్తైః పరథం పార్శ్వ సారథిమ్ 6

వాడు ఆ మర్రిచెట్టుని ఎక్కి దాన్నికి ముందే పుష్పు వాణ్ణి మూతకూర్చాలి. ఎగదుకలంటావా? వాడా చెట్టునెక్కాడో ఎక్కడలేని బలం వాడికి ఆవేశిస్తుంది. కాబట్టి ముందుగానే రథముతో గుర్రాలతో సారథితో ఆ ఇంద్రజిత్తుని సంహరించాలి. ఉ:... కాని :

తథే త్యుక్త్వా మహాతేజాః సౌమిత్రి ర్మిత్ర నందనః
బభూవావస్థిత స్తత్ర చిత్రం విస్ఫారయన్ ధనుః 7

విభీషణుని మాటలు విన్నాడు లక్ష్మణుడు. అలాగే చేస్తానన్నాడు. ఒక్కసారి అడుగు ముందుకి వేశాడు. నిశ్చలంగా నిల్చున్నాడు. వింటిని విచిత్రధ్వని వచ్చేట్టు సారింప నారంభించాడు.

సరదేనాగ్ని వర్ణేన బలవాన్ రావణాత్మజః
ఇంద్రజిత్కృతో భద్ర సద్యజః ప్రత్యదృశ్యత 8

లక్ష్మణుని విచిత్రమైన ధనుష్టంకారం విని ఇంద్రజిత్తు అగ్ని వర్ణమైన రథముతో, ఎత్తిన జెండాతో, ధరించిన కవచముతో భుజాన్ వ్రేలాడుతూన్న ఖడ్గముతో స్పష్టంగా కనిపించాడు.

తమువాచ మహాతేజాః పౌలస్త్య మపరాజితం
సహాహ్వయేత్వాం సమరే నమ్యగ్యుద్ధం ప్రయచ్ఛమే 9

కనిపించీ కనిపించడములో సౌమిత్రి అన్నాడా ఇంద్రజిత్తుతో ఇదిగో ఇటుచూడు నిన్ను నేను అహ్వానిస్తున్నాను యుద్ధానికి ఇటు తిరుగు. సమంజసమైన పద్ధతిలో జరుపు యుద్ధాన్ని....

ఏ వముక్తో మహాతేజా మనస్వీ రావణాత్మజః
అబ్రవీత్పరుషం వాక్యం తత్రదృష్ట్వా విభీషణమ్ 10

లక్ష్మణుని అహ్వానం విని రావణి పౌరుషముతో భగభగమంటూ లక్ష్మణుని ప్రక్కని కనిపిస్తూన్న విభీషణుణ్ణి చూసి పరుషంగా అన్నాడు.

(సశేషం)

దుర్భిక్ష ప్రాంతాలలోని చేనేత పని వారికి ఉపాధి : కోటయ్య విజ్ఞప్తి

నిడుదవోలు అక్టోబరు 9 : దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలోని వ్యవసాయ దారుల వ్యవసాయ కార్మికుల తోబాటు చేనేత పనివారికి, ఇతర చేతి వృత్తులవారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కార్యక్రమాలను రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేవలం వ్యవసాయ కార్మికులు, వ్యవసాయదారులకు మాత్రమే సహాయాన్ని కల్పించడం పరిమితం చేయడం జరిగిందనీ, దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో అధిక సంఖ్యలో వున్న చేనేత పనివారికి, ఇతర చేతి వృత్తులవారికి ప్రభుత్వాలు సహాయాన్ని కల్పించలేదని శ్రీ కోటయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులలో కొందరూ శక్తి తగ్గిపోవడం వల్ల చేనేత పనివారు తమ ఉత్పత్తులను అమ్మలేకపోతున్నారనీ, దీని వల్ల చేనేత పనివారు ఉపాధిని కోల్పోవడమే గాక, పస్తులుఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని శ్రీ ప్రగడ కోటయ్య పేర్కొనగా, ఈ పరిస్థితుల దృష్ట్యా చేనేత పనివారలు, ఇతర స్వయం ఉపాధి వృత్తులవారు రోడ్ల నిర్మాణం, బావుల త్రవ్వకం వంటి మరియు కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులతో కలసి పని చేస్తున్నారనీ, ఈ పనులలో వారికి అనుభవం లేని దృష్ట్యా వాటిని సరిగా నిర్వర్తించలేకపోతున్నారని శ్రీ ప్రగడ కోటయ్య పేర్కొన్నారు.

దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలోని చేనేత పనివారికి, ఇతర చేతి

సమాజాన్ని నిర్వీర్యంచేసే కుట్రలను ప్రతిఘటించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 9 : మన సమాజాన్ని నిర్వీర్యం కావించడానికై విదేశీయులు జరుపుతున్న కుట్రలకు ప్రతిఘటించవలసిందిగా రాష్ట్ర స్వయం సేవక సంఘ విజయవాడ విభాగ్ ప్రచారక్ శ్రీ భాగయ్య పిలుపు ఇచ్చారు. హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ, హిందువులంతా పురుషార్థంతో, పరాక్రమంతో వ్యవస్థీకృతమవ్వవలసిన సమయం ఆసన్నమయిందని పేర్కొన్నారు.

మనలోని సామాజిక దురాచారాలను, భాషా ప్రాంతీయ దురభిమానాలను అవకాశంగా చేసుకొని, కొందరిని రెచ్చగొట్టి దేశంపై దురాక్రమణ జరిపే ప్రయత్నం జరుగుతోందని హెచ్చరించారు. భారతదేశం శక్తివంతం కావడం, అమెరికా, రష్యా వంటి సామ్రాజ్య శక్తులకు భస్మం లేదని ఆయన చెప్పారు.

ఆవుకొక వాడి పేరుతో, స్వార్థపర రాజకీయాల కొరకై మతతత్వ వాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని శ్రీ భాగయ్య విమర్శించారు. కేవలం హిందూవులు స్వల్ప సంఖ్యలో ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఇరాన్, జాంబియా వంటి ప్రదేశాలలోనే మతకలహాలు ఆగేవని ఎందుకు జరుగుతున్నాయి? హిందువులు అత్యధికంగా బలంగా ఉన్న చోట్ల ఎందుకని జరగడం లేదో గ్రహించాలని కోరారు.

భారతజాతిని శక్తివంతంగా రూపొందించి ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వం పురుద్ధరించాలనే చారిత్రక అవసరత కొరకై ఆర్.ఎస్.ఎస్. పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. సంఘం దేశభక్తులకు ఆశాకేంద్రం, దేశద్రోహులకు సింహస్వప్నమని పేర్కొన్నారు.

మహిషాసురమర్దని పరి అన్యాయం, అక్రమాలపై పోరాడి, దుష్ట శక్తులను ఎదిరించవలసిన అవసరం నేడు కూడా గలదని గుర్తు చేశారు.

సరళత సహనం మన ఫరవరాలలో జేర్చుకుంటున్నదని, అన్ని ధర్మాలను సమంగా గౌరవిస్తామని అంటూ, అయితే మన ధర్మముపై దాడి చేస్తే సహించమని హెచ్చరించారు. అన్యాయాన్ని సహించడం కూడా అధర్మం కాగలదని చెప్పారు.

ఉత్సవానికి జి. కె. పి. కళాశాల రసాయన శాస్త్ర అధిపతి శ్రీ పేరుమల్ల కోటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులు వ్యాయామం, క్రమశిక్షణ అలవరచుకోవాలని అప్పుడే దేశభక్తి, విశ్వాసం అలవడగలవని అన్నారు.

శ్రీ రామలింగేశ్వర ఆలయ పాలకవర్గం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9: ఇక్కడకు సమీపంలోని మారంపల్లి గ్రామములో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి నూతన ట్రస్టీలుగా శ్రీయుతులు పరిపల్లి జగపతి రామరాజు (గాంధిరాజు) వాడపల్లి లింగరాజు, కొత్త కనకయ్య, కూరాకుల పెద్దిరావు, గుత్తికొండ వెంకటపట్టాభి, గొడ్డం చిన పోతయ్య, శ్రీమతి విజయలు ఇంగారంలు ఎన్నుకోబడ్డారు.

మినీ ట్యూబెక్టమీ శిబిరం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 : రెడ్ క్రాస్ స్కూల్ మినీ ట్యూబెక్టమీ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎన్. జగన్నాయకులు అధ్యక్షతన తాడేపల్లిగూడెం తాలూకా ప్రభుత్వ ఆసుపత్రిలో 106 మంది స్త్రీల కుటుంబనియంత్రణ ఆపరేషనులు చేశారు.

తాడేపల్లిగూడెం మునిసిపల్ కమీషనరు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్, లయన్సు, స్థానిక రైసుమిల్లర్సు వి. జి. పి. వో. ఆఫీసరు శ్రీ వి. సంతరాజులు సహకరించినట్లు డాక్టర్ వేగేశ్న సుబ్బరాజు తెలియజేశారు. (క)

హేతువాద కార్యవర్గం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 9: తాలూకా హేతువాద సంఘ సభ్యులకు శ్రీ మెండు నరసింహారావు అధ్యక్షతన సమావేశమయ్యారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకునారు

అధ్యక్షుడు శ్రీ బోసు (ఇంజనీరింగ్ కాలేజి), ఉపాధ్యక్షుడు శ్రీ జి. కె. సత్యనారాయణ, శ్రీ తెన్నేటి పుష్పరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ హేతుధర్ (గంగాధర్) సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. రాధాకృష్ణ, ఎ. వి. నాగేశ్వరరావు, ఎస్. శ్రీనివాసు, బి.వి.వి. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు పి. సత్యనారాయణ, బి. రామకృష్ణ, పి. వెంకటేశ్వరరావు, పి. శ్రీనివాసరావు ఎం. చంద్రరావు. (క)

తాడికొండలో అష్టావధానం

తాడికొండ, అక్టోబర్ 9 : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా కళాశాల ఆవరణలో శ్రీ ఎస్. అదినారాయణ అధ్యక్షతన నిర్వహించబడిన అష్టావధాన కార్యక్రమాన్ని ప్రధాని శ్రీ బేతవోలు రామబ్రహ్మం విజయవంతంగా పూర్తి చేశారు. పృచ్ఛకులుగా సర్వశ్రీ వి. వి. శ్రీనివాసరావు, జి. వి. నరసయ్య, ఎస్. చంద్రశేఖర్, వడ్డూరి వెంకటస్వామిరాజు, సుబ్రహ్మణ్య మల్లికార్జునరావు, కోట వెంకటకృష్ణారావు, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సంపూర్ణ క్రమశిక్షణ అపూర్వం.

శ్రీ టి. సుబ్బారెడ్డి అవధానికి సత్కారము పృచ్ఛకులకు మెమెంటోలందించారు. విద్యార్థి నాయకుడు వందనసమర్పణ చేశారు. ఈ అవధాన ప్రక్రియ స్టడీ సర్కిల్‌లో ఒక భాగంగా నిర్వహించబడింది.

మెదడువాపు వ్యాధికి ఉచిత హోమియో మందు

ఏలూరు, అక్టోబర్ 9 : మెదడువాపు వ్యాధి నిరోధానికి హోమియోపతి మందును డాక్టర్ పతిన్ ఉచితంగా ఇస్తున్నారు. వీరు గతంలో కూడా పట్టణంలో కండ్ల కలక వ్రణాలు, కామెర్లు, వగయిరా రోగాలకు ఉచితంగా హోమియో మందు ఇచ్చారు. వారిని పరీక్ష అండ్ కో వద్ద ప్రతి రోజూ సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. (వి)

జయరాజ్‌కు మంత్రిపదవి: క్రైస్తవ సంఘాల వినతి

విజయవాడ, అక్టోబరు 9: ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఏకైక క్రైస్తవ ప్రతినిధిగా బరిహివర్గాలనాయకుడుగా వున్న విజయవాడ పశ్చిమ నియోజక వర్గం శాసన సభ్యుడు శ్రీ బి. ఎన్. జయరాజును రాష్ట్ర మంత్రి వర్గంలో కేబినెట్ హోదాగల మంత్రిగా నియమించాలని క్రిస్మస్ సమావేశమైన క్రైస్తవ సంఘాలు కోరాయి.

బిషప్ టి. బి. డి. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. క్రైస్తవసంఘాధిపతులు, క్రైస్తవ నాయకులు పలువురు హాజరయ్యారు. దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మైనారిటీలుగా వెనుకబడే క్రైస్తవులు, ముస్లింసోదరులు తరువాత రెండవ స్థానంలో వున్నారని, క్రైస్తవ విద్యాసంస్థలు విద్య, వైద్యం, ఆరోగ్యం, సాంఘిక సేవారంగాల్లో నిర్వహిస్తున్న సేవ అపూర్వమని రాష్ట్రంలో సుమారు 30 లక్షలకు పైగా వున్న క్రైస్తవుల సమస్యలను గుర్తించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదన్ని పూర్వ ప్రతిపక్షానికి రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది. శాసన సభ్యులుగా దాదాపు పక్షం కనీసం ఇద్దరు క్రైస్తవులకు ప్రాతినిధ్యం కల్పించాలని కూడా సమావేశం ముఖ్యమంత్రిని కోరింది.

ఫాదర్ పైనాస్వామి పి. ఇ. ఎస్. మోజెస్, థామస్ కవి, రెవరెండ్ అబ్రహాం శామ్యూల్, ఆంథోనీ, ఘనుర్లదాసు, ఎం. ప్రకాశరావు, కె. దేవదాస్, ఎం. ఎఫ్. రాజు, విలియమ్స్ రెవరెండ్ ఎస్. జోసెఫ్ రెవరెండ్ యుకుమార్ ప్రభృతులు ప్రసంగించారు. సమావేశానికి డైరెక్టరు రెవరెండ్ డా. డి. వి. డానియల్ స్వాగతం పలుకగా కె. విలియా వందన సమర్పణ చేశారు.

కుమారి నవత ఆంధ్ర నాట్య ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 9: వృత్తి సమర్పయామి అంటూ పూజాది పూర్తి చేస్తారు. పరమేశ్వరుడు తాండవం చేయగా, పార్వతీదేవి భాష్యం చెప్తుంది, శాంగోపేలుడు కాళీయు ఫణిపై నర్తనం చేశాడు గోపికలతో రాసక్రీడలు సలిపాడు.

ఇలా నవ నవ నృత్య సంపద దైవమయంగా కీర్తించబడింది. పవిత్రమైనదిగా భావించబడింది.

ఆంధ్రదేశంలో భరతముని నాట్యశాస్త్రం, చినదిత్తకవి అణవదుదర్పణం, జాయసేనాపతి నృత్త రత్నావళి బహుశా ప్రచారంలోవున్నాయి.

దేవాలయాలలో అగమశాస్త్రానుసారం నర్తనం చేసేవారు. తెలంగాణాలు నాట్యకళకు ఎంతో సేవచేశారు. కూచిపూడి భరతనాట్యం, ఆంధ్రనాట్యం, జానపద నృత్యాలు, ఆటవికుల నృత్యాలు మనకున్నాయి.

దేవాలయాలను విడ్మించటానికి మనుంటు మండి వున్న లాస్య నర్తనం ఆంధ్రనాట్యం. ఇది పూర్తిగా స్త్రీకళామూర్తులచే ఆరాధించబడింది.

కాలగతిలో పవిత్ర మహత్వమంతా స్వ సంపద కనుమరుగై పోతోంది. రాబోయే కాలంలో మనకు లుంటే కళాసంపదవున్నదని చెప్పుకోటానికే తప్ప చూపే ప్రాప్తి వుండనిదిగా వచ్చింది.

ఈ సంధియుగంలో శ్రీ నటరాజరామకృష్ణ లాంటి కళను నిలిపేందుకు తీవ్ర కృషి ప్రారంభించారు. ఆంధ్రదేశంలోని పలు ప్రాంతాలు సందర్శించి, వృద్ధ కళాకారులను కలుసుకుని విద్యను అభ్యసించారు. అధ్యయనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నాట్య అకాడమీ అధ్యక్షులుగా, కళాశాలల నాట్యోన్నతి సదస్సు జరిపారు. ఒక సిలబస్ తయారు చేసారు. దీని ప్రకారం ఆంధ్రనాట్యాన్ని ప్రచారం చేస్తున్నారు.

విజయవాడ నాట్యులు శ్రీ పోలూరి వెంకటేశ్వరరావు, శ్రీమతి సుజాత కుమారి కుమారి నవతకు స్వయంగా యీ విద్య బోధిస్తున్నారు. విజయవాడలో జరిగిన ఆంధ్ర నాట్య ప్రదర్శన అనేకమంది కళాభిమానులను ఆకట్టుకుంది.

నృత్త, నృత్య, అభినయాలలో ప్రేక్షకులకు కాన్ని మైమరపించి ఆంధ్రనాట్య కళాకారుల్ని కాలి నుంచీ శిరస్సువరకు ముగ్ధుని చేసింది కుమారి నవత.

శ్రీ నటరాజ రామకృష్ణకి శ్రీ పోలూరి వెంకటేశ్వరరావు సన్మానం చేశారు. ఈ సభలో సర్వశ్రీ రాఘవాచారి, పిలా పంగ్, సుంకర కనకారావు, అయ్యంకి తాండవకృష్ణ మాట్లాడినారు. శ్రీ నటరాజ రామకృష్ణ తొమ్మిదివందల యువ కళా కారులతో విజయవాడలో నవజనార్దన పారిజాతం ప్రదర్శిస్తానని చెప్పారు.

యువకళాకారుడు, గురువుఅయిన కళాకృష్ణ నట్టువాంగం చేయగా కుమారి నవ అత్యద్భుతంగా గాత్రాన్ని అందించింది. బలరామ, మృదంగం పాట్యాం తర్మ వయొలిన్, ఆశోక సింధుపై జరగాయించగా, రూపకల్పన విజ్ఞం చేశారు.

నెల్లూరు జిల్లా సాంస్కృతిక వ్యవహారమండలి ఆధ్వర్యంలో నెల్లూరులో రేపు తేదీన ప్రారంభమైన సాంఘిక నాటక నాటికల పోటీలను ఉత్తర ప్రదేశ్ మాజీగవర్నరు డా. బెజవాడ గోపాలరెడ్డి జ్యోతిని వెలిగించి ప్రారంభించిన దృశ్యం, పక్కనున్నవారు, కలెక్టరు కుమారి కె. మణిశారావు.

మహబూబ్‌నగర్‌లో దుర్భర దుర్భిక్షం

మహబూబ్‌నగర్, అక్టోబరు 9 : మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాభావం వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయని బిల్లాకలెక్టర్ ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో తెలియచేశారు.

జొన్న 72 నుంచి 90 శాతం, సజ్జ 70 నుంచి 80 శాతం, రాగి 72 నుంచి 90 శాతం, ఆముదాలు 50 శాతం, పుల్లి 90 నుంచి నూరు శాతం దెబ్బతిన్నాయని వరి పంట ధాన్యం పూర్తిగా దెబ్బతిందని కలెక్టర్ శ్రీ భట్టాచార్య చెప్పారు.

గత సంవత్సరం 569.4 మి.మీటర్ల వర్షం కురియగా ఈ సంవత్సరం వర్షపాతం 200మి.మీటర్లకు పడిపోయిందని ఆయన చెప్పారు. కరువు పరిస్థితిని పరిశీలించే నిపుణుల బృందం త్వరలోనే జిల్లాకు రావచ్చునని విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా కలెక్టర్ చెప్పారు.

కేంద్ర నిధులు

1984—85 సంవత్సరానికిగాను ప్రణాళికాబద్ధమైన అభివృద్ధినిమిత్తం కేంద్రం ఈ జిల్లాకు రు.5.2కోట్లు విడుదల చేసిందని కలెక్టర్ చెప్పారు. డి.ఆర్.డి.ఎ.,బి.ఆర్.డి. పథకాల క్రింద ఎస్.సి. బి. పి. ప్రణాళిక క్రింద 171 గ్రామాల్లో 11,500మందికి ఆర్థిక సహాయం అంద చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

భోజన పథకం

మధ్యాహ్న భోజన పథకం జిల్లాలో సక్రమంగా అమలు జరుగుతుందని విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా కలెక్టర్ చెప్పారు. సర్పంచులు మంచి శ్రద్ధ చూపిస్తున్నారని, వారి పనితీరులు పిల్లల్ని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారని, ముఖ్యంగా కవుల్పురం ప్రశంసనీయంగా సేవ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.

పండిత సత్కారాలు

ఏలూరు, అక్టోబరు 9 పెద్ద పంటలకు కబ్జారి తోటలకే గాక, వేదపండితులకు గూడా నిలయం కనకపేరు. కనకమిక్కి చెందిన వేదపండితులకు దూర ఉత్సవాల సందర్భంగా పూర్తిగా సత్కారాలు జరుపడం సాంప్రదాయం.

ఉపరా పూజలు ఆరంభమైన మర్నాడు ఏలూరులో వేద పండితులకు పలు పదేళ్లలు, సత్కార సభలు ప్రతీటా జరుగుతున్నాయి. ఈసారి కూడా ఈ సభలు మార్కండేయ వేద పాఠశాల వారిచే శంకర పటమాంలో వెంకటేశ్వరా కనిష్ఠ వారిచే వెంకటేశ్వర స్వామి ఆలయం (రామ చంద్రరావుపేట) లోనూ, హేలాపురి సంస్కృత పాఠశాల లోనూ వైభవంగా జరిగాయి. ఆడిటరు శ్రీ డి.వి. రమణారావుగృహంలోనూ, శ్రీనాగంటి సూర్య నారాయణ అటో మొబైల్స్‌లోనూ అవరణలోనూ ప్రముఖ వర్తకులు శ్రీగుజ్జరి క్రిష్ణారావు అధ్యక్షతన శ్రీ జనార్దన స్వామి వారి ఆలయంలోనూ ఈ సభలు వైభవంగా జరిగాయి.

పండితులు వేదపఠన, ఉపన్యాసాలు అవంతరం వారివారి అర్హత అనుసరించి దక్షిణతాంబూలాదులతో సత్కరించడం జరిగింది.

వచ్చిన వేదపండితు లందరూ దాదాపు 50 సంవత్సరాలు పైబడిన వారేగాని, యువకులు లేకపోవడం విచారించ దగిన విషయం అని పురోహితులు అన్నారు. (వి)

భూజా ఏజన్సీస్ సేల్సు ఆఫీసు ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 9 కబ్బరితాళ్ళు, రోప్‌వాల్స్, స్టార్ బ్రాండ్ అగ్గి పెట్టెలు మొదలైన వాటికి హోల్ సేల్ పంపిణీదారులైన భూజా ఏజన్సీస్ తమ కొత్త సేల్స్ ఆఫీసును ఈనెల 5వ ప్రారంభించారు. ఎస్. బీడీ ప్రాంతీయ పంపిణీ దారులైన శ్రీ ఆనూరు దుర్గా ప్రసాద్ అతిథిగా విచ్చేసినారు.

నరసాపురంలో జేసీస్ క్లబ్

నరసాపురం, అక్టోబరు 9 : 61వ జేసీస్ క్లబ్ కుమిదవరం క్లబ్ ఆధ్వర్యంలో ఇచ్చట ప్రారంభోత్సవం జరిగింది.

భీమవరం క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. కృష్ణమూర్తి సభకు ఆధ్యక్షత వహించారు. జె పి ఐ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. ఎస్. శాస్త్రి వివరించారు.

ముఖ్య అతిథి పద్మశ్రీ ఎ. ఎస్. రెడ్డివి శ్రీ తమ్మిశెట్టి హరనాథ్ పరిచయం చేశారు.

శ్రీ పి. ఎస్. ఎస్. శాస్త్రి జ్యోతిని వెలిగించారు.

కార్యవర్గానికి అధ్యక్షుడుగా డా. డి. ఎస్. వర్మ కార్యదర్శిగా టి. హరనాథ్ ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. ఎస్. రావు, సహాయ కార్యదర్శి శ్రీ హిదాయ్. రెడ్డప్పదేవేశ, కోశాధికారి శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి గారలు ఎన్నిక అయ్యారు.

శ్రీయుతులు పంబూరి రామచంద్రరావు, ఎం. సుబ్బారావు గారలు ప్రసంగించిన పిమ్మట శ్రీ టి. హరనాథ్ వందన సమర్పణ చేశారు. (క)

కొత్త రాజిరెడ్డికి మంత్రి పదవి?

కరీంనగర్, అక్టోబరు 9 : కరీంనగర్ జిల్లా హుజూరాబాదు శాసనసభ్యుడు శ్రీ కొత్త రాజిరెడ్డికి మంత్రి పదవి దొరకవచ్చునని పలువురు ఇక్కడ అనుకుంటున్నారు. ఆపద్ధర్మయంలో అత్యుకు అండ నిలిచిన వారిలో జిల్లాలోని ఐదుగురు తెలుగుదేశం శాసన సభ్యులలో శ్రీ రాజిరెడ్డి ఒక్కరే.

శ్రీ వాడెండ్ల భాస్కరరావు వర్గంలో చేరిన జగిత్యాల శాసనసభ్యుడు శ్రీ టి. జీవన్ రెడ్డి క్యాబినెట్ మంత్రి కాగా మేడారం (ఎస్.సి.) శాసనసభ్యుడు శ్రీ మాతంగినర్సయ్య సహాయమంత్రి అయ్యారు. సిరిసిల్ల శాసన సభ్యుడు శ్రీ వి. మోహన్ రెడ్డి ఆర్. టి. సి. చైర్మన్ కాగా చొప్పదండి శాసనసభ్యుడు శ్రీ జి. హనుమంతరెడ్డి స్టేట్ ఫీడింగ్ కార్పొరేషన్ చైర్మన్ అయ్యారు.

కరీంనగర్ శాసనసభ్యుడు, విధానసభలో రాష్ట్రీయ ప్రజాయమంచ్ నాయకుడు శ్రీ కె. నృత్యంజయం రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిణామాలు దృష్ట్యా శ్రీ భాస్కరరావు వర్గంలో చేరగా వారికి వైస్ చైర్మన్ అయ్యారు.

ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు పొడిచిన శ్రీ వాడెండ్ల భాస్కరరావుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు నిర్వహించిన నిరసన ప్రదర్శనలు, బంద్‌లకు జనసమీకరణ చేయడంలో కృతకృత్యులు కాలేకపోయారు.

ఆపద సమయంలో అన్నకు అండగా నిలిచిన హుజూరాబాదు శాసనసభ్యుడు శ్రీ కొత్త రాజిరెడ్డికి మంత్రి పదవి దొరకవచ్చునని భావిస్తున్న పలువురు పార్టీని సమర్థవంతంగా నిర్వహించడంలో సానుకూల పరిస్థితులను కల్పించాలేదని అనుకుంటున్నారు. జిల్లా నాయకత్వం సమస్య వచ్చినగానే పరిణమించింది. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. సాయిరెడ్డి మరికొంతమంది పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ వాడెండ్ల భాస్కరరావు వర్గంలో చేరిన మాజీమంత్రి శ్రీ టి. జీవన్ రెడ్డికి అండగా నిలిచారు. మేనులవాడ సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. పాపారావు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ముమ్మందు కూడ మరి కొంతమంది సమితి అధ్యక్షులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపవచ్చునని అనుకుంటున్నారు.

బల్గేరియా వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబరు 9: భారత్ బల్గేరియా మైత్రీసంఘాలిబల్వర్యాన పోవలిన్న బల్గేరియా 40వ వార్షికోత్సవ సభ ఇక్కడ శ్రీ పోలవరపు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ జె. నరేంద్రదేవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిప్యూటీ మేయరు శ్రీ కె.సుబ్బరాజు సర్వశ్రీ వి.వి. రామసుబ్బయ్య, వెనిగళ్ళ వెంకటేశ్వరరావుపట్టూరి వీరభద్రరావు, చేమూరి నాగేశ్వరరావు, ప్రభృతులు ప్రసంగించారు.

నగర శాఖ అధ్యక్షుడుగా శ్రీ నిమ్మకాయల వెంకటయ్య, ప్రధానకార్యదర్శిగా శ్రీ పెమ్మన కూరి కేశవరావు ఎన్నికయ్యారు.

జానపద సంస్కృతి

విజయవాడ, అక్టోబరు 9: జానపద సంస్కృతి శిక్షణ అకాడమీ విజయవాడకేంద్రం అక్టోబరు నెలలో ప్రతి గురువారం ఉదయం 7—30కి దా. ఆర్.వి. ఎస్ సుందరం బాతి తెలుగు కవ్వడి జానపద పిరాత్యాలలోకూడిన ప్రసంగాలు, గేయాలు ప్రసారం చేస్తారు.

యువజన సమాఖ్య మహాసభలు

విజయవాడ, అక్టోబరు 9: భారత ప్రజాతంత్ర యువజనసమాఖ్యఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర 4వ మహాసభలు విజయవాడలో అక్టోబర్ 21, 23 తేదీల్లో జరుగుతాయి. 21వ బహిరంగసభ జరుగుతాయి. 22, 23 తేదీల్లో కళాక్షేత్రంలో ప్రతినిధుల సభలు జరుపుతారు.

బందరులో పట్టణ కాంగ్రెస్ (ఐ) కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు (ఐ) వారు సంయుక్తంగా నిర్వహించిన గాంధి జయంతి ఉత్సవంలో 12 ఏళ్ల బాలుడు జావిద్ మహమ్మద్ మహిసా ఖురాన్ ఇరిగి పట్టిన్న దృశ్యం సర్వశ్రీ వల్లభుల జయరాం, కడవకొల్లు రాధాకృష్ణప్రసాద్, డా. సూచాలత్తుర వెంకట్రావు ప్రభృతులను చిత్రంలో చూడ వచ్చు.

ఆక్టోబర్ 14న ప్రధాని పెనుగొండ రాక

ఆనంతపూర్, అక్టోబర్9—ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లా పీడిత ప్రాంతాలలో అక్టోబర్ 14వ తారీఖు ఒక్కరోజు పర్యటనకు వస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ పర్యటనలో భాగంగా పెనుగొండ గ్రామాన్ని సందర్శిస్తారని ఇక్కడకు అందిన అధికార పత్రికా సమాచారం ద్వారా తెలియవచ్చింది.

ఆనంతపురం జిల్లాలో ప్రధాని 30 నిమిషాల పర్యటనలో పెనుగొండలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో ప్రత్యేకంగా ఒక హెలిపాడ్‌ను నిర్మిస్తారు. అక్కడ ప్రధానికి ఒక జిల్లాస్థాయి పత్రికా సమావేశం జరుగుతుంది.

టూరిస్టులకి సంబంధించి ఏర్పాటు చేసే ప్రత్యేక ప్రదర్శనను కూడా ప్రధాని తిలకిస్తారు.

తాలూకాలో టూరిస్టులకి గురయిన ఎండిపోయిన పంటలను ప్రధాని పరిశీలిస్తారు. టూరిస్టులకి గురయిన రైతులతో ప్రధాని మాట్లాడతారు. ఇన్‌స్పెక్షన్ బంగళాలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రధానమంత్రి వెంట ఉంటారు.

ఖమ్మంలో మిమిక్రి ప్రదర్శన

ఖమ్మం, అక్టోబరు 9 మిమిక్రీ కళాకారుడు శ్రీ పి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం ఇక్కడ పలు ఇక్కడ దాదాపు రెండు గంటలపాటు తన విద్యను ప్రదర్శించారు. శ్రీ సుబ్రహ్మణ్యం గతంలోఅనేక ప్రదర్శనలిచ్చి ఆకట్టులుపొందారు.

మిమిక్రీ ప్రదర్శనలో అత్యంత దీక్ష, నాలుగ్‌పై పూర్తి ఆధిపత్యం పుండాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మిమిక్రీ ప్రదర్శనలో గానీ, సన్నివేశాల విశదీకరణలోగానీ, తనుకంటూ ఒకబాణీనేర్పర్చుకున్న శ్రీ సుబ్రహ్మణ్యం ఎందరికో మిమిక్రీ సుబ్రహ్మణ్యంలా పరిచయం.

మిమిక్రీ కళాకారునికి ఏకపాత్రాభినయం బహుపాత్రాభినయం నాటకం అన్నీ తెలిసి వుండాలి. అనుకరణకు ప్రేక్షకుల స్పందన కూడా దృష్టిలోపుంచుకోవాలి అప్పుడే ప్రేక్షకులను మెప్పించగలడు.

వివిధ రకాలైన అనుకరణలలో ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు ప్రదర్శనలు ఇవ్వగలిగిన సమర్థత కలిగిన కళాకారుడు శ్రీ సుబ్రహ్మణ్యం అని అన్నారు.

గుండెల్లో చెరగని ముద్ర వేయగల శ్రీ సుబ్రహ్మణ్యం ఖమ్మం పల్లెండి అదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ మొదలగు జిల్లాలలో జిల్లా కేంద్రాలలో పందకు పైగా ప్రదర్శన లిచ్చి తనదైన ప్రదర్శనా వాణికి జేజే అనిపించుకున్నాడు.

తన పదిసంవత్సరాల చిరు ప్రాయంలో ప్రముఖ మిమిక్రీ కళాకారులు శ్రీ నేరిళ్ళ వేణు మాధవ్ ప్రదర్శన చూసి తను కూడా మిమిక్రీకి నేర్చుకోవాలనే పట్టుదలతో కృషి ప్రారంభించినట్లు శ్రీసుబ్రహ్మణ్యం అన్నారు.

గతంలో నాటకానుభవం ఏక పాత్రాభినయం అనుభవం నేర్చి తను ప్రదర్శిస్తున్న మిమిక్రీకి ఎంతో దోహదం చేసుకున్నాయి అన్నారు.

ఒకే వ్యక్తిని అనుకరించాలి అంటే ఆ వ్యక్తిని పూర్తిగా అవగాహన అవసరం ఏ వ్యక్తినైనా అభినయంతో సహా అనుకరించగల మిమిక్రీ సుబ్రహ్మణ్యం ఎన్నో బహుమతులను అందుకున్నారు.

జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో ప్రతిష్ఠాకరమైన అనేక బహుమతులను పొందిన శ్రీ సుబ్రహ్మణ్యం భవిష్యత్తులో దేవుని కృపతో నేర్చుకున్న మిమిక్రీపై నిలదొక్కుకోగలనని అన్నారు.

తుపాను సన్నివేశాలు, యుద్ధ సన్నివేశాలు వెంట్రిలాక్విజం, లిఫ్ట్ కరవైన ఎన్నో, సన్నివేశాలతోపాటు మధురమైన గాత్రాలు నాదస్వరం వాక్కీకి వాక్కీగా అనుకరించగలడు తనను స్టేజీమీదికి పరిచయం చేసిన వ్యక్తిని అనుకరించి అందర్ని ఆశ్చర్యచకితులను చేయగల శ్రీ సుబ్రహ్మణ్యం త్వరలో నాటకాలలో పాల్గొనే బొమ్మను ప్రవేశ పెట్టనున్నారు.

కృషితో నాస్తి దుర్భిక్షం, అనే సామెతను ఈ యువ కళాకారుడు రుజువు చేశాడనటంలో సందేహం లేదు.

ఆంధ్రపత్రిక వారపత్రిక

19-10-84 సంచిక

ముఖచిత్రం : కంచు కాగడాలో 'కృష్ణ'

కథలు:

కన్నుపేమా నీ ఖరీదెంత? ....శ్రీ మధురజీ

రేపటి కల .... విన్నకోట సుశీలాదేవి

లోగిలి .... వాడపల్లి విజయభాస్కరరామారావు

మగ మనసు .... కాకాని కమల

నైజం .... ఇందూరమణ

సీరియల్సు:

దేదీప్య ...శ్రీ కంచుమర్తి వెంకటేశ్వరరావు

శ్రావణి ...మాడుగుల కృష్ణకుమారి

ఒక అమ్మ కథ ...అన్నపూర్ణ

దాగుడుమూతలు...కప్పగంతుల మల్లికార్జునరావు

వ్యాసాలు, శీర్షికలు : శక్తి ఆరాధన, పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు, తాజ్‌మహల్..., సినిమా, న్యూఢిల్లీ లేఖ, డాక్టర్ సలహాలు మొదలైనవన్నీ...

పై వారమే ప్రారంభం! కొత్త సీరియల్ నవల

ఎదవీణ మ్రోగిన వేళ

రచన : కృష్ణజ

త్వరలో ప్రారంభం! కొత్త సీరియల్ నవల

కాగితపు పడవలు

రచన : శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

బడిపిల్లల మధ్యాహ్న భోజనం సుఖంగా ఆరగిస్తున్న సర్పంచ్ కుటుంబం

అలూరు, అక్టోబరు 9

పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ స్వాహా చేస్తున్న సంగతి వెలుగులోకి వచ్చింది.

అలూరు తాలూకా ధనవరం గ్రామ సర్పంచ్ శ్రీ లోకన్న గత రెండు ఏళ్లుగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కల్పించే భోజనాన్ని తన కుటుంబం స్వాహా చేస్తున్నా అధికారులు మాత్రం ఈ విషయమై మౌనంవహించడం, విద్యార్థులకు సాంబారు బదులు నీళ్లమంచినీళ్లలో ఉప్పు కారం మాత్రం కలిసి సాంబారుగా పిలువబడుతున్న దానితినవడ్డిస్తున్నారు.

సర్పంచ్ భార్యే వంటకంతయీదుడు చేస్తుండడం వల్ల ప్రజల తీవ్రఆక్షేపలు తెలిపారు. అమెకు వయస్సాధి ఉండడం వల్ల అమె వంగి ఉడుకుతున్న అన్నం చూస్తూ దగ్గుకుండటంవేం. సూక్ష్మక్రిములు పండుతున్న అన్నంలో చేరుతాయనే అనుమానంచేం కొద్ది గ్రామస్థులు తమ పిల్లల్ని పాఠశాలకు పంపడం మానేశారు, సర్పంచుకు యింట్లో నే వంట తయారు చేయడం ఆపి పాఠశాలపాఠశాలలో చేయడం ద్వారా పాఠశాల మంచి మూత్రాదులు కలిపిన మధ్యాహ్న భోజనం తయారు కావడం వల్ల పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల తరచు కోల్పోవ్యాధులకు గురు కావడం జరిగింది.

109 మంది విద్యార్థులు ఉండడం చేత వారికి అడుసేర్లు మాత్రం దియ్యాల్సి సరఫరా చేస్తున్నారని తెలిసింది. ఈ సంగతి గురించి గ్రామ ప్రజలు యిటీవల బి.డి.వో. కు తెలిపిన పిదప సమితి విద్యా విస్తరణ అధికారి భోజన పదకం పని తీరును తనిఖీ చేశారు. సర్పంచు కుటుంబంవారు రెండుపూటల సుష్టుగా మధ్యాహ్న భోజనాన్ని ఆరగిస్తూన్నారు. కొన్ని రోజులనాటు విద్యార్థులకు అన్నంకూడా పెట్టలేదని విద్యార్థులు తమ గోడును విన్నవించుకొన్నారు. పంపిణీ అయ్యే దియ్యం, కందిపప్పునే గాక భర్తుల మొత్తం సర్పంచు మిగుర్చుకొంటున్నారు. అతిమోసంగా తయారౌతున్న మధ్యాహ్న భోజనపథకం పట్ల గ్రామ ప్రజలు తీవ్రంగా సర్పంచును విమర్శిస్తున్నారు.

ధనవరం గ్రామంలో మధ్యాహ్న భోజనం సరిగ్గా పంపిణీ జరుగక పోవడం వల్ల పేదపిల్లలు పాఠశాలకు రావడం మేనే సర్పంచుచేస్తున్న అక్రమం నిజమనిఇకమీదట ఆ గ్రామంలో ఉప సర్పంచ్‌కు ఈ పథకం మాన్పించే ఉద్దేశం వున్నదని అలూరు సమితి బి. డి. వో. శ్రీ ఆర్. కె. మోహన్ రావు తెలిపారు.

ఉభయ సభల సమావేశానికి రోశయ్య డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 9:

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష స్థితిని సమగ్రంగా చర్చించడానికి వెంటనే ఉభయ శాసన సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య డిమాండ్ చేశారు. శ్రీ రోశయ్య మంగళవారం మధ్యాహ్నం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి దుర్భిక్షం గురించి తమ మిత్రపక్షాలతో చర్చించడం లేదు కంటే. శాసన సభలు సమావేశపరిస్తే ఉపయోగకరంగా చర్చించవచ్చని అన్నారు. ఉభయ శాసన సభలను కన్నా చర్చించి, ముఖ్యమంత్రి తమ మిత్రపక్షాలతో ఈ సమస్య చర్చించడం లేదని ఆయన అన్నారు.

సోమవారం శ్రీ రామారావు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల ఎత్తుగడలు వేసుకొనడానికి, స్వప్రయోజనాలకు వాడుకొన్నవి తప్ప ఏమీ లేవని శ్రీ రోశయ్య ఎద్దేవా చేశారు.

లోక్‌దళ్-బి. జె. పి. అలయన్స్ నిలచేనా?

పూనే, అక్టోబరు 9:

లోక్‌దళ్‌కు చెందిన కొందరు నేతలు చేసిన కొన్ని ప్రకటనలవల్ల భారతీయ జనతా పార్టీ, లోక్‌దళ్‌కలసి ఎర్పరుచుకున్న నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ పరిస్థితి అస్పష్టంగా తయారైందని బి. జె. పి. జాతీయ ప్రధాన వ్యవహారాల సమన్వయకర్త శ్రీ జె. పి. మాథుర్ చెప్పారు.

లోక్‌దళ్, జనతా పార్టీ విలీనం కాబోతున్నదనీ అధ్యక్షుడు శ్రీ దేవీలాల్ నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ సంకేతికంగా మాట్లాడుతుందని లోక్‌దళ్ నాయకుడు శ్రీ రామేశ్వర్‌సింగ్ చెప్పగా, శ్రీ మాథుర్ ఇక్కడ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

లోక్‌దళ్‌తో సంబంధం గురించి పార్టీ అధ్యక్షులు శ్రీ బాజ్‌పేయ్, ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. కె. అద్వానీ వది, వదిన్నదని లేదేల్లో ఇక్కడ జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలలో వివరిస్తారని జనతా కార్యవర్గం ఆ అర్థాన్ని యాత్తు పరిస్థితిని బట్టి నిర్ణయిస్తుందని శ్రీ మాథుర్ తెలిపారు.

ఇతర పార్టీలతో విలీనం కాదాకనే తమ పార్టీ పైకెదిగి అయన పునరుద్ఘాటించారు. ఇతర జాతీయ, ప్రాంతీయ పార్టీలకు ఎన్నికల సర్దుబాటును అమలుపరుస్తామని అయన అన్నారు.

పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి దాదాపు 50 మంది సభ్యులు, కొందరు ప్రత్యేక ఆహ్వానితులు హాజరవుతారని శ్రీ మాథుర్ తెలిపారు. శ్రీ మధు దండవతే, డా. మురళీమనోహర్ జోషి, శ్రీ మకరందీ దేశాయ్ హాజరు కావడం లేదని, శ్రీ జెర్‌మలానీ వైద్య చికిత్సకు అమెరికా వెళ్ళారని. మిగిలిన ఇద్దరు లేరే సమస్యల్లో వున్నారని అయన వివరించారు.

బి. జె. పి. నాయకులు కొందరు గతంలో ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలని, ఇందుకు పార్టీ గర్విస్తున్నదనీ, ఈ అంశంపై ఎలాంటి ప్రచారానికి పార్టీ భయపడదని శ్రీ మాథుర్ అన్నారు.

మహారాష్ట్రలో శివసేనతో తమపార్టీ ఎన్నికల పద్ధతులు చేసుకునే అవకాశం లేకపోలేదని పత్రికా గోష్ఠికి హాజరైన మహారాష్ట్ర బి.జె.పి. నాయకులు చెప్పారు.

ఆర్థికసంస్థ సిబ్బంది ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ కోర్కెలను యాజమాన్య గరంలో అమోదించనప్పటికీ. వాటిని అమలు జరపకుండా కార్మిక వ్యతిరేక ధోరణిని అవలంబిస్తోందని ఆర్థిక సంస్థ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు, శాసనమండలి సభ్యుడు శ్రీ వి. రామారావు విమర్శించారు.

తమ కోర్కెల సాధనకు, యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీ ఎ. రామమోహనరావు జి లక్ష్మీనారాయణ, శ్రీమతి ఎ. హేమలత ప్రారంభించిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం రెండవరోజుకు చేరుకుంది.

ఈ నిరాహారదీక్ష శిబిరంలో శ్రీరామారావు మంగళవారం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సంస్థ సిబ్బంది ఏప్రిల్‌లో చేసిన సమ్మె అనంతరం కుదిరిన ఒప్పందంలో ఉద్యోగుల కోర్కెలను యాజమాన్యం మేనెల 31 వ తేదీలోగా అంగీకరిస్తామని ఒప్పుకొని అదునెలయినా అనేక కోర్కెల అమలు చేయలేదన్నారు.

1983 డిసెంబరులో ఏర్పడిన ఉద్యోగుల సంఘాన్ని గుర్తించే విషయాన్ని ఎడాన్నారగా ఏదో సాకులతో కాలాలనే యాజమాన్యం జాప్యం చేస్తోందని అయన అంటూ 95 శాతం ఉద్యోగులు సభ్యులుగా ఉన్న ఈ సంఘానికి వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాలలో 23 రోజులు సిబ్బంది సమ్మె చేసిన కాలానికి వేతనాలు చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించినప్పటికీ, ఇంతవరకు చెల్లించలేదని అయన చెబుతూ, సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించి వేతనాలు చెల్లించాలని కోరారు.

సమ్మెతర్వాత గతంలో ఎన్నడూలేని విధంగా ఉద్యోగుల సంఘ నాయకులతో సహా 70 మందిని కక్ష సాధింపుగా బదిలీలు చేశారని శ్రీ రామారావు చెప్పారు. ఏప్రిల్ 10వ తేదీకి ముందుగల పరిస్థితిని పునరుద్ధరించి, బదిలీలకు ఒక విధానాన్ని రూపొందించాలని అయన డిమాండ్ చేశారు.

గతంలో అంగీకరించిన విధంగానే ఉద్యోగులకు జీతాలనుబట్టి కనీస్యయన్న అలవెన్సు ఇవ్వాలని, ప్రస్తుత సిబ్బందికి ప్రమోషను ఇవ్వడం ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ఉద్యోగులు ప్రధానంగా కోరుతున్నారు.

ఇది వోటుకోసం వేసిన ఎత్తు

(1 వ పేజీ తరువాయి)

టి. ఆర్. ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడలే తప్ప వాటి వలన ఎవరికి ప్రయోజనం ఉండదని తెలుగుదేశం (నాదెండ్ల) పార్టీ జాతీయ సభ్యులు శ్రీమతి గ్రంధి మాధవి మరో పత్రికలో విమర్శించారు.

ఇప్పటికి వృద్ధాప్య పెన్షను ఇండనే ఉన్నాయనీ దేశంలో మరో చోటుతో వ్యవసాయ కూలీలకు నెలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న కార్మికులకు ప్రావిడెంటు ఫండు, ఇ.ఎస్.ఐ. వంటి సౌకర్యాలు తప్పిస్తారని జాగ్రత్తగా చేయడం జరిగిందనీ, అయితే వాటిని ఇంతవరకు అమలు జరపకుండా ఇప్పుడు రద్దు కార్మికులకు సబ్సిడీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అమె చెప్పారు.

10 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు 30 రూపాయలు పింఛను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించడం పార్టమెంటు ఎన్నికల ముందు పట్ల కొరకు వేసిన ఎత్తుగడ మాత్రమేనని పి. సి. సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు కూడా విమర్శించారు. ప్రస్తుతం వృద్ధాప్య పింఛను పథకం రాష్ట్రంలో అమలులో ఉందని అయితే ఆ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదనీ వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగాలు దొరికే వరకు నిరుద్యోగంలో ఉన్న యువకులకు నెలకు 50 రూపాయలు అలవెన్సు ఇస్తామని శ్రీ రామారావు ఎన్నికల ముందు ప్రకటించారు. యువకులను ఇకపై తమ మోసం చేయడం కష్టమని భావించి వ్యవసాయ కార్మికులను ఇప్పుడు తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని అయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కూడా వృద్ధాప్య పింఛన్లు ఇచ్చే పథకం చాలా కాలం అమలులో ఉన్నప్పుడు వ్యవసాయ కార్మికుల కోసం నెలకు 50 రూపాయలు ఇచ్చే పింఛను పథకం గురించి ప్రకటించడం మరొక ఎత్తుగడ అని తెలుగుదేశం (నాదెండ్ల) పార్టికి చెందిన నలుగురు శాసనసభ్యులు విమర్శించారు.

ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 58 సంవత్సరాలకు పెంచుతూ శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రభుత్వాన్ని విమర్శించిన తర్వాత, శ్రీ రామారావు అయన మంత్రివర్గం ఇటువంటి ఎత్తుగడకు పాల్పడ్డారనీ, శ్రీయుతులు ఎం. నాగభూషణం, ఎం. కె. జానకీచౌదరి, ఎం. శివన్‌రెడ్డి శ్రీమతి నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. ఎస్. సి. సి. సి. కార్పొరేషన్, డి.ఆర్. డి.ఎ. పథకాల ద్వారా ఎస్. సి లకు, వెంటనివారికి రిజిలు కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ. మిగతా వారి లకు చెందిన వారికి 33 శాతం సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు ఇప్పటికే ఉందని, ఈ పథకాలనే కొత్త పేరుతో ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిందని వారు అన్నారు.

ఈ పథకాలను గతంలో ప్రకటించిన పథకాల మాదిరిగా కాక ఎత్తుగడలతో కాలం నెట్టుకుపోవడం నిజాయితీతో అమలు చేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రకటించినందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పుడు డి. ఎ. ప్రకటించడంలో కొత్త ఏమీ లేదని తెలుపుతూ ప్రకటించిన తర్వాత రాష్ట్ర ఉద్యోగులకు యాదావిధిగా డి. ఎ. వస్తుందని వారు పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్యపు పింఛను ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల బి. జె. పి. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ పి. వి. జలపతిరావు విమర్శించారు.

మతాచార్యులపై అకాలీ నాయకురాలి విమర్శ

అమృత్‌సర్, అక్టోబరు 8:

సిక్కుప్రధాన మతాచార్యులు గైకొనే సకల నిర్ణయాలు సిక్కు ప్రజల ముందుంచాలనే తన వాదాన్ని అకాలీనాయకురాలు శ్రీమతి రాజేందర్‌కౌర్ పునరుద్ఘాటించారు.

అయిదుగురు సిక్కుప్రధాన మతాచార్యులకు ఒక లేఖ వ్రాస్తూ సిక్కుల అత్యున్నత మతాధికారసంస్థ అకాల్‌తఖ్‌అని, అకాల్‌తఖ్ నిర్ణయాలను ఎన్నాడు రహస్యంగా వుంచడం జరుగలేదని అమె అన్నారు.

మతాచార్యులు తనకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు, తర్వాత తమించినట్లు పత్రికలలో వచ్చిన వార్తలను ప్రస్తావించి, తనకు ఎలాంటి నోటీసు అందలేదనీ, తాను ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదనీ అమె తమ లేఖలో తెలిపారు.

తలపిగ్ (మతపరమైన నేరస్తుడు) గా ప్రకటించబడిన రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్‌ను అకాల్‌తఖ్ ముందుకు పిలవకుండానే అరోపణల నుంచి విముక్తి చేస్తూ మతాచార్యులు నిర్ణయించడం తగదనే తన వాదాన్ని డా. కౌర్ పునరుద్ఘాటించారు. అకాల్‌తఖ్ ముందు సిక్కులంతా సమానులేనని ఎ ఒక్కరికీ ప్రత్యేక అర్హతలు వుండవని అమె అన్నారు.

2 లాంతరు ప్రమాదాలు: నలుగురు బాలికల మృతి

కర్నూలు, అక్టోబరు 9.

ఇక్కడ పాలస్తీ ప్రాంతంలో ఈ జిల్లాలోనే మొదటిదైన ఒక ఇంటికి లారీ దూసుకుపోయి ఇంటిగోడ, కప్పు కూలిపోవడంతో బాలికలు ముగ్గురు మరణించారు.

వీరి తల్లిదండ్రులు, మరో ఇద్దరు పిల్లలు గాయపడకుండా తప్పించుకోగలిగారని పోలీసులు తెల్పారు.

లారీని నడిపిన క్లీనరును పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

ముదేం న బాలికలు సయ్యద్ అఖరీ హుస్సేన్ కుమార్తెలు. వారు అజీజా బీ (7సం), సలీంబీ (4సం). హాజీరాబీ (1స్నర వయ).

ఈ విశేషాలను డి. ఎస్. పి. శ్రీ మందసరాజు తెల్పారు. వన్ టౌన్ ఎస్. ఐ. శ్రీ నారాయణ క్లీనరును అరెస్టు చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

మరో సంఘటనలో అయ్యప్ప అనే రెండేళ్ళవాడు సంవత్సరాల బాలిక మీద నుండి లారీ పోవడంతో అక్కడికక్కడే మరణించింది. ఈ దుర్ఘటన రెండ టౌన్ పరిధిలోని కర్నూలు ప్రాంతంలో జరిగింది.

2వ టౌన్ ఎస్. ఐ. శ్రీ ఎస్. శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు డి. ఎస్. పి. చెప్పారు. (వి)

ప్రసాదరావు రిట్ పిటిషన్

హైదరాబాదు, అక్టోబరు 9:

1981 సవరణచట్టం జరిగిన ఎల్. ఎల్. సి. పరీక్షలు కాపీకొట్టాననే అరోపణపై తనను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండు చేయడాన్ని సవాలు చేస్తూ దా.ఎ.ఎస్. అధికారి శ్రీ ఎం. వి ప్రసాదరావు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తులు శ్రీ వి. మాదవరావు, శ్రీ కె. రామస్వామి లతో కూడిన డివిజన్ బెంచ్ పరిశీలనకు స్వీకరించింది

అయితే ప్రభుత్వోద్యోగుల కార్యాచరణసమితి ఎర్పాటు చేసిన సభలో తనను ప్రభుత్వాన్ని విమర్శించాననే అరోపణపై తనను సస్పెండు చేయడాన్ని సవాలు చేస్తూ అయన పెట్టుకున్న మరో రిట్ దరఖాస్తును డివిజన్ బెంచ్ త్రోసిపుచ్చింది.

శ్రీ బాస్కరరావు హుయాంలో శ్రీ ప్రసాదరావును మళ్లీ ఉద్యోగంలో చేర్చుకుని అర్కిటెక్ట్ సలహాదారుగా నియమించడం జరిగింది.

ఎ. పి. ఐ. టి. సి. చైర్మన్ పాపిరెడ్డి

హైదరాబాదు, అక్టోబరు 9:

ఎ. పి. ఐ. టి. సి. డైరెక్టర్, చైర్మన్‌గా శాసనసభ్యుడు శ్రీ విజయవాడ పాపిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నెల 15 వ తేదీనుంచి అయన నియామకం అమలులోకి వస్తుందని అధికార ప్రకటన తెలిపింది.

లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు హర్షం ప్రకటించాడు. రాష్ట్ర బడ్జెట్‌పై ఎన్నో ఒత్తిడులు ఉన్నప్పటికి ఇటువంటి సాహస నిర్ణయాలు తీసుకోవడం హర్షించి దగినదని శ్రీ జలపతిరావు అన్నారు. అయితే నిర్ణయాలు తీసుకోవడం సులువేనని వాటిని ఆచరించడం కష్టమనీ తీసుకున్న నిర్ణయాల్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని శ్రీ వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

'ఎపియార్‌డి బస్సుల వేగమన్నా పెంచాలి, చార్జీలైనా తగ్గించాలి'

గుత్తి, అక్టోబర్ 9:

ఆర్.టి.సి. వారు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, ఎపి యార్ బస్సులను ప్రవేశపెట్టారు. అనంతపురం నుండి గుత్తికి 60 కి.మీ. దూరం ప్రయాణించడానికి ప్యాసింజర్ బస్సు చార్జీలు రు. 4-60 లు దానికి ఒక్క రూపాయి అదనంగా చెల్లిస్తే ఎక్స్‌ప్రెస్ బస్సులోను రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తే ఎపియార్ బస్సులోను ప్రయాణించవచ్చు.

ఇటీవల గుత్తి అసుపత్రి అధికారి డాక్టర్ వి. బాలన్న అదనపుర చెల్లించి ఎపియార్ బస్సులో ప్రయాణించగా అది మామూలు ప్యాసింజర్ బస్సుకంటే అరగంట ఆలస్యంగా గుత్తికి చేరినట్లు, దానికంటే ఎన్నో మామూలు బస్సులు, లారీలు ముందుగా వచ్చాయని, అయన అన్నాడు. ఈ మార్గం దానికి అదనంగా చార్జీలు వసూలు చేయడం ఎందుకని అయన వ్యాఖ్యానించాడు.

పలువురు ప్రయాణీకులుకూడా ఈ విషయంలో ఏకీభవిస్తూ ప్రయాణీకులు ఎక్కువ చార్జీలు చెల్లించినందుకు ప్రతిఫలంగా జరి గమ్యస్థానానికి వేగంగా చేర్చి కాలం కలసి వచ్చేటట్లు చూడాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఎపి యార్ బస్సులకు సమర్థులైన డ్రైవర్లను నియమించి సక్రమంగా నడిపే ఏర్పాట్లు అయినా పెంచండి, లేదా చార్జీలు అయినా తగ్గించండి. అని ప్రయాణీకులు కోరుకున్నారు. (కం)

ప్రధానికి ఐ.ఎం.కాం. ఎం.పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 9

ఆంధ్రప్రదేశ్‌లోని దుర్భిక్ష ప్రాంతాల మధ్యలనకు వచ్చినపుడు తెలంగాణ రాయలసీమ ప్రాంతాలను సందర్శించవలసిందిగా శ్రీమతి గాంధీకి శ్రీ రాంగోపాల్ రెడ్డి (ఎం.పి. ఐ.ఎం.కాం) విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాంతాలలో వందలు మరణిస్తున్నవని ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీకి ప్రజలకు అనందాన్నిస్తుందని ప్రత్యేక కారణ సమయంలో ప్రోత్సాహం కలిగిస్తుందని సూచించారు.

ఎన్నికల్లో పార్టీ అవకాశాల మదింపుకు 10నుంచి ఇందిరా కాంగ్రెస్ సమావేశాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9:

రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రతి నియోజక వర్గంలో పార్టీ అవకాశాలను మదింపు వేయడానికి అక్టోబర్ 10 వతేదీ నుండి ఇందిరా కాంగ్రెస్ ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభకానున్నవి. ఈ సమావేశాలలో పార్టీ విజయావకాశాలను సమీక్షించి సమస్త వివరాలనూ క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుంది.

నాలుగురోజులపాటు జరిగే ఈసమావేశాలకు పార్టీ ముఖ్యమంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ ప్రతి పక్షంగా వున్న రాష్ట్రాలకు సంబంధించి శాసనసభా పక్షనాయకులు, పీసీయార్ నాయకులు హాజరుకానున్నారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధీ మార్గదర్శకత్వంలో ఈ సమావేశాలు నిర్వహింపబడగలవు.

శ్రీ రాజీవ్ గాంధీ పూనికపై గత వేసవిలో కూడా ఢిల్లీలో పార్టీ ఎం.పి.ల ఎం.ఎల్.ఎ. ల సమావేశం ఒకటి యిదే పద్ధతిలో జరిగింది.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శులు, పోలిటికల్ కమిటీ సభ్యులైన పీసీయార్ కేంద్ర మంత్రులు తమకు కేటాయించబడిన రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులను పి. సి. సి. అధ్యక్షులను కలుసుకొని ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మదింపువేయగలరు.

ఈ సమావేశాలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడ పాల్గొనగలరని, ప్రస్తుత రాజకీయ పరిస్థితిని 20 అంశాల కార్యక్రమం అమలుపరుచుటపై చర్చించడం జరగనున్నదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తంగూరాల్ తంగ్రాకర్ పత్రికల వారితో అన్నారు.

కరాచీలో ఆగని సున్నీ-షియా కొట్లాటలు

కరాచీ, అక్టోబరు 9:

కర్ఫ్యూను, సైనిక పికెటింగులను ధిక్కరించి కరాచీ సున్నీ, షియా ముస్లిములు సోమవారంనాడు మూడవరోజున కూడా పరస్పర దాడులు జరిపారు. ఇరువైపుల నాయకులు అమితోర్లు బోనేవికి వ్యతిరేకంగా నిరసనాలు చేస్తున్న ఒక సున్నీల గుంపుపై దాదాపు 80 మంది షియాలు కత్తులు, కర్రలు, రాళ్ళతో దాడిచేశారని పోలీసులు తెలిపారు. ఇద్దరు దుండగులు తుపాకులు వినియోగించారని తెలిపారు. ఇరువైపుల నుండి సున్నీలు, షియాలకు చెందిన ఒక మసీదును తగలబెట్టిన తర్వాత, అదివారం పొద్దుపోయిన తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది.

గత శనివారం మొహరం ఊరేగింపుల సందర్భంగా ప్రారంభమైన కొట్లాటల్లో అయిదుగురు మరణించారని, 100 మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు. 60 మందిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

ఇరువర్గాలు షియాల మసీదులకు ప్రాధాన్యత ప్రదేశాలకు కావలికాస్తున్నాయి. పాకిస్తాన్‌లో అధిక సంఖ్యాకులైన సున్నీలు, షియాలకు చెందిన ఒక మసీదును తగలబెట్టిన తర్వాత, అదివారం పొద్దుపోయిన తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు పోలీసులు తెలిపారు.

కరాచీలోని కొన్ని ప్రాంతాల్లో శనివారంనాడు విధించిన కర్ఫ్యూ సోమవారంనాడు ప్రజలు నిత్యావసర సరుకులు కొనుక్కునేందుకు రెండు గంటల పాటు సడలించారు.

కొట్లాటలు, కర్ఫ్యూలు మూడవరోజు కరాచీ జాతీయ ప్రాంతంలోని పనులు క్రమేపి తెరుస్తున్నారు. పాఠశాలలు మాత్రం ఇంకా కొన్నిరోజులు మూసివేసి వుంచుతారు.

యుద్ధ మేఘాలు కమ్ముకొస్తున్నాయి

న్యూఢిల్లీ, అక్టోబరు 9:

రక్షణ వ్యవహారాలలో ప్రమత్తత ఇంతమాత్రం సరికాదని ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధి ప్రజలను హెచ్చరించారు. దేశం కొత్తప్రమాదాలను, సవాళ్ళను ఎదుర్కొంటున్నదని అన్నారు.

ప్రాంతీయసైన్యం 35వ వార్షికోత్సవ సందర్భంగా ఎర్రకోట వెలుపలగల పబ్లిక్ మైదానాలలో జవాన్లను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. దేశాన్ని యుద్ధమేఘాలు కమ్ముకు వస్తున్నాయనీ, యుద్ధాన్నిగురించిన మాటలు వినవస్తున్నాయనీ అమె అన్నారు.

మైత్రీహస్తం చాపుతున్నామని చెప్పుకుంటున్నవారే యుద్ధానికి పన్నాహాలుచేస్తున్నారనీ, అశ్యాదుపర అయుధాల నిల్వలు పెంపొందించు కుంటున్నారనీ ప్రధాని అన్నారు. అంతేకాక మా దేశం చుట్టు పక్కలగల సముద్రాలు అశ్యాదుపరికి మైన అణ్వస్త్రాలు అమర్చబడిన నౌకాదళాలతో అలలాలంగా తయారైనాయని అన్నారు.

ఈ కారణంగా మనకు మరింత జాగరూకతతో వ్యవహరించవలసి వస్తుందని, ఇప్పుడు మనం మరింత అప్రమత్తులం మరింత సన్నద్ధంగా వుండవలసిన అగత్యం ఏర్పడిందనీ అమె అన్నారు.

ఈ ప్రాంతంలో తల ఎత్తిన అయిదాల పోటీవల్ల మనకు యిదివరకే వున్న ఆర్థిక ఇబ్బందులు మరింత ఎక్కువైనాయని ప్రధాని అన్నారు.

అయితే మన పరిస్థితి అంత దారుణంగా లేదని మనం ఇప్పుడు కష్టాల నుండి బయట పడ్డామని అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలతో సైతం పోటీ చేయగల స్థితిని సాధించుకున్నామని ప్రధాని అన్నారు.

ప్రాంతీయ సైన్యం జవాన్లను అభినందిస్తూ శ్రీమతి గాంధీ ఈనాడు భావనలేని ఏకాగ్రతను, ఏకహృదయంతో ముందుకు సాగటమేనని అన్నారు.

మత, భాషా విభేదాలను కన్నారించి ప్రజలంతా ఒకటిగా నిలిచి కొత్తసవాళ్ళను ఎదుర్కొనాలని ప్రధాని పిలుపు నిచ్చారు.

భాష, మతం పేరిట ఏర్పాటైన ప్రచారం చేస్తున్న వాటివల్ల దేశ్యతిన్న జాతీయ భావాన్ని పునరుజ్జీవింపచేయాలని ప్రధాని కోరారు.

దేశానికి అందరికన్న పెద్ద శత్రువులైన పేర్పాటు వాదులను అణచివేయటానికి ప్రభుత్వం సర్వశక్తులతో వుందని ప్రధాని ప్రకటించారు. దేశంలోని అన్ని మతాలకూ పూర్తి స్వాతంత్ర్యం వుండాలనేదే ప్రభుత్వ అభిమతం అనీ అయితే మత మౌఢ్యం మాత్రం సహించేదిలా అమె అన్నారు.

అంతకుముందు ప్రాంతీయ సైన్యానికి చెందిన 9 చేటాలియన్ల సైనిక వందనాన్ని ప్రధాని స్వీకరించారు.

పరేడ్ గ్రౌండ్సులో ప్రధాని హెలికాప్టర్‌లో వచ్చినప్పుడు రక్షణశాఖ సహాయ మంత్రి స్వయం ప్రాంతీయ సేన అధిపతి అయిన కె. పి. సింగ్ దేవ్, సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ వైద్య స్వాగతం చెప్పారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 9:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

బియ్యం	
బమారి పాతవి	రు. 280.00
హంస పాతవి	రు. 255.00
కొత్తవి	రు. 230.00
జొన్నలు తెల్లవి	రు. 140.00
పసుపువి	రు. 165.00
మొక్కజొన్న లోకల్	రు. 147.00
రాగులు	రూ 137.00
సజ్జలు	రు. 142.00
గోధుమ	
ఎప్పి	రు. 330.00
నర్సతి	రు. 232.00
అమృతాబ	రు. 510.00
నువ్వులు	రు. 740.00
మిర్చి మేలిరకం	రు. 1520.00
దొడ్డువి	రు.
నమపుకొమ్ములు పొట్టివి	రు. 1525.00
ఉల్లిపాయలు	రు. 77.00
దనియాలు	రు. 000.00
చింతపండు	రు. 1640.00
పసుపు	
అనకాపల్లి రకం	రు. 390.00
విజాపూరు రకం	రు. 300.00
కూరగాయలు 10 కేజీల ధర	
వక్కలుండి:	
బంగాళాదుంపలు	రు. 16.00
టమాటాలు	రు. 20.00
బెండకాయలు	రు. 35.00
వంకాయలు	రు. 12.00
పచ్చిమిర్చి	రు. 30.00
హెచ్చుగింత:	
బంగాళా దుంపలు	రు. 16.00
టమాటాలు	రు. 25.00
బెండకాయలు	రు. 35.00
వంకాయలు	రు. 18.00
పచ్చిమిర్చి	రు. 35.00
అరటిపళ్ళు గెల (పచ్చవి)	35.00
మోసంబి (100)	రు. 57.00
యాపిల్	
రాయల్

రైళ్ళ రాక పోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

	పోక		రాక	
ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-25	రా.	8-30
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	8-55	మ.	10-05
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	4-15	ఉ.	8-25
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా.	5-15	ఉ.	9-45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా.	5-30	ఉ.	8-40
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-10	ఉ.	7-45
విజయవాడ్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	8-40	ఉ.	6-45
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా.	8-55	ఉ.	6-00
నాగపూర్ పాసింజర్	ఉ.	6-15	రా.	0-55
రాయచూర్ పాసింజర్	ఉ.	6-55	ఉ.	10-30
పూనె పాసింజర్	రా.	6-10	రా.	10-00
పర్లివైద్యనాథ్ పాసింజర్	రా.	10-10	ఉ.	9-10

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	8-02	రా.	7-45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7-15	మ.	2-35
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	6-20	రా.	9-15
కోయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్	మ.	12-40	సా.	3-10
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	3-05	మ.	1-10
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా.	4-10	ఉ.	7-30
మిరాజ్ ఎక్స్‌ప్రెస్	సా.	4-05	ఉ.	12-00
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా.	5-50	ఉ.	9-00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7-45	ఉ.	6-50
నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	9-00	ఉ.	6-20
విజయవాడ్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా.	9-05	ఉ.	6-50
పర్లివైద్యనాథ్ ఫాస్ట్ పాసింజర్	ఉ.	9-15	రా.	7-40
లింగంపల్లి షటిల్	ఉ.	6-20	సా.	5-10
నాగపూర్ పాసింజర్	ఉ.	7-40	రా.	11-15
నల్గొండ పాసింజర్	సా.	3-50	ఉ.	11-15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు నాలుగుసార్లు సికింద్రాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి వస్తు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగుళూరు మరి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 6.40 గం.లకు చేరి ఉ. 7.15 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగుళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి మంగళ, శుక్ర వారములలో ఉ. 6.30నకు చేరి, ఉ. 6.45 గం.లకు బయలుదేరును.

సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-10	ఉ.	6-10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా.	4-00	ఉ.	9-50
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6-45	ఉ.	9-25
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (వై. పీ.)	రా.	8-45	ఉ.	4-30
మన్మాడ్ పాసింజర్	ఉ.	5-50	రా.	10-40
నిజామాబాద్ పాసింజర్	ఉ.	10-50	ఉ.	10-00
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	3-30	మ.	2-45
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	9-55	ఉ.	6-40
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సా.	5-40	ఉ.	10-45

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	4-23	ఉ.	9-25
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6-10	ఉ.	10-05
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (వై.పీ.)	రా.	8-05	ఉ.	5-10
బ్రోణాచలం పాసింజర్	ఉ.	6-10	రా.	9-00
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ.	9-15	సా.	5-45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	2-40	మ.	3-35
కర్నూల్‌బస్ పాసింజర్	సా.	5-30	మ.	1-10
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	9-15	ఉ.	7-25
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9-35	ఉ.	5-35
తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	సా.	6-02	ఉ.	10-20

'ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలి'

విజయవాడ, అక్టోబర్ 9 : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గం ఈ నెల 15వ తేదీన ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో కరువు పరిస్థితి గురించి చర్చించి ధాన్యం కొనుగోలుకు వెంటనే కేంద్రాలు తెరవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని తీర్మానించింది. ఈతీర్మానంలో ఈ క్రింది వివరాలు ఉన్నాయి.

రాష్ట్రాన్ని ఎదుర్కొన్న కరువుపరిస్థితులవు, గిట్టుబాటు ధరలు నీటివసరుల అభివృద్ధి మొదలైన సమస్యలను పరిష్కరించటంలో రాష్ట్రప్రభుత్వం చొరవతో రైతుల సహకారం తీసుకుని కేంద్రప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి కృషి చేస్తుందని కార్యవర్గం ఆశిస్తున్నది.

ఈ సంవత్సరం ఎన్నడూ ఎరగని రీతిన వాట్లు సమయంలో నాగార్జునసాగర్ కుడి ఎడమ కాల్వలకు కడప—కర్నూలు తుంగభద్ర కాల్వలకు పెద్ద గండ్లుపడి 2, 3 వారాలు నీటి సరఫరా ఆపుచేయటం జరిగింది. వాట్లు సకాలంలో పడలేదు. పడిన వాట్లు నిరంతర సైరు ఏర్పడి పెరగలేదు. వర్షాలు లేక సైర్లకు నాము తెగులు, ఆకుముడత దోమకాటు తెగుళ్లు విపరీతంగా ఆశించాయి. పంటల దిగుబడి 20,25 శాతం తగ్గుతుంది.

డెల్టా ప్రాంతాలలో రైతాంగం అనేక యిబ్బందులను ఎదుర్కొని, అధికపెట్టుబడి పెట్టి పంటలు పండించుచున్నారు. ఈ స్థితిలో ప్రభుత్వం ధాన్యం ధరను క్వింటాలుకు 5 రూపాయలు మాత్రమే పెంచింది. ప్రభుత్వం ప్రకటించిన ధ్యాం ధరలు పెరిగిన వ్యవసాయ ఖర్చులు, సాధారణ నిత్యవసరవస్తువుల ధర పెరుగుదలకు పొంతన లేదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి డెల్టాలో వరిధ్యాం మార్కెట్లుకు వస్తుంది. మిల్లర్లు కొనుగోళ్లు ఆపుచేశారు. ప్రభుత్వం ప్రకటించిన ధర ధ్యాం బస్తా సన్న రకాలు 105 రూపాయలు ప్రకటించితే, మార్కెట్ 80 రూపాయలకు మించి కొనటం లేదు. నిర్ణయించినచోట్లకు బస్తాకు రు. 25 లు తక్కువగా అమ్ముకొనే దుస్థితి ఏర్పడింది. ఆ రేటుకు అయినా కొన్ని రైతులకు డబ్బులు యిచ్చే నాథుడు లేడు. ధ్యాం మార్కెట్ అయోమయ స్థితిలో ఉంది. రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సత్వరం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

పెరిగిన వ్యవసాయ ఖర్చులను పంటల దిగుబడి పరిగణనకు తీసుకుని ధ్యాం బస్తాకు బోనస్‌గా 10 రూపాయలు ఇవ్వాలి ఫుడ్ కార్పొరేషన్ విస్తృతంగా కేంద్రాలను తెరచి ధ్యాం కొనుగోళ్లను చేయాలి రాష్ట్రప్రభుత్వంకూడా రు. 2 తక్కు కిలో బియ్యం అమ్మకానికి ఆవసరమయిన మొత్తాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలి. తెగుళ్ల మందులు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయశాఖ రైతులకు అందించాలి. అందుకు అప్పులను రైతులకు ఇవ్వాలి. చెరుకు, ప్రత్తి మార్కెట్ సీజన్ నవంబరు 15వ తేదీనుండి ప్రారంభమవుతుంది. వర్షాభావం వలన వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగాయి. అయినా వాటికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలు నామమాత్రమే. చెరుకు టన్నుకు 5 రూ. లు, ప్రత్తి క్వింటాలుకు 10 రూపాయలు మాత్రమే పెంచారు. లెవీ పంచదార ధరను ఈ కాలంలో క్వింటాలుకు 50 రూపాయలు పెంచి, ఆ పంచదార తయారవడానికి అవసరమయిన చెరుకుకు 5 రూపాయలు మాత్రమే పెంచారు. దీనివలన ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక స్వభావం వెల్లడవుతుంది. రాష్ట్రప్రభుత్వంనాగ్గా పని చేసిన చెరుకుపై విధించిన కొనుగోలు సుంకం 4 కోట్ల రూపాయలు రైతాంగానికి ఇంతవరకు ఇవ్వలేదు.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 4 కోట్ల రూపాయలను రాబట్టుకోటానికి, చెరుకు టన్నుకు 250లు ధరను పొందడానికి రాష్ట్ర చెరకు రైతుల సమస్యను ఇతర రైతు సంఘాలతో సంప్రదించి అక్టోబర్ ఆఖరి వారంలో జరపాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.

ప్రత్తికి గిట్టుబాటు ధర క్వింటాలు ఎం. పి. యు. 5 కు 650 రూ. లు, మరితరవాటికి దానికనుగుణంగా పొందడానికి ప్రత్తి రైతుల సమస్య ఇతరులతో సంప్రదించి సమరంగా మొదటి వారంలో గుంటూరులో జరపాలని కార్యవర్గం నిర్ణయించింది.

రెండు బస్సుల ఢీ: ఇద్దరు డ్రైవర్ల మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 9 : విశాఖదరి సింహాచలం దేవస్థానం ప్రాంతంలో అక్టోబరు 2వ రెండు ఆర్టీసీ బస్సులు గుద్దుకొనడం వలన రెండు బస్సులకి చెందిన డ్రైవర్లు లంటనేచనిపోవటం,అనేకమంది బస్సు ప్రయాణికులకి గాయాలు తగలడం సంభవించింది. ఈ రెండూ కూడా సిటీబస్సులే. ఒక బస్సు నెంబరు 30, రెండవ బస్సునెంబరు 500. ఒక బస్సు స్పీడుగా అనుకోకుండా బద్దలు అవడం వలన, వేరుగా ఎదురు బస్సుతో ఢీకొనడం జరిగిందని, దీనివలన ప్రమాదం జరిగిందని చెప్పబడింది. ప్రమాద స్థలానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. రామచంద్రయ్య వెళ్లి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. మరణించిన వారి కుటుంబాలకి చెరి వెయ్యి రూపాయలు, గాయాలుపొందినవారికి ఒక్కొక్కరికి రు. 200 లు నష్టపరిహారం ప్రకటించారు.

అనకాపల్లి ప్రమాదం: మరికొన్ని వివరాలు

అనకాపల్లి, అక్టోబరు 9 : పేలుడు ప్రమాదం సంభవించిన పరిసర ప్రదేశాలలో అక్కడక్కడ ఇంకా కొన్ని శరీర భాగాలు కనిపించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం ఒక సైడు కాలువలో తల యొక్క ఒక చెంప భాగం కనిపించగా వేరొక చోట చేతివేళ్ళు, వంగోవోటమాంసపు ముద్ద కనిపించాయి. ఈ ప్రాంతంలో దుర్గంధపు వాసన రాగా, ఇంకా ఆప్రాంతంలోశవాలు ఉండి ఉంటాయనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ఎక్స్‌గ్రేషియా మంజూరు విషయంలో వైద్య, ఆరోగ్య శాఖామంత్రి చేసిన ప్రకటన ఎవరికీ సంతృప్తి కలిగించలేదు. మృతి చెందిన వారి కుటుంబాలలో పొద్దు కాణం బహుపేదవారు. కావున ఎక్స్‌గ్రేషియా చెల్లింపు విధానంలో ఉదారీకత చూపాలని మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎర్ర సన్యాసి రావు పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో సహాయక చర్యలను అందజేయటంలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. జగ్గారావు, అగ్నిమాపక దళాధికారి శ్రీ పి. లక్ష్మణనాయుడు ప్రశంసనీయంగా పని చేసినట్లు స్థానికులు ప్రశంసిస్తున్నారు.

ఉజ్బెకిస్తాన్‌లో బౌద్ధ ఆలయం

తాష్కెంట్‌కు చెందిన ఇంజనీరు కళా చరిత్ర అధ్యయన సంస్థ వారు యీ మధ్యలో సోవియట్ ఉజ్బెకిస్తాన్‌లో పురాతన బౌద్ధ ఆలయాన్ని కనుగొన్నారు. గత 20 సంవత్సరాలకు పైగా దల్వర్జిన్ — తాషెలో పురాతన వస్తువులు బయటపడుతున్నాయి. కుషన్ యుగపు నగర కుడ్యపు శిథిలాలు, కాటు బురుజులు, బోడి తిప్పలు, అనేక వీధుల నిర్మాణాల అవశేషాలు యీ ప్రదేశాలలో బయల్పడ్డాయి.

అముదర్యా కుడి ఒడ్డున గల యీ నగరం సువిశాల రాజ్యపు రాజధాని అయి వుండవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ రాజ్యం క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం నుండి క్రీస్తు శకం 4వ శతాబ్దం వరకు మధ్యాసియా, ఆఫ్ఘనిస్తాన్, ఉత్తరభారత దేశాలలో విస్తరించిన కుషన్ సామ్రాజ్యంలో భాగంగా వుండేదని వారు విశ్వసిస్తున్నారు. మధ్యాసియా జాతులు, తెగలలో బౌద్ధ మతం విభిన్న వ్యాప్తి చెంది వుండేది. దల్వర్జిన్— తాషెలో పురాతత్వ వేత్తలు అనేక అవిష్కరణలు జరిపారు. గ్రామ సీమలో ఒక బౌద్ధ ఆరామాన్ని బయట్పెట్టి, సమాధిని కనుగొన్నారు.

ఈ శాస్త్రవేత్తల బృందం నాయకుడైన బహదుర్ యూర్గనోవ్ అక్కడ దొరికిన నాణాలు యీ ఆలయం రెండవ శతాబ్ది ఉదయం లోనో, మూడవ శతాబ్ది ఆరంభంలోనో నిర్మితమయిందని, నాలుగు వీధుల కూడలిలో నిర్మించబడిందని వివరించారు. నగర మధ్య భాగంలో కుటీర పర్లాన వారి కోసం యీ ఆలయం నిర్మించబడి ఉండవచ్చు. ఈ భవన నిర్మాణం నిర్మాణ వైవిధ్యం, కూడా యీ అభిప్రాయాన్ని బలపర్చుతున్నాయి ఇందు యితర ఆలయాలలో కంటే ఉద్భవ విగ్రహాల సంఖ్య ఎక్కువగా వుంది. బోధిసత్వుని మట్టి విగ్రహం పీటమ్నుంటలోకి మిక్కిలి పెద్దదివిగ్రహదుస్తూ పడుతలు, గుర్రు తెలియని వారి కన్ని పదార్థాలు చక్కగా పదిలపర్చబడి వున్నాయి. గూటిలో గల బోధి సత్వుని విగ్రహం కూడా యిదే పదార్థాలతో చేయబడినట్టిదే. ప్లాస్టర్‌తో చేయబడిన యితర పెద్ద చిన్న శిల్పాలు తగిన రీతిలో భద్రపరచబడనేలేదు. వీటితోబాటు పతకాలు, చెవి కమ్మలు వగైరా అనేక రకాల ఆభరణాలు కూడా యిక్కడే దొరికాయి. వీటిలో ఎక్కువ భాగం బంగారు మలామా చేయబడి వుండగా పరికిన్నింటిపై ఎరువు, నలుపు, గోధుమ రంగులు చేయబడి వున్నాయి.

20 సంవత్సరాల పాటు పరిశీలించి భారత— సోవియట్ పురాణవస్తు భాషా తత్వ పరిశోధనా బృందాన్ని సోవియట్ పురాతత్వ పరిషత్తు ఆహ్వానించి, విశ్వవిద్యాలయ పురాతత్వ సంస్కృతి ప్రాచీన చరిత్రశాఖలు కుదుర్చుకున్నాయి. ఇతర అంశాలతో బాటు బయట్పడ్డవాటిని గనక— కుషాన్ కాలపు భారత మధ్యాసియా సంబంధాలపైన ఆ కాలపు స్మారక చిహ్నాల గురించి పరిశోధనాత్మక అధ్యయనాలు జరిపేందుకు యిందు అవకాశాలు కల్పించబడింది.

యువతి వేదింపు:అత్తమామల అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 9 : ఇక్కడ వేధింపులకు గురైన ఒక యువతి తండ్రి చేసిన ఫిర్యాదుపై ఆమె అత్త మామలను పోలీసులు అరెస్టు చేశారు. భర్త పరారీలో ఉన్నాడు.

5వ టౌన్ ఎస్ ఐ శ్రీ వి. రామయ్య కథనం ప్రకారం సింగనగరకు చెందిన ఎస్. రామమోహనరావు అనే వ్యక్తి మొదటి భార్యకు విడాకులిచ్చాడు. 82 మార్చిలో అహల్య అనే గుంటూరుజిల్లా యువతితో అతనికి తిరిగి వివాహం అయింది. ఆమె శీలాన్ని శంకించి భర్త కొడుతూ ఉండేవాడు. అత్త మామలు కూడా అందుకు ప్రోద్బలం ఇస్తూ, ఆమెను వేధిస్తూ ఉండేవారట. కొన్నాళ్లయాక అయువతి భర్తను బప్పించి వేరింటి కాపురం పెట్టుకున్నారు. అయినా యిదేరకంగా కొనసాగుతూవచ్చింది. చివరకు ఆమె విసిగిపోయి తండ్రికి తన గోడు చెప్పుకోగా యీనెల 2వ తేదీన తండ్రి యిక్కడకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఎస్. ఐ. శ్రీ రామయ్య దర్యాప్తు ప్రారంభించి అత్తమామలను అరెస్టు చేశారు. భర్త పరారీపోయాడట.

మత సంపర్కణ ప్రేరకులకు మరణ శిక్ష -మాజీమంత్రి సూచన

హైదరాబాదు, అక్టోబరు 9: మత సంపర్కణలను ప్రేరేపించేవారికి మరణశిక్ష విధించాలని మాజీ మంత్రి శ్రీ ఎన్. ఎం. కిరణ్‌బాబు నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి సూచన చేశారు. ఆ ప్రకటనలో ఆయన ఇలా అన్నారు.

"విభిన్న ఆచారాలు, విభిన్న కులమతాల మేలి కలయిక భారతదేశం. ఒకకులాన్ని మరొక కులం ఒక జాతిని మరొకజాతి గౌరవిస్తూ సమాజీకరించేస్తే తప్ప భారతదేశం ప్రగతిని, ఐకమత్యాన్ని సాధించలేము. మన దేశంలో ప్రధాన ప్రపంచ ధర్మాలు ఒకరోజు శత్రుత్వ అనుకూల రూపాలలో భారతజాతిని తుత్తునియలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. భాష పేరిట, కులం పేరిట, ఒకవాదు అందోళన లేవి, దేశ ప్రజలను ప్రక్కదారి పట్టించి, అభివృద్ధి పథకాలు ఎంతకాలంకాలం చేయకుండా దేశద్రోహులందరు ఐక్య పోరాటం సాగిస్తున్నారు. అట్టి దేశద్రోహుల కుట్రలో ఒక భాగమే ఈ మధ్య హైదరాబాదులో జరిగిన దిహాన కాండ.

"నేను స్వయంగా అగ్నికి ఆహుతి అయిన అనేక దుకాణాలను చూసాను. అనేక ఇళ్లు కాలుకున్నాను. దుండగులు ఒక పథకం మేరకు ఈ దహనకాండను సాగించారు. ఈ దహనకాండకు గురయిన మెజారిటీ దుకాణాలు ఒకవర్గానివి. దుండగులు అందుగానే ఈ దుకాణాలకు గుర్తులు వేశారు. తమవెంట కావలసిన పెట్రోలు బీగాలు, వాకిళ్లు పడగొట్టటానికి కావలసిన పనిముట్లు వెంట తీసికొని వెళ్ళినారు. ఒకవైపు గణేష్ ఊరేగింపు ఆలస్యమవుతూండగా మరొకవైపు కొట్టిబట్టు తాము ముందుగానే గుర్తు పెట్టి వుంచిన దుకాణాలకు నిప్పు పెట్టారు. లూటీలు చేశారు. దీనివల్ల జరిగిన మానవ నష్టంకాక ఆస్తి నష్టం దాదాపు 20 కోట్లు అని అంచనా.

"విధ్వంసకరిగా అనాగరిక పద్ధతిలో హైదరాబాదులో జరిగిన ఈ దిహాన కాండకు బాధ్యులైనవారిని శిక్షించడం ప్రభుత్వకర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని నిర్వహించుటకు ఎటువంటి వెంటనే ఒక ప్రత్యేక హైకోర్టు జడ్జితో నాయనిధానాన జరిపి నిరసనలను బయటికి లాగి శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"విదేశీ శక్తుల ఆర్థిక సామాజిక సిద్ధాంత ప్రాబల్యానికి లొంగిన దేశద్రోహులు రాజకీయపు ముసుగులోనున్న మతవాదులు దేశంలో ఏదోఒకచోట మతపరమైన ఘర్షణలను ప్రేరేపిస్తున్నారు. అమాయక ప్రాణాలను వారి ఆస్తిపాస్తులను బలిగొంటున్నారు. చేసిన నేరాలను రాజకీయపు ముసుగులో సమర్థించుకొంటున్నారు. మతదురహంకారాన్ని ప్రేరేపించి మతసంఘర్షణలను పురిగొలిపి వ్యక్తులను పార్టీలను మతసంస్థల నాయకులను ఒక్కొక్కరుగా గానీ, సామూహికంగా కాని మరణశిక్ష విధించేటట్లు చట్టం తీసుకోవాలి. ఈ విధంగా మతోన్మాదులకు తీవ్రశిక్షలు విధిస్తేతప్ప దేశసమైక్యాన్ని కాపాడుకోలేమని భావిస్తున్నాను. ఈ బాధలపై ప్రభుత్వం రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని నా విజ్ఞప్తి చేస్తున్నాను.

రామవ సంస్థ తరగతులు

హైదరాబాదు, అక్టోబరు 8: ఆలిలాబాదు "అన్నయ్య" (స్వర్గీయ న్యాయపతి సదాశివ) జ్ఞాపకార్థం తెలంగాణ ఎకైక సంస్థ శిక్షణ సంస్థ రామవ సమితి శిక్షణాలయమ్, మొదటి బట్టు విద్యార్థులు రెండేళ్ళ పాటు జరిగే పార్టీటైం డిప్లమో కోర్సుగా మొదటి సంవత్సరం శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయి.

ఆదివారి 16 నుండి ఆరంభమయ్యే రెండవ వ్యాదం శిక్షణ తరగతులు ప్రవేశం అరంభమయిందని డిపెంబర్ అరవ తేదీవరకు అప్లికేషన్, ప్రాస్పెక్టస్ ఇవ్వబడతాయని అప్లికేషన్లు చేరాల్సిన ఆఖరి తేదీ డిసెంబరు 10అని, ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని ఎంపికైన విద్యార్థులలో జనవరిలో సంక్రాంతి తర్వాతంగా శిక్షణా తరగతులు ప్రారంభమౌతాయని శ్రీ మత్తేశ్వరరావు తెలిపారు.

ఈ సంస్థలో 11 నుంచి 17 సం॥ వరకు వయః పరిమితి గల పిల్లలకు నట శిక్షణ ఇవ్వబడుతుంది. శక్తికొద్దీ వికాసానికి దోహదం చేసే అనేక అంశాలు కూడా బోధింపబడుతాయి. 2 సంవత్సరాలు జరిగే ఈ పార్టీటైం డిప్లమో కోర్సు సాధారణ విద్యా బ్యాసంగానికి అంతరాయం కలగని రీతిలో ఏర్పాటు చేయబడింది. విద్యార్థుల ఎంపిక అభిరుచి ఆధారంగా చేయబడుతుంది.

నైవేలీ బొగ్గుగని ప్రమాదంలో ముగ్గురి మృతి

వృద్ధాచలం, అక్టోబరు 9: నైవేలీ బొగ్గు గనులలో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రమాదంలో మరణించారు. మరో ముగ్గురికి గాయాలు తగిలాయి.

1400 మీటర్ల జనెరేటర్‌లున్న దూలం విరిగి కూలిపోగా ఈ ప్రమాదం జరిగింది. మరణించిన వారిలో ప్లాంటు మేనేజరు, అద్దెకు కూలీలు ఉన్నారు. నైవేలీ ఉన్నతాధికారులు పోలీసు అధికారులు హుటా హుటి సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు.

అనంతపురంలో రంగస్థల నిర్మాణానికి ఆరు లక్షలు -జిల్లా కలెక్టర్ సూచన

అనంతపురం, అక్టోబరు 9: అనంతపురం లలితకళా పరిషత్‌లో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ, జిల్లా సాంస్కృతిక మండలి సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి నాటక పోటీలు సెప్టెంబరు 22 నుంచి 25 వరకు జరిగాయి.

ఈ నాటక పోటీలను పారితోషికం చేస్తూ కళలకు కాణాచిగా ప్రసిద్ధిచెందిన అనంతపురంలో నాటక రంగస్థల నిర్మాణానికి అయ్యే అవసరాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడమైనదని జిల్లా కలెక్టరు శ్రీ ఐ. నరసింహారావు అన్నారు. లలిత కళా పరిషత్‌లో తరచుగా జరుగుచున్న సాంస్కృతిక కార్యక్రమాలు వర్షంచే ఆగిపోకుండా ఫలప్రదం కావడానికి రంగస్థల నిర్మాణం అవసరమన్నారు. ఈ నిర్మాణానికి ప్రజలు, ప్రజాసంస్థలు విరాళాలివ్వాలని జిల్లా కలెక్టరు కోరారు.

పారితోషిక సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. రెడ్డిప్పరెడ్డి అధ్యక్షత వహించి నాటకకళాపోషణకు తమ తోడ్పాటు వుండగలదని చెప్పారు.

నాటకకళ గురించి, జిల్లాలో నాటక కళ వికాసం గురించి శ్రీ కృష్ణదేవరాయ కళ్ళ విద్యాలయ ప్రొఫెసర్ తుర్మపూటి కోటేశ్వరరావు, రిటైర్డు హెడ్‌మాస్టర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం, గ్రంథాలయాధికారి శ్రీ అమళ్ళదిన్నె గోపీనాథ్ ప్రసంగించారు.

23, 24 తేదీలు జిల్లా స్థాయి వివిధ నాటక పరుగులు, "సన్యాసయోగి" "రేపింది", "రామరాజ్యం", "గాలిపటం" అను నాలుగు నాటకాలు, "మాటతప్పకు" "మాష్టర్జీ" అను రెండు నాటకాలను ప్రదర్శించారు. 25వ తేదీన బహుమతి ప్రదాన సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. నరసింహారావు అధ్యక్షత వహించారు. జిల్లా జడ్జి శ్రీ యస్. జయరామి రెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ తెలుగు నాటక రంగ వికాసానికి కృషి చేసిన మహనీయులను సంస్మరించి నాటక కళకు ప్రోత్సాహంగా ప్రభుత్వం తోడ్పడాలని కోరారు.

శ్రీమతి బి. రామసుబ్బమ్మ నరసింహారావు పోటీలలో గెలుపొందిన నాటక "రేపింది" నాటికకు ప్రథమ బహుమతి 500, 300 రూపాయల నగదు బహుమానం అందజేశారు.

శ్రీ ఎ. నరసింహమూర్తి ఉత్తమ హాస్యనటుడు గాను, శ్రీమతి సర్వోత్తమ నటి గాను, శ్రీ యం. బాలచందర్ ఉత్తమ నటుడు గాను, శ్రీ తిరుపాలయ్య. శ్రీ మారుతీ ప్రసాదుకు ఉత్తమ ద్వితీయ నటుడు గాను బహుమతులు లభించాయి.

పురపాలక సంఘ వైస్ చైర్మన్ శ్రీ ఎన్. రామారావు తమ నాటకాను భవమును గూర్చి వివరించి వృత్తి కళాకారుల సాధక బాధకాలను వివరించారు. పురపాలక సంఘ కమీషనర్ శ్రీ శివ శంకరి నాటక రంగస్థల నిర్మాణానికి కృషి చేయగలమని చెప్పారు.

జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ సూర్యనారాయణ శ్రేష్టి వందన సమర్పణ చేశారు. శ్రీయుతులు కె. సత్యరంగా రావు, ఆనంద రావు, వెంకటరెడ్డి గారలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. (కె)

వేరుసెనగతో పాలు, పెరుగుతయారీపదర్శన

అనంతపురం, అక్టోబరు 9: అనంతపురం రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో, కదిరి తూర్పు, పడమర పంచాయతీ సమితులకు చెందిన 60 మంది అభ్యుదయ కర్షకులకు 60మంది అదర్శ రైతు మహిళలకు, మూడు రోజులపాటు కదిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయంలో వ్యవసాయం, పశుపోషణ పట్టు పరిశ్రమ మొదలయిన విషయాలలో శిక్షణ ఇచ్చారు. స్థానికంగా అధికంగా లభించే వేరుశనగతో "పాలు" "పెరుగు" తయారు చేయటం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో కదిరి పడమర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. రామానాయక్ సదస్సుకు స్వాగతం పలికారు. బి.డి.వో. శ్రీ యం. వెంకటేశ్వర్లు వందన సమర్పణ గావించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అంతర్జాతీయ, క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానిక ఉపకరణాలతో పరిశోధన స్థాయిలోని అధికారులు శ్రీయుతులు యం. లక్ష్మీకాంతరెడ్డి, పెంచలరెడ్డి వేషభాషలతో సాగిలో మెళకువలు, సోదాహరణంగా వివరించారు. అంతేకాకుండా పట్టుపరిశ్రమకు చెందిన అధికారులుకూడా పాల్గొన్నారు.

స్థానిక వ్యవసాయ అధికారులు శ్రీయుతులు యం. వెంకటరెడ్డి, జి. కృష్ణయ్య రెడ్డి పి. అశోక్‌కుమార్, కె. వెంకట సుబ్బారావు యం. కృష్ణమూర్తి శ్రీ శిక్షణ సంతేమ విస్తరణాధికారులు. శ్రీయుతులు ఆర్. నాగలక్ష్మమ్మ, కె. జె. రాణికూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గార్లదిన్నె, తురకగుంట, బి. పప్పూడు గ్రామాలలో రైతులకు అధిక దిగుబడి రకాలు శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి. ప్రతిగ్రామంలో దాదాపు 00 మంది శిక్షణలో పాల్గొన్నారు. వ్యవసాయ విషయాలగురించి, పలువ చిత్రాలు ప్లాంట్స్ చూపించారు.

చీనీ, ద్రాక్ష తోటలు సందర్శించి, చీనీనెల్లు ఎండిపోకుండా, ద్రాక్షకు దాటించిన మీలీబగ్ నివారణ, వీటివిక్రయ మొదలగు విషయాలు తెలిపారు.

ఈ కార్యక్రమాలలో స్థానిక శ్రీ అనంత గ్రామీణ బ్య

దేవరకొండ సమితి కరువుప్రాంతంగా ప్రకటనకు విజ్ఞప్తి

దేవరకొండ, అక్టోబరు 9

నల్లగొండ జిల్లా దేవరకొండ సమితి ప్రాంతాన్ని కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా సహాయం అందించాలని దేవరకొండ పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం కోరింది. సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. బిచ్యానాయక్ అధ్యక్షతన ఇటీవల సమావేశం జరిగింది.

రైతులు నుండి అన్ని రకాలదుణాల వసూళ్ళను వాయిదా వేయాలని, పాడు పడిన బావులను బాగు చేయించాలని, చెడిపోయిన గొట్టపు బావులను మరమ్మతు చేయించాలని, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని, పశువులకు పశుగ్రాసం అందించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

నల్లగొండ నియోజక వర్గం పార్లమెంటు సభ్యుడు శ్రీ తుమ్మలపల్లి రామోదర్ రెడ్డి సమావేశములో పాల్గొన్నారు.

దేవరకొండ మండలాభివృద్ధి అధికారి శ్రీ కె. కొండారెడ్డి సమితి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఉపాధ్యాయులవినతి

మూడవశేషగిరి ఉపాధ్యాయుల ప్రమోషన్ అవకాశాలకై వరీక్షను నిర్వహించండంపై రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘం దేవరకొండ సమితిశాఖ అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ ఎస్. ఆర్. హుస్సేన్, శ్రీ వి. సత్తయ్య రాష్ట్రపతివిధి శ్రీ సయ్యద్ హుస్సేన్ తదితర అధ్యంతరం తెలిపారు.

అదే కేటగిరీలోని ఇతర ఉద్యోగులకు అనుభవంటి పరీక్షలేవీ నిర్వహించకుండా లేదని, ఉపాధ్యాయులకు మాత్రమే ఆ పరీక్షలు జరపడం సరికాదని వీరు అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి ఈ పరీక్షను రద్దు చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు.

ప్రాథమికోపాధ్యాయ సంఘం ఎన్నికలు

ప్రాథమికోపాధ్యాయ సంఘం దేవరకొండ సమితిశాఖ సర్వసభ్య సమావేశం ఎన్నికలు ఈనెల 14వతేదీన జరుగుతాయని సంఘం కార్యదర్శి శ్రీ వి. సత్తయ్య తెలిపారు.

ఇటీవల భారతదేశ ప్రతినిధిగా ఫ్రాన్స్ దేశంలో పర్యటించి వచ్చిన రాష్ట్రసంఘం అధ్యక్షుడు శ్రీ కె. జనార్దనరావు అక్కడి విద్యాసంబంధమైన విషయాలు వివరిస్తారని, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ సత్తయ్య విజ్ఞప్తి చేశారు.

మాధ్యమంత్రి భార్య మృతిపట్ల సంతాపం

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సతీమణి శ్రీమతి బసవతారకం మరణంపట్ల జిలాకాంగ్రెస్(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. సోమన్న, పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. బిచ్యానాయక్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మణరావు, తెలుగుయువత నాయకుడు శ్రీ జి. మురళి, రాష్ట్ర అంజుమన్ తరక్కీ ఉర్దూ జిల్లా కన్వీనరు శ్రీ సయ్యద్ హుస్సేన్, జిలాకా హరిజన సేవాసమితి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రాములు, జిల్లా ఎస్. డి. పి. ఐ. అధ్యక్షుడు శ్రీ డి. దామోదర్ రెడ్డి, జిల్లా టి. డి. పి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. బిక్షపతి గాధ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ( )

వితంతువులకు పింఛన్లు మంజూరు

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో 50, నాంపల్లి తాలూకాలో 50, మొత్తం వందమంది వితంతువులకు పింఛన్లు మంజూరు చేసినట్లు మిర్యాలగూడ ఆర్. డి. ఓ. శ్రీ కె. సత్యనారాయణ తెలిపారు.

ఒక్కొక్క వితంతువుకు నెలకు రు 60 పింఛను దొరుకుతుందని అయన తెలిపారు.

వితంతువుల పింఛను మంజూరుకు సంబంధించిన కేసులకు దేవరకొండ తాలూకా సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారి శ్రీ ఎస్. ఎం. పైజుల్లా బియాబాణితో సంప్రదించాలని దేవరకొండ, నాంపల్లి తాలూకాల ప్రజలకు అయన విజ్ఞప్తి చేశారు.

కంటోన్మెంటు టీచర్ల రిలే నిరాహారదీక్ష

హైదరాబాదు, అక్టోబరు 9.

కంటోన్మెంటు ప్రాంతాన్ని హైదరాబాద్ జిల్లాలో చేర్చినందువల్ల ఆ ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాఠశాలలను హైదరాబాదు జిల్లా డి. ఇ. ఓకు అప్పగించాలని, కంటోన్మెంటు మల్కాజిగిరి ప్రాంతంలోని పాఠశాలల ఉపాధ్యాయుల అక్రమబదిలీలను రద్దు చేయాలని గత 21 సెప్టెంబరు నుండి సచివాలయం ముందు టీచర్లు నిరవధిక దీక్ష జరుపుతున్నట్లు, ముఖ్యమంత్రి వెంటనే జోక్యం కలిగించుకోవాలని అందోళనలో ఒక భాగంగా దీక్ష శిబిరాన్ని 2 వ అక్టోబర్ నుండి రిలే నిరాహార దీక్షగా మారుతుందని జరిగిందన్ని చైర్మన్ శ్రీ గోపాలరెడ్డి తెలిపారు. మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో మాజీ ఎం. ఎల్. ఎ శ్రీ ఎ. శ్యామ్‌సుందర్‌తో పాటు మరో ముగ్గురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బాలేలలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ అవకతవకలపై దర్యాప్తు జరిపించాలని లే చో ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసి వస్తుందని అయన హెచ్చరించారు.

మంత్రి పదవులకై అనంతపురం జిల్లా ఎం.ఎల్.ఎ.ల పరుగులు

కదిరి, అక్టోబరు 9

అనంతపురం జిల్లాలో అన్నకు అండగా నిలిచిన శాసన సభ్యులు మంత్రుల పదవులకై ప్రాకులాడుతున్నట్లు తెలుగుదేశం (ఎన్. టి. ఆర్) వర్గం వారు తెలియచేశారు. జిల్లాకు ఇప్పటికి క్యాబినెట్ హోదాగల మంత్రిగా శ్రీ మహమ్మద్ షాబుద్దీను నియమించారు.

మంత్రుల పదవులకై నల్లమాడ శాసన సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి, గుత్తి శాసన సభ్యులు శ్రీ వత్తి రాజగోపాల్, గోరంట్ల శాసన సభ్యులు డాక్టర్ వేలూరి శేషన్న, పెనుకొండ శాసన సభ్యులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి, కళ్యాణ దుర్గం శాసన సభ్యులు శ్రీ టి. సి. పరిప్పలు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

నల్లమాడ శాసన సభ్యుడికి మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్. కు వివిధవర్గాల ప్రజల నుండి టెలిగ్రాములు అందాయి ఇతనికి మంత్రిపదవి ఇవ్వాలని పూర్వం జనతా పార్టీలో ఉండి ప్రస్తుతం తెలుగుదేశపు శాసన సభ్యులైన అనంతపురం శ్రీ కదిరి, నారాయణ స్వామి వతిడిచేస్తున్నట్లు రాజకీయ వర్గాలంటాయి పేర్కొన్నారు.

నల్లమాడ, కదిరి తాలూకాలో చేరింది. కాబట్టి తాలూకాకు రెండు మంత్రి పదవులు అవసరం లేదని క్యాబినెట్ మంత్రి శ్రీ షాకిర్ వెలువరించినట్లు శ్రీ రామచంద్రారెడ్డి అనుచరులు అనుకొంటున్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలో వైశ్యులెవరికీ ప్రాతినిధ్యంలేదని, కాపుల గుత్తి శాసన సభ్యులు శ్రీ వత్తి రాజగోపాల్‌కు మంత్రిపదవి ఇవ్వాలని కదిరి అర్య వైశ్య సంఘం తరపున కూడా టెలిగ్రాములు ఇచ్చినట్లు. అదే విధంగా రాష్ట్ర అర్య వైశ్య సమాఖ్య వారు కూడా ముఖ్యమంత్రికి టెలిగ్రాములు పంపినట్లు వైశ్య సంఘం వారు అనుకొంటున్నారు.

మంత్రి పదవి నాకేదక్కాలని డాక్టర్ వేలూరి శేషన్న (గోరంట్ల) ప్రయత్నిస్తున్నారు. డా. శేషన్న ముఖ్యమంత్రి కులానికి చెందిన వారిని తిప్పక అతడికే మంత్రి పదవి లభించవచ్చునని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

పెనుకొండ శాసన సభ్యులు మంత్రి పదవికి పోటీ పడితే కనీసం డిప్యూటీ పదవులు అయినా దక్కుతాయని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. కళ్యాణదుర్గం రిజర్వుడ్ సీటు అభ్యర్థి శ్రీ మారెప్ప తమ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఇతర శాసన సభ్యులుదే చెప్పినట్లు ముఖ్యమంత్రి కూడా అతనికే ఇవ్వదలచినట్లు తెలుస్తున్నది. జిల్లాలో వి ఎన్. టి. ఆర్. శాసన సభ్యులు అందరూ కావాలని కోరతున్నట్లు విశ్వసనీయ వర్గాలలోగట్టా అడిగిన అందరిని సంతృప్తి పరచాలంటే కష్టంగా ఉంటుంది. ఒక జిల్లా నుండే ఇన్నప్రతిపాదనలు వస్తే రాష్ట్రంలోనూ ప్రస్తుతి ఎలా ఉంటుందో అర్థంచేసుకోవచ్చును.

ఇటీవల జిల్లాలలో అసెంబ్లీకి రిదు పరచి తిరిగి ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కోరవచ్చు. అప్పుడు మంత్రుల పదవులకు ఆశ ఉన్నవారిని, దిక్కులు లొంగిన వారిని తలగించి, క్రొత్త వారికి పార్టీ టికెట్లు ఇచ్చి గెలిపించుకోవాలని శ్రీ ఎన్. టి. ఆర్. అనుకొంటున్నట్లు ఇప్పటి తె. దే. క్యాబినెట్ వర్గ సభ్యులు అనుకొంటున్నారు. (తం)

ప్రమాద సంఘటనలో దొంగతనాలు

అనకాపల్లి, అక్టోబరు 9 ఇక్కడ జరిగిన ప్రేలుడు ప్రమాదం సందర్భంలో కొన్ని విచిత్రమయిన దొంగతనాలు జరిగాయి. ప్రాణాలుపోయిన వారిని పరామర్శించటం ఒకవైపు ఘటికులు ఉన్నారు. ఒకవ్యక్తి చెయ్యి శరీరం నుండి విడివడి పోగా ఆ భాగంపై గోడ నుండి వేశారు. అటేటి ప్రేలికి ఒక పాడిగలిగిన బంగారపు ఉంగరంఉంది. అదువిషిని పోల్చుకునే ప్రయత్నంలో పరిశీలించగా తరువాత గోడ పంచి తొలగించి చూడగా, ఆ ఉంగరం అదృశ్యమైందని చుట్టూ పోలీసులు,జనం సందేహం ఉన్నప్పటికి దొంగ ఆచ పాకుర్యం ప్రదర్శించాడు.

ఇదేవిధంగా మరోప్రమాదపు చేతి రిస్టు వాచీకూడా అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ప్రమాదం సంభవించిన దుకాణానికిదూరంగా ఉన్న ఒక గోల్డ్ జువలరీగల దుకాణం పాక్షికంగా దెబ్బతినగా,ఆ దుకాణం నుండి సుమారు వాలుగు వేల రూపాయల విలువచేసే అభరణాలను దొంగిలించుకుపోయినట్లు ఆ దుకాణ యజమాని చెప్పారు. మరో ప దుకాణం నుండి సబ్బులు,పౌడరు డబ్బాలు వంటి సామగ్రి కూడా దోచుకుపోయినట్లు తెలుస్తోంది.

సంతాపసభగా మారిన సన్మాన సభ

తిరుపతి, అక్టోబరు 9 : చిత్తూరు జిల్లాలో ఎన్.టి.ఆర్. వర్గానికి చెందిన ఎం.ఎల్.ఎ. లను సన్మానించుటకు ఇక్కడి అగ్రహారం వంటపంలో వీర్వాటు చేసిన పని ప్రారంభించిన కొద్ది సేపట్లో సంతాప సభగా మారింది.

సభకు ముందు రామారావుకు వందతుగా నిలిచిన ఎం.ఎల్.ఎలను పూలే గింపుగా తీసుకువి వచ్చారు. వీమ్మట సభ ప్రారంభమయిన కొంచెంసేపటికి, శ్రీ రామారావు సతిమణి పరలోకానికి చేరినట్లు వార్త వచ్చింది.ఆవార్త సమావేశస్థలంలో చేరడంతో అక్కడి వారు నివ్వెరపోయారు. ఆవార్త తెలిసిన వెంటనే శ్రీమతి బసవతారకానికి అంజలి ఘటించి రాష్ట్రముఖ్యమంత్రికి తమ ప్రగాఢసంతాప నివ్వితెలియచేసుకున్నారు.

పసివారికిధూమపానశిక్ష

కౌలాలంపూర్, అక్టోబరు 9 మలేషియాలో పసివాళ్ళు ఏదో పొరపాటు చేశారని, 40 నుండిని బలవంతంగా సిగరెట్ త్రాగి పొగమింగగానే అనారోగ్యంగా శిక్షించిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

ఇటీవలి 200 కి. మీ. దూరాన ఉన్న పరన్ బస్తీలోని ఒక పాఠశాలలో ఇది జరిగింది. వారంలో 6వ తరగతి పిల్లలు, పొగను మింగి వారు వారికి పక్కలు తెప్పించబడ్డట్లు అధ్యాపకులు—తలిదండ్రులసంఘం అధ్యక్షుడు శ్రీ పాజిమిహత్ తెలియ జేశారు.

గడిచిన వేలలో మలేసియాలోని పాఠశాలల్లో పిల్లలకుఈ మాదిరి ఘోర శిక్ష విధించడం ఇది రెండవసారి.

ఇంతకుపూర్వం జరిగిన ఉదంతంలో ఇటీవలి 90 కి. మీ. దూరాన ఉన్న కౌలంగ్‌లో ఆరుగురు బడిపిల్లలను గడ్డలుపోడిసి, కాళ్ళాలు మలిచిమింగించడం జరిగింది.

రెండు సందర్భాలలోను తల్లిదండ్రులు నిరసన తెలిపి, దీనికి సంబంధించిన అధ్యాపకులపై కటినచర్యలు తీసుకొనాలని విద్యామంత్రిత్వశాఖవిజ్ఞప్తి చేశారు.

మానభంగ యత్నం

శ్రీకాళహస్తి, అక్టోబరు 9 ఇక్కడికి సమీపగ్రామమైన పుబ్బాల్లలో శ్రీమతి వరలమ్మ అనబడే వనిపాళ ఇతర ప్రాంతానికి వెళ్ళదలచి బస్సు కోసమై వస్తూండగా, అదే గ్రామానికిచెందిన శ్రీ గంగిచెయ్య అమెను అనుసరించి మానభంగం చేయుటకు ఉద్రిక్తుడయినా ఆమె కేకలు విని ఆ గ్రామ ప్రజలు రావడంతో నిందితుడు పారిపోయినట్లు, పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. (వి)

మహిళామండలి మాయ

పరవస్తుపురం, అక్టోబరు 9 పరవస్తుపురం తాలూకాలో కుమ్మరిపర్తి పేరిటం డీలరుకు నిలుపుమించబడిన మహిళా మండలి నిర్వాహకు తమ్మవులు తీసుకువెళ్లి వెంటనే విక్రయించారు. సరఫరా చేయుటకు నిల్వ ఉంచిన 10 కేజీల బియ్యం 49 కేజీల పంచదార, 65 కేజీల పప్పు బస్తాలు, 39 కేజీల గోధుమలు, 44 లీటర్ల కిర్సనాయిలు స్థానిక తహసీలుదారు పర్యవేక్షణలో సివిల్ సప్లయిస్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

అలాగే అదే గ్రామానికి చెందిన మరొక డీలరు రెండు డీలరు అందే వీరాస్వామి నుండి ఎనుపది క్వింటాళ్ల బియ్యం పాలుగల క్వింటాళ్ల గోధుమలు వాలుగల పందల లీటర్ల కిర్సనాయిలు స్వాధీనం చేసుకున్నారు.

విచారణదారులకు సరఫరా చేయడంలో జాప్యం చేయడమే కాక, రికార్డులు వ్రాయలేదని తహసీలుదారు శ్రీ కె. వెంకటేశ్వరరావు తెలిపారు. (వి)

విజయవంతమయిన 2 వ వారం

సుదర్శన్ 35 ఎంఎం — అజంతా

ఏ/సి—హైదరాబాదు — సికింద్రాబాదు

ఉదయం 11—30 గం.కు — రోజు ఉ. 11 గం.కు

రాజకీయ పరిణామాలపై జనగామ ఓటర్లకు శాసన సభ్యుని వివరణ

జనగామ, అక్టోబరు 9:

ఇటీవల నాదెండ్ల వర్గంలో చేరిన స్థానిక శాసన సభ్యుడు శ్రీ ఆర్. లక్ష్మారెడ్డి పట్టణంలోని వివిధ వార్డులలో పర్యటించి ఇటీవల సంభవించిన రాజకీయ పరిణామాలను వివరించారు.

తాను తీసుకున్న నిర్ణయంవల్ల ప్రజల హృదయం వ్యక్తపరిచారని అయన ఇక్కడ విలేకరులకు తెలిపారు.

నెల రోజులు తాను ఊళ్లో లేక బోవడంతో వ్యతిరేక వర్గం వారు దుష్ప్రచారం చేసి అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించారని అయన అన్నారు.

ప్రజల అభదంతలు స్వంత పరిష్కారాల కొరకు ఏ దుష్ట శక్తులు తనను ఏమి చేయలేవని ఇక మీదట కూడా ప్రజాసంక్షేమానికి కృషి కొనసాగిస్తానని అయన అన్నారు.

తనపై చౌకబారు ఆరోపణలు చేసేవారు నిర్దిష్టమయిన ఆరోపణలు ఏవైనా చేస్తే విచారణకు తాను సిద్ధమని అయన సవాల్ చేశారు.

పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. ప్రభాకరరెడ్డి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అంబాల సత్యనారాయణ, కొన్ని లక్ష్మీయకులు కిష్టయ్య రాజమల్లారెడ్డి, పి. లక్ష్మీనారాయణ తాలూకా తెలుగుదేశం కార్యదర్శి శ్రీ వి. రాంరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. బాసయ్య ఘట్ సాపూర్ సర్పంచ్ శ్రీ మల్లయ్య ప్రభృతులు అయనతో ఈ పర్యటనలో పాల్గొన్నారు.

శాసనసభ్యునిరాజీనామాకై సంతకాల సేకరణ

రామచంద్రపురం, అక్టోబరు 9: స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఆర్. కె. రామచంద్రరాజు ఎన్నికలప్పుడు చేసిన ప్రమాణానికి భిన్నంగా వ్యవహరించి ప్రజాభీష్టానికి వ్యతిరేకంగాపార్టీమారిపోయినందుకు ఆయనను రాజీనామా చేయమని కోరుతూ నియోజకవర్గం అంతటా గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమం మరుకుగా సాగుతోందని, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వి.వీరయ్యచౌదరి తెలిపారు.

పార్టీ మూర్తిదులకు తలవడనని, ఏకైక కారణం వలన పార్టీలో విజేదించవలసిన పరిస్థితి ఏర్పడినే శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేయగలనని, గత ఎన్నికలప్పుడు ఆయన చేసిన ప్రమాణాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇక్కడి విడుదల చేసిన ప్రకటనలో ఆయనకు గుర్తు చేశారు.

కాని అందుకు భిన్నంగా, ఆయన పార్టీ విద్రోహ చర్యలకు పాల్పడి, పార్టీసిద్ధాంతం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికకు ఎన్నికలప్పుడు చేసిన ప్రమాణానికి భిన్నంగా ఆయన వ్యవహరించినందుకు, కార్యకర్తలు తమ ప్రకటనలో తీవ్రంగా గర్హించారు. అందువల్ల ప్రజా ప్రతినిధినాక్కనసాగే నైతిక హక్కు లేదని పేర్కొంటూ, వెంటనే శ్రీ రామచంద్రరాజు తన శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేయగలరని వీర్రు డిమాండ్ చేస్తున్నారు. (క)

29 మంది జూదరుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 9

బక్కపల్లి, అప్టల్‌గంజ్ అసిఫ్‌నగర్ ప్రాంతాలలోని జూదస్థావరాలపై ఈనెల 6 వ తేదీ పోలీసు టాస్క్‌ఫోర్స్ దాడి చేసి 29 మందిని అరెస్టుచేసి 8,891 రూపాయలను స్వాధీనం చేసుకున్నది అదనపు డి. సి. పి. లైన శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తి శ్రీ ఎ. ఆర్. వాసన్ రావు నాయకత్వంలో ఈదాడి జరిగింది.

మలక్‌పేట, దేవరకోట ప్రాంతాలలో అక్రమంగా గుర్రపు పందాలను కాసే వారిని బుక్ చేసేవారిని, కన్న 8 మందిని టాస్క్‌ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ సందర్భంలో 8,141 రూపాయలను దాడి స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థి సంఘాల ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 9:

టి. టి. డి. విద్యాసంస్థ ఎస్.వి.వి.ఎస్. కాలేజ్ విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. సి. వి. రామానుజం అయ్యంగార్ కార్యదర్శి శ్రీ ఎస్. హరినాథ రెడ్డి, గేమ్సు శ్రీ ఎస్. భాస్కానంద కార్య, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ జి. ఎల్. ఎస్. ఆదార్య హాస్టల్, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్య కార్యా.

రాజేంద్రనగర్ మునిసిపల్ పాఠశాల

అధ్యక్షులు శ్రీ ఎ. దేవదాస్, వైస్ చైర్మన్ శ్రీ వి. వెంకటేశం, కార్యదర్శి శ్రీ జ్ఞానేశ్వర్, జాయింట్ సెక్రటరీ శ్రీ కాలిపరన గేమ్సు శ్రీ విజయకుమారి, కల్చరల్ శ్రీ వి. వి. మల్లారెడ్డి.

నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల

వైస్ ప్రెసిడెంట్ శ్రీ మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గంగాధర్ జాయింట్ సెక్రటరీ శ్రీ సి. సత్యనారాయణ, హరిధరణ్ మహావిద్యాలయ ప్రెసిడెంట్ శ్రీ పి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంటు శ్రీ దర్శనసింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ గుప్తా జాయింట్ శ్రీ సి. ఈశ్వర్, గిరిజ సాయం కళాశాల వైస్ ప్రెసిడెంటు శ్రీ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ వీరయ్య జాయింటు శ్రీ వెంకటరావు.

శ్రీనాధ విజయ ప్రదర్శన

గుంటూరు, అక్టోబర్ 9 : శ్రీనాధ పీఠం, గుంటూరు నార్త్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శించిన అపూర్వ సాహిత్య కార్యక్రమం "శ్రీనాధ విజయం" సాహితీప్రియులను అమితాసక్తులను చేసింది. విజయవాడ — సరస్వతీపూజ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం దసరా సమయంలో గుంటూరు పౌరులకు అందించిన ఉత్తమ సాహితీ విన్యాసమని ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. కె. రాజారాంమోహనరావు పేర్కొన్నారు.

సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాల లక్ష్యాలు వినోదాన్ని కలిగించడంతో బాటు విజ్ఞానం కూడా అందించాలని కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ ఏ. చెంగప్ప సూచించారు.

"శ్రీనాధ విజయం" సాహితీ కార్యక్రమం మంచి కవి సార్వభౌముడు శ్రీనాధ మహాకవిగా "సాహితీ మాంత్రికి" డా. ప్రసాదరాయ కులపతి ఆధ్యాత్మికంగా, హాస్యంగా వ్యవహరించారు. విజయనగర రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయలుగా శాసనసభ్యులు, సాహితీవల్లభ శ్రీ జి. పూడి యజ్ఞనారాయణ పాల్గొన్నారు.

పదిహేనవ శతాబ్దం ప్రథమార్ధంలో కొండవీటి రాజధాని పెదకూటమి పేరా రెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా అలరారుతున్న శ్రీనాధుడు కర్ణాటక దేశానికి వెళ్లి ఎంతో శ్రమపడి రాజ దర్శనం సంపాదించి, విజయనగర సామ్రాజ్యంలో శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానంలో ఉద్దండ పండితులైన తిండిమభట్టుపై వాద వివాదాలతో పడేందుడమే ఈ కార్యక్రమ సారాంశం.

తిండిమభట్టుగా శ్రీ కోగంటి సీతారామాచార్యులు, చంద్రశేఖర క్రియాశక్తిగా శ్రీ జమ్మలమడక మాధవరావుశర్మ, వాసవ భట్ట బాణుడుగా శ్రీ పూసపాటి నాగేశ్వరరావు, మంచిమాటగా డా. బంధ్యాల నరపతి శంకర్, వల్లభరాయుడుగా శ్రీమెప్పనృపాధిపతి, దుర్గానగా డా. పాన్నేకంటి హనుమంతరావు, రాజనాథుడుగా శ్రీ దివి రెడ్డితుల విశేషమైన ప్రతిభను కనపరిచారు.

క్రీడారంగం:

హాకీ, బాస్కెట్ బాల్‌లలో గుంటూరు బాలికల గెలుపు

కుచిలీపట్నం, అక్టోబరు 9: ఇక్కడి ఆంధ్ర జాతీయ కళాశాలలో విన్న మంగళవారం రాష్ట్ర స్థాయి 2 గ్రామీణ క్రీడల పోటీలలో బాస్కెట్ బాల్, హాకీ టోర్నమెంట్సును గుంటూరు బాలికలు గెలుచుకున్నారు.

బాలుర బాస్కెట్‌బాల్ టోర్నమెంటును కృష్ణా జిల్లా జట్టు గెలుచుకున్నది. బాలుర హాకీ ఛాంపియన్‌షిప్ రంగారెడ్డి జిల్లా బాలురు గెలుచుకున్నారు.

వరంగల్‌కు చెందిన ఎల్. ప్రవీణకుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో పాలు, 20 కిలోమీటర్ల పరుగు పందెంలో కూడా ప్రథమ స్థానం పొందాడు. ఈనెలు పోటీలలో విశాఖ పట్నంకి చెందిన ఎస్. అప్పన్న మొదటి రెండవస్థానం పొందాడు.

మూర్పు గోదావరి జిల్లాకు చెందిన వి. బాబ్జీ 100 మీటర్ల పరుగులో పాలు 200 మీటర్ల పరుగులో కూడా ప్రథమ స్థానం పొందాడు.

బాలికల 100మీటర్ల పరుగులో గుంటూరుకు చెందిన కె. రాధిక ప్రథమ స్థానం పొందింది.

బాలుర 400 మీటర్ల పరుగులో విశాఖ పట్నంకు చెందిన బి. సూర్యనారాయణ ప్రథమ స్థానం పొందారు.

1500 మీటర్లలో కృష్ణాజిల్లాకు చెందిన కె. శ్రీనివాసరావు ప్రథమస్థానం పొందాడు.

4×400మీటర్ల రిలేలో నెల్లూరు ప్రథమ స్థానం పొందింది. బాలికల 4×400 రిలేలో కృష్ణాజిల్లా ప్రథమస్థానం పొందింది.

శ్రీ పద్మారంగారావు (ఎం. ఎల్. ఎ) బహుమతి ప్రదానోత్సవ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. సి. అగర్వాల్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. శ్రీమతి హేమలతా అగర్వాల్ బహుమతి ప్రదానం చేశారు. బందరు మున్సిపల్ చైర్మన్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి, రాష్ట్ర క్రీడా సంఘపు డెప్యూటీ డైరక్టర్ శ్రీ కేసు రెడ్డి కూడా పాల్గొన్నారు.



Printed and Published for Nageswara Rao Publications Ltd., by S. Nageswara Rao at the Andhra Pratika Press, Basheer Bagh, Hyderabad-[illegible]
Editor: S. Radha Krishna. Phones: 38711, [illegible]